ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 2 నవంబర్ 2025 16 పేజీలు



## కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటించాలి...

ఈ నెల 15న జరిగే స్పెషల్ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి.. పోలీసు, కోర్ట్ డ్యూటీ అధికారులకు ఎస్పీ సూచనలు...

2లో



## ముంపు ప్రాంతాల సమస్యల


# పరిష్కారానికి చర్యలు!!

**పూర్తిస్థాయిలో పనుల నివేదికను కోరిన కలెక్టర్**

**మధిర పట్టణంలోని కాలనీలో కలెక్టర్ పర్యటన**



మధిర నవంబర్ 1 ప్రభాతవార్త మధిర పట్టణంలో వర్షాలతో గురవుతున్న ప్రాంతాల్లో శాశ్వత పరిష్కార చర్యలను చేపడతామని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ తెలిపారు. శనివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో మధిర పట్టణంలోని ముస్లిం కాలనీ హనుమాన్ కాలనీ ప్రాంతాలను ఆయన అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేశారు. ముస్లిం కాలనీ ప్రాంతానికి వెళ్లిన ఆయన ఆ ప్రాంతంలో వర్షాలు కురుస్తున్న సమయాల్లో వరద నీరు కాలనీలలో నిలిచి ఉండడంపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన ఆయన తక్షణమే అవసరమైన కల్వర్టులను కాలువలను పూడికలు తీపించాలని మున్సిపల్ కమిషనర్ అరిగేలా సంపత్ కుమార్ ను ఆదేశించారు.




## విద్యార్థులే కామాంధులై...

**మైనర్ బాలికపై అత్యాచారం..! ముగ్గురిపై పాక్సో కేసు నమోదు...**

కొణిజర్ల, ప్రభాత వార్త: విద్యా బుద్ధులు నేర్చి ఉన్నత చదువులు చదివి దేశ ప్రగతికి బంగారు బాటలు వేయాల్సిన కొందరు విద్యార్థి యువత చెడు వ్యసనలతో దారి తప్పడమే కాకుండా ఇంకొక అడుగు ముందుకు వేసి బరితెగించి వయసు క్రమం మరిచి అత్యాచా రాలకు పాల్పడుతుండడంతో ఆయా కుటుంబ సభ్యులుతో పాటు సభ్య సమాజం తలదించుకోవాల్సిన దిక్కుమాలిన ఘటన సమాజంలో మితి మీరుతుండగా అటువంటిదే కొణిజర్ల మండలంలో దాపరించి శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.



## రివిజన్ ప్రక్రియను సమర్ధవంతంగా చేపట్టాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**



2లో

కొత్తగూడెం, ప్రభాతవార్త: స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సన్నాహక ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, ఈ.ఆర్. ఓలతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

## క్షేత్రస్థాయి పరిస్థితి ప్రతిబింబించేలా తుఫాన్ నష్టం నివేదిన

**తుఫాన్ నష్టంపై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్ అనుదీప్**




2లో

ఖమ్మం, నవంబర్ 1, ప్రభాత వార్త : క్షేత్రస్థాయి పరిస్థితి ప్రతిబింబించేలా తుఫాన్ నష్టం నివేదిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్, కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి మొంథా తుఫాన్ నష్టం నివేదిక తయారీపై సంబంధిత అధికారులతో శనివారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.



## ఉపాధి.. శ్రీకారం..

**గ్రామాలలో మొదలైన గ్రామసభలు**

**ఉపాధి పనుల గుర్తింపులో స్థానిక అవసరాలకు పెద్దపీట.**

**ఇందిరమ్మ ఇంటికి ఉపాధి హామీ అనుసంధానం**



2లో

ఏన్కూరు, ప్రభాత వార్త : 202627 వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఉపా ధి కల్పించేందుకు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కసరత్తు ప్రారంభించింది.అందుకు గాను గ్రామాలలో ఉపాధి హామీ గ్రామసభలు నిర్వహిస్తున్నారు.గ్రామాలలో వలసల నివారించడంతో పాటు వారికి పని కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం.. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తీసుకువచ్చింది. దీని ద్వారా గ్రామాలలోని కూలీల వలస వెళ్లకుండా నియంత్రిస్తూ ఊళ్లలోనే ఉపాధి కల్పించడానికి పనులు చేపడతారు.2006లో ఈ పథకాన్ని ప్రారంభించగా..ఇందులో ఎక్కువమంది ప్రస్తుతం స్వగ్రామం లోనే ఉపాధి పొందుతున్నారు.

### ముంపు ప్రాంతాల సమస్యల

# పరిష్కారానికి చర్యలు!!

**పూర్తిస్థాయిలో అవసరమైన పనుల నివేదికను కోరిన కలెక్టర్!!**

**మధిర పట్టణంలోని కాలనీలో పర్యటించిన జిల్లా కలెక్టర్**

**మధిర నవంబర్ 1 ప్రభాతవార్త** మధిర పట్టణంలో వర్షాలతో గురవుతున్న ప్రాంతాల్లో శాశ్వత పరిష్కార చర్యలను చేపడతామని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ తెలిపారు. శనివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో మధిర పట్టణంలోని ముస్లిం కాలనీ హనుమాన్ కాలనీ ప్రాంతాలను ఆయన అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేశారు. ముస్లిం కాలనీ ప్రాంతానికి వెళ్లిన ఆయన ఆ ప్రాంతంలో వర్షాలు కురుస్తున్న సమయాల్లో వరద నీరు కాలనీలలో నిలిచి ఉండడంపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన ఆయన తక్షణమే అవసరమైన కల్వర్టులను కాలువలను పూడికలు తీపించాలని మున్సిపల్ కమిషనర్ అరిగేలా సంపత్ కుమార్ ను ఆదేశించారు. కాలనీవాసులు కూడా అధికారులు చేపట్టే అది పనులకు ఆటంకం కల్పించరాదని పూర్తిస్థాయిలో సహకరించడం ద్వారానే భవిష్యత్తులో సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు చేపట్టడానికి వీలవుతుందని ఆయన స్థానిక ప్రజలను కోరారు. అక్కడినుండి హనుమాన్ కాలనీకి చేరుకున్న ఆయన లోతట్టు ప్రాంతంలో నిర్మాణాలు చేపట్టడంపై రెవిన్యూ అధికారులను వివరణ కోరిన ఆయన, ఈ నిర్మాణాలు చెరువు నీరు నిలిచి ఉండే ప్రాంతానికి చేరువలో ఉండడంతో పరిస్థితులు ఎప్పుడు ప్రమాదకరంగానే ఉంటాయని స్థానికులు, కాంగ్రెస్ పార్టీ స్థానిక వార్డు కౌన్సిలర్లు నాయకులు మల్లాది వాసు పాటిబండ్ల సత్యంబాబు రమణ గుప్తా, బాజీ, సజ్జ ప్రసాద్ ఎస్ కే గౌసుద్దీన్ తో పాటు సిపిఎం పార్టీకి చెందిన పాపినేని రామనర్సయ్య తదితరులు వెల్లడించిన విషయాన్ని క్రోడీకరిస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా



స్థానికులతో కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నెలకొన్న సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. డ్రైనేజీల నిర్మాణంతోపాటు కల్వర్టులు నిర్మించడం జరుగుతుందని రెండు విడతల్లో ఈ పనులను పూర్తి చేసి వచ్చే వర్షాకాలంలో ఎటువంటి సమస్య ఉత్పన్నం కాకుండా పనులను పూర్తి చేస్తామని ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆయన అన్నారు. అనంతరం మధిర మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్న ఆయన ఇరిగేషన్ రెవిన్యూ మున్సిపల్ శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఇప్పటికే రూ.2 కోట్ల అంచనా తో రెండు కాలనీలలో చేపట్టేందుకు ప్రతిపాదించిన పనుల విషయాన్ని కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతోపాటు మధిర చెరువు కు పై ప్రాంతాల నుండి నీరు చేరుకునే క్రమంలో హనుమాన్ కాలనీ ముస్లిం కాలనీలు ముంపుకు గురికాకుండా ఇరిగేషన్ అధికారులు చెరువు ట్యాంక్ అలుగు ప్రాంతంలో అవసరమైన మార్పులు చేయాలని కాదనుగుణంగా మూడు శాఖలు సమన్వయంతో అవసరమైన ప్రతిపాదన పనులను తనకు నివేదించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు, ఇరిగేషన్ శాఖ డి ఈ నాగబ్రహ్మం, మున్సిపాలిటీ డి ఈ నరేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అద్దంకి రవి నిడమానూరు వంశీ, మొండితోక సుధాకర్,ఎర్రగుంట రమేష్ ఎన్నం కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## రివిజన్ ప్రక్రియను సమర్ధవంతంగా చేపట్టాలి.

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**కొత్తగూడెం, నవంబర్ 1 ప్రభాతవార్త:**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సన్నాహక ప్రక్రియను సమర్ధవంతంగా చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, ఈ.ఆర్.ఓలతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ, 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని తెలిపారు. మొదట కేటగిరి "ఎ" జాబితాను బి ఎల్ ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవడం జరుగుతుందని, ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 63 లక్షల ఓటర్లను నిర్ధారించడం జరిగిందని, మిగిలిన 12 లక్షల ఓటర్ల నిర్ధారణ త్వరగా పూర్తి చేయాలని సూచించారు.

కేటగిరి సి, క్యాటగిరి డి లలోని ఓటర్లను కేటగిరి ఎ కు మ్యాపింగ్ చేసే ప్రక్రియను మెరుగుపరచాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్ మరియు సంబంధిత శాఖల అధికారులతో కలిసి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ.. స్పెషల్ ఇంటెన్స్ రివిజన్ సన్నాహక ప్రక్రియ ను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

## క్షేత్రస్థాయి పరిస్థితి ప్రతిబింబించేలా తుఫాన్ నష్టం నివేదిన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**మొంథా తుఫాన్ నష్టం అంచనాల తయారీపై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, నవంబర్ 1, ప్రభాత వార్త :** క్షేత్రస్థాయి పరిస్థితి ప్రతిబింబించేలా తుఫాన్ నష్టం నివేదిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్, కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి మొంథా తుఫాన్ నష్టం నివేదిక తయారీపై సంబంధిత అధికారులతో శనివారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా తుఫాన్ నష్టం అంచనా నివేదికలను తయారు చేయాలని, ఎక్కడ కూడా ఒక ఫిగర్ తప్పు ఉండటానికి వీలు లేదని సంబంధిత అధికారులను ఆదేశించారు. తుఫాన్ వల్ల నష్టం జరిగిన ప్రతి ఒక్కరికి పరిహారం ప్రభుత్వం నుంచి అందేలా చూడాలని అన్నారు. నష్టం అంచనా తయారీలలో ఎటువంటి అక్రమాలకు పాల్పడటానికి వీలు లేదని, పూర్తి పారదర్శకంగా రూపొందించాలని, వీటిని క్రాస్ చెక్ చేయడం జరుగుతుందని తప్పుడు నివేదికలు ఎక్కడైనా తెలిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ , వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధికి.. శ్రీకారం..

**గ్రామాలలో మొదలైన గ్రామసభలు.**

**202627 సంవత్సరం పనుల గుర్తింపు.**

**ఉపాధి పనుల గుర్తింపులో స్థానిక అవసరాలకు పెద్దపీట.**

**ఇందిరమ్మ ఇంటికి ఉపాధి హామీ అనుసంధానం.**

మొదటిపేజీ తరువాయి

**ఉపాధి పనుల్లో ముఖ్యంగా మహిళలు.. యువతీ..**
యువకులు ఎక్కువగా పాల్గొంటున్నారు.ప్రారంభమైన గ్రామసభలు.. మహాత్మా గాంధీ జాతి ఉపాధి హామీ పథకానికి సంబంధించి 202627 ఆర్థిక సంవ త్సరంలో చేపట్టే పనులు గుర్తింపు కోసం గ్రామ సభలను నిర్వహిస్తున్నారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం వచ్చే ఏడాది మార్చితో ముగియనున్న నేపథ్యంలో 202627లో చేపట్టే పనులను ఇప్పటి నుంచే గుర్తించనున్నారు.జిల్లాలోని గ్రామపంచాయతీలలో గ్రామ సభలను పూర్తి చేసి.. మండలాల వారీగా ప్రణాళికలు తయారు చేసి జిల్లా ఉ న్నతాధికారులకు పంపిస్తారు. వాటిని క్రోడీకరించి రాష్ట్రస్థాయిలో ఆమోదానికి ప్రతి పాదిస్తారు.వాస్తవానికి అక్టోబర్ రెండు నుంచి వీటిని నిర్వహించాల్సి ఉంది. కానీ స్థా నిక సంస్థలు ఎన్నికలు కూడా అమలుతో వాయిదా పడింది. ప్రస్తుతం ఎన్నికల నియ మావళి లేనందు వల్ల పనులు గుర్తించేందుకు.. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ సూచన ల మేరకు ఉపాధిహామీ పథకం అమలు కోసం ఏపీవోలు కార్య విచారణ రూపొందిం చారు.గత కొన్ని రోజుల నుంచి గ్రామ సభలు నిర్వహిస్తూ నవంబర్లో పూర్తి చేయనున్నారు. ఏపీవోలు..సాంకేతిక.. క్షేత్ర సహాయకులు గ్రామాలలో పనులు గుర్తించే పను లు నిమగ్నమయ్యారు.స్థానిక అవసరాలకు పెద్దపీట. .మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో ఈసారి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు అవకాశం కల్పించారు. కూలీలను ఇందు కోసం వినియోగించాలని ప్రభు త్వం నిర్ణయించింది.వనమహోత్సవంలో మొక్కలు నాటడం..నర్సరీలు..పండ్ల తోట ల పెంపకం..పంట కల్లాల నిర్మాణం..పశువులు..జీవాల షెడ్లు..వంటి పనులను ఎంపిక చేయనున్నారు.
ఈ పథకంలో 58 రకాల పనుల్లో ఆయా గ్రామాల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యం కల్పిస్తారు.వంద రోజుల పని ఉపాధి హామీ పథకంలో భా గస్వాములై న కూలీలందరికీ ఆర్థిక సంవత్సరంలో వంద రోజుల పని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.ఇందులో భాగంగా..ముందుగా గ్రామ సభలకు అవసర మైన పనులు గుర్తించడంతో పాటు ప్రజల అంగీకారము తప్పని సరి కావడంతో గ్రా మసభలు నిర్వహిస్తున్నారు.ఇందులో పనులు ఖయ్యే ఖర్చు వివరాలు తయారు చే సి తీర్మానాలను ఉపాధి హామీ వెబ్ సైట్ లో పొందు పరిచి ప్రభుత్వం అనుమతి తీ సుకోవాల్సి ఉంటుంది.



## కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటించాలి...

**ఈ నెల 15న జరిగే స్పెషల్ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి పోలీసు, కోర్ట్ డ్యూటీ అధికారులకు ఎస్పీ సూచనలు...**

**కొత్తగూడెం క్రైమ్, నవంబర్ 1 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఉన్న కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లాలోని పోలీస్ అధికారులు , కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ తో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పెండింగ్లో ఉన్న కేసుల పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ పోలీస్ అధికారులు, సిబ్బంది భాద్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాజీపడదగిన కేసులలో ఇరు వర్గాల వారి నిర్ణయాలతో కొన్ని కేసులను ఈ నెల 15వ తేదీన జరగనున్న స్పెషల్ లోక్ అదాలత్ నందు పరిష్కరమయ్యేలా కృషి చేయాలని సూచించారు. చిన్న చిన్న విషయాలకు కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరగడం కన్నా రాజీ పడటమే ఉత్తమమని కక్షిదారులకు వివరిస్తూ అట్టి కేసులను పరిష్కారం దిశగా తీసుకెళ్లాలని తెలిపారు.క్రిమినల్ కేసుల్లోని నిందితులకు కేసుల తీవ్రతను బట్టి త్వరితగతిన శిక్షలు పడేలా చేసి కన్విక్షన్ రేటును పెంచాలని కోరారు. ఎప్పటికప్పుడు కేసుల పురోగతిని పరిశీలిస్తూ వాటి పరిష్కారానికి ఏ విధమైన చర్యలు చేపట్టాలో ఉన్నతాధికారుల సలహాలతో ముందుకెళ్లాలని సూచించారు.భాదితులకు న్యాయం చేకూర్చడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.కేసుల పరిష్కారం విషయాలలో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ , ఇల్లందు డిఎస్పీ చంద్రభాను, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్యస్వామి, సీఐ శ్రీనివాస్, జిల్లాలోని సీఐలు,ఎస్సైలు,కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులే కామాంధులై...

**మైనర్ బాలికపై అత్యాచారం..!**

**ముగ్గురిపై పోక్సో కేసు నమోదు...**

**కొణిజర్ల నవంబర్ 01 ప్రభాత వార్త:** విద్యా బుద్దులు నేర్చి ఉన్నత చదువులు చదివి దేశ ప్రగతికి బంగారు బాటలు వేయాల్సిన కొందరు విద్యార్థి యువత చెడు వ్యసనలతో దారి తప్పడమే కాకుండా ఇంకొక అడుగు ముందుకు వేసి బరితెగించి వయసు క్రమం మరిచి అత్యాచారాలకు పాల్పడుతుండడంతో ఆయా కుటుంబ సభ్యులుతో పాటు సభ్య సమాజం తలదించుకోవాల్సిన దిక్కుమాలిన ఘటన సమాజంలో మితి మీరుతుండగా అటువంటిదే కొణిజర్ల మండలంలో దాపరించి శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలో ఓ గ్రామానికి చెందిన ఓ ప్రయివేట్ పాఠశాలలో చదివే విద్యార్థి బాలిక (వయసు 13) సోమవారం నాడు రాత్రి 8:30 గంటల సమయంలో ఓ చర్చికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో, అదే గ్రామ కాలనీకి చెందిన ముగ్గురు విద్యార్థులు అందులో ఇద్దరు ఇంటర్, మరికడు డిగ్రీ చదువుతున్న యువకులు కలిసి బాలిక వద్దకు చేరివచ్చి మీ తమ్ముడు కళ్ళు తిరిగి కింద పడ్డాడాని మాయ మాటలు ఇంటిలోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడడమే కాక రాత్రి 11గంటల సమయంలో మరోమారు బాలిక ఇంటి వద్దకు వెళ్లి గేటు తీసి ఇంట్లోకి చొరబడి నిద్రిస్తున్న బాలికను లాక్కొని ప్రక్కనే ఉన్న చెట్ల పొదల్లోకి తీసుకెళ్లి అత్యాచారం చేసేందుకు ప్రయత్నించడంతో బాలిక కేకలు వేయడంతో వదిలేసి పారిపోయారని బాలిక కుటుంబ సభ్యులకు తెలిపడంతో. శనివారం నాడు బాలిక తల్లి స్థానిక కొణిజర్ల పోలీసు స్టేషన్లో పిర్యాదు చేయ డంతో. విచారించిన పోలీసులు ఇద్దర మ్యానర్ బాలురు, ఓ మేజర్ వ్యకి పై పోక్షో కేసు నమోదు చేసినారు తెలిపారు. ఏది ఏమైనా గొప్పగా చదివి వెలుగొందే విద్యార్థులు ఇలా నేచమైన పనులను చేసి భవిష్యత్తును అంధకారంలోకి దిగజార్చుకోవడం సిగ్గుమాలిన చర్య అని ప్రజలు దుమ్మెట్టి పోస్తున్నారు.



## ఆటో బోల్తా...ముగ్గురు విద్యార్థినులకు తీవ్రగాయాలు



*జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 1:*
మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై సెయింట్ ఆంటోని స్కూల్ ఎదురుగా ఆటో అదుపుతప్పి బోల్తా పడిన సంఘటన శనివారం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు విద్యార్థినులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక సాధన జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న మండలంలోని కొమ్ముగూడెం, బేతాళపాడు, మాచినేనిపేటతండా, సాయిరాంతండా గ్రామాలకు చెందిన ఆరుగురు విద్యార్థినులు ఆటోలో కళాశాలకు వస్తున్నారు. వెంగన్నపాలెంలోని సెయింట్ ఆంటోనీ స్కూల్ సమీపంలో ముందు వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో బేతాళపాడుకు చెందిన పాలెపు శరణ్య, మాచినేనిపేటతండాకు చెందిన లకావత్ స్నేహలత, సాయిరాంతండాకు చెందిన బానోతు నిఖితకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. గాయపడిన విద్యార్థినులను జూలూరుపాడు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం విద్యార్థులను 108 వాహనంలో కొత్తగూడెం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాదంలో గాయపడిన ద్విచక్ర వాహనదారుడు జూలూరుపాడు గ్రామానికి చెందిన నరసింహారాజుని కూడా కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం అందించారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం

*పెనుబల్లి, నవంబర్ 01, ప్రభాతవా*



పెనుబల్లి మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్రం సంపూర్ణ (45) మహిళ దుర్మరణం చెందింది. స్థానికులు తెలిపిన వివరాలిలా వున్నాయి... పెనుపల్లి మండలం లంకపల్లి వద్ద బైక్ పై వెళుతున్న దంపతులను వెనక నుండి ఢీకొట్టడంతో భార్య మృతి చెందగా భర్తకు స్వల్ప గాయాలయ్యాయి. బాధితులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామానికి చెందిన గుర్రం సంపూర్ణ, గుర్రం వెంకట దాసుగా గుర్తించారు. వివరాల్లోకి గృహప్రవేశ కార్యక్రమానికి హాజరయ్యేందుకు రావికంపాడు గ్రామం నుండి జీనుగు మల్లి బైక్ పై వెళుతుండగా లంకపల్లి గ్రామం వద్ద వెనక నుండి లారీ ఢీకొట్టడంతో భార్య గుర్రం సంపూర్ణ లారీ చక్రాల కిందపడి అక్కడికక్కడే మృతి చెందింది. ప్రాణాపాయం నుండి బయటపడ్డాడు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తి లింగం, ఎస్సై వెంకటేష్, కానిస్టేబుల్ శ్రీనివాస్, మసీద్ భాషా ఘటన స్థలికి చేరుకొని పరిశీలించి మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురికి తరలించారు. ఈ ఘటనపై కుమారుడు ఫిర్యాదుతో ఎస్సై కే వెంకటేష్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ప్రమాదానికి కారణమైన లారీని విఎం బంజర్ పోలీస్ స్టేషన్ తరలించారు.

## ధాన్యం కాంటాలో తేడాలు....!

## వే బ్రిడ్జి నిర్వహాకుల పై స్టేషన్ లో ఫిర్యాదు

*నేలకొండపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త:*
ఓ రైతు ధాన్యంను వే బ్రిడ్జి వద్ద కాంటా వేయగా..తేడా వచ్చింది. రైతులను మోసం చేస్తున్న నిర్వహాకుల పై బాధిత రైతు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బాధిత రైతు కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ముదిగొండ మండలం లోని మాధాపురం గ్రామానికి చెందిన కె. గోపిరెడ్డి అనే రైతు తను పండించిన ధాన్యం ను నేలకొండపల్లి మండలం లోని ఓ వ్యాపారికి విక్రయించాడు. మొత్తం 253 బస్తాలు విక్రయించాడు. వాటిని కాంటా వేయించేందుకు మండలం లోని ఓ వేబ్రిడ్జి వద్ద కాంటా వేయించారు. అక్కడ 23,440 కేజీలు తూకం వచ్చింది. దీంతో రైతుకు కాంటాలో తేడాలు అనిపించింది. అనుమానంతో సిబ్బందిని నిలదీయగా నిరక్ష ్యంగా సమాధానం చెప్పటంతో చేసేది లేక మండలం లోని ఓ రైస్ మిల్లు వద్ద కాంటా వేయించాడు. మిల్లు వద్ద 26,370 కేజీలు కాంటా వచ్చింది. అంటే రైతు కు 2,930 కేజీలు తేడా వచ్చింది. దీంతో రైతు అగ్రహం వ్యక్తం చేసి వే బ్రిడ్జి నిర్వహాకులు మోసం పై విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని బాధిత రైతు స్థానిక పోలీసుస్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు విషయమై నేలకొండపల్లి ఎస్సై సంతోష్ ను వివరణ కోరగా ఫిర్యాదు పై విచారణ జరుపుతున్నామని తెలిపారు.

## జాస్మిన్‌ను సన్మానించిన ఎమ్మెల్యే



*పెనుబల్లి, నవంబర్ 01, ప్రభాతవార్త*
మండల పరిధిలోని లంకపల్లికి చెందిన షేక్ జాస్మిన్‌కు ఇటీవల ఎంబీబీఎస్‌లో సీటు రావడం పట్ల సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ స్వీట్ తినిపించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో జన్మించి, ఎంబీబీఎస్‌లో సీటు దక్కించుకున్న జాస్మిన్ పేద ప్రజలకు వైద్య సేవలందించడంలో కృషి చేయాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జాస్మిన్ తండ్రి రంజాన్ అలీ, కుటుంబ సభ్యులను అభినందించారు.

## రాపల్లి పంచాయతీ కార్యదర్శి సస్పెండ్

*బోనకల్, ప్రభాతవార్త :*
పీఎఫ్ఎంఎస్ నిధులు రూ. 4 లక్షల పైగాదుర్వినియోగం చేసిన ఆరోపణలపై మండలం లోని రావల్లి పంచాయతీ కార్యదర్శి వెంకటరమణను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో రావినూతల పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన సమయంలో ఆమె ప్రత్యేక అధికారులకు తెలియకుండా నిధులను దుర్వినియోగం చేసినట్లు ఎంపీవో విచారణ నివేదిక ఇచ్చారు. దీని ఆధారంగా కలెక్టర్ శనివారం సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు.

## రూ.30 లక్షల గంజాయి ఆయిల్ స్వాదీనం

*అర్బన్ /రఘునాథపాలెం, నవంబర్ 1(ప్రభాత వార్త)*



నిషేధిత గంజాయి ఆయిల్ (హాషీష్ ఆయిల్)ను విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను రఘునాథపాలెం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. ఈ మేరకు సీఐ ఉస్మాన్ షరీఫ్ శనివారం పోలీస్ స్టేషన్లో జరిగిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. శనివారం ఉదయం రఘునాథపాలెం యాపిల్ సెంటర్లో వాహన తనిఖీలు చేపడుతుండగా ఓ కారులో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పధంగా కనిపించడం జరిగిందన్నారు. అనుమానంతో అదుపులోకి తీసుకోగా విచారించగా ఖమ్మం అర్బన్ పరిధి వైఎస్ఆర్ నగర్కు చెందిన కొత్తా రాము, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఈస్రోదావరి జిల్లా రాజమహేంద్రవరానికి చెందిన ముగ్గుల శరత్లు కారులో హాషీష్ ఆయిల్(గంజాయి ఆయిల్) తీసుకెళ్తుండటాన్ని గుర్తించడం జరిగిందన్నారు. పట్టుబడిన గంజాయి ఆయిల్ విలువ రూ.30లక్షలు ఉంటుందన్నారు. ఇద్దరు గంజాయి ఆయిల్ విక్రేతలపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు సీఐ తెలిపారు. వాహనాన్ని సైతం సీజ్ చేయడం జరిగిందన్నారు. విలేకరుల సమావేశంలో ఎస్సై నరేశ్, సిబ్బంది ఉన్నారు

## . ధాన్యం ట్రాక్టర్ పల్టీ తృటిలో తప్పిన ప్రమాదం



*నేలకొండపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త:*
బోదులబండ గ్రామంలో తృటిలో ఓ ప్రమాదం తప్పింది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని బోదులబండ గ్రామానికి చెందిన రామకృష్ణ అనే రైతు శనివారం తన పొలంలో పండించిన ధాన్యంను ట్రాక్టర్ ద్వారా ఇంటికి తీసుకొస్తున్నారు. మార్గ మధ్యలో ట్రాక్టర్ అదుపు తప్పి పల్టీ కొట్టింది. డ్రైవర్ చాకచాక్యంగా తప్పించుకున్నారు. దాదాపు 40 క్వింటాల ధాన్యం నేలపాలైంది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదు.

# నేరాలు-దారుణాలు



## అత్యంత వైభవోపేతంగా అయ్యప్ప స్వామి పడిపూజ



*తల్లాడ, నవంబర్ 01, ప్రభాతవార్త*
మండల పరిధిలోని మల్లారం గ్రామంలో అయ్యప్ప స్వామి పడిపూజా



కార్యక్రమం శనివారం అత్యంత వైభవోపేతంగా జరిగింది. కటికి కిరణ్‌కుమార్ సోదరుడు సీతారామయ్య ఆధ్వర్యంలో పడిపూజా కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా 18 మెట్లను అలంకరించి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. 10వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రి నరసింహారావు, బెల్లంకొండ కృష్ణయ్య, బెల్లంకొండ శ్రీనివాసరావు, తిరుపతిరావు, కాంతారావు, గుడిపల్లి సత్యం, భుక్యా బాలయ్య, కొమ్మినేని రామయ్య పాల్గొన్నారు.

## దెబ్బతిన్న మిర్చి పంటలను పరిశీలించిన ఉద్యానవన శాఖ అధికారి



*తల్లాడ, నవంబర్ 01, ప్రభాతవార్త*
ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న మిర్చి పంటలను ఉద్యానవన శాఖ అధికారి వినోద పరిశీలించారు. మెంథా తుఫాన్ వలన దెబ్బతిన్న పంటలను రైతులతో కలిసి పరిశీలించిన అనంతరం జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఈ కార్యక్రమంలో ఆపతి వెంకట రామారావు, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, పిన్ని వీరయ్య, బీరెల్లి సుధాకర్ పాల్గొన్నారు.

## వాగులో శవమై తేలిన కుర్నవల్లి వాసి

*తల్లాడ, నవంబర్ 01, ప్రభాతవార్త*



మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామానికి చెందిన తాటిపర్తి ఏసు శవమై కనిపించాడు. కూలి పనులు చేసుకునే ఏసు నాలుగు రోజుల క్రితం భార్య అత్తగారికి వెళ్లగా పొలంలో విద్యుత్ మోటార్‌కు స్విచ్ వేయడం కోసం వెళ్ళి ఇంటికి రాలేదు. అయితే భార్య కూడా తల్లి ఇంటికి వెళ్ళడంతో గ్రామస్థులు ఏసు అత్తగారింటికి వెళ్ళాడని అనుకుంటుండగా భార్య తన భర్త ఇంటి వద్దే ఉన్నాడని అనుకుంటుంది. శనివారం ఏసు రాళ్ళవాగులో శవమై గుర్తు పట్టలేని స్థితిలో కనిపించాడు. ఏసుకు భార్య, కుమార్తె ఉన్నారు. గ్రామంలో సౌమ్యుడిగా పేరున్న ఏసు మరణంతో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు. పూర్తి వివరాలు పోలీస్‌ల విచారణలో తేలాల్సి ఉంది.

## సంస్మరణ సభలు గ్రామ గ్రామాన నిర్వహించాలి: మాస్ లైన్

**గుండాల, నవంబరు 1 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ మండల కమిటీ కార్యదర్శి కొమరం శాంతయ్య అధ్యక్షతన నిర్వహించారు. తెల్లం రాజు జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాచర్ల సత్యన్న. డివిజన్ కార్యదర్శి ఈసం శంకరన్నలు మాట్లాడుతూ వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రత్యేకించి 58 సంవత్సరాల భారత కమ్యూనిస్టు విప్లవోద్యమంలో ప్రజల కోసం ఈ దేశంలో ప్రజాతంత్ర సోషలిస్టు విప్లవం కోసం పోరాడి ఎందరో ప్రాణాలర్పించారని అన్నారు. భారత దేశంలో వర్గ పీడన దోపిడి కుల వ్యవస్థ మతాలు మూఢనమ్మకాలు సాంఘిక రాజకీయ అసమానతలు ఆర్థిక అంతరాలు పోవాలని మనిషిని మనిషి పీడించే సమాజం అంతరించి నిండైన మెండైన ప్రజాస్వామ్యక సమాజం రావాలని సోషలిస్టు సమాజం స్థాపించాలనే ఆశయాన్ని వారు ఎంచుకున్నారని అన్నారు. ప్రజలను కూడగట్టి ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించారని కొనియాడారు. అరుణ పతాకాన్ని సమర పతాకంగా నిలబెట్టారని, ప్రజలను ఉద్యమ శీలురుగా తీర్చిదిద్ది. ఎందరో కార్యకర్తలను ఉద్యమకారులుగా, రాజకీయవేత్తలుగా తీర్చిదిద్ది ముందుకు నడిపించారని అన్నారు. నిర్భంధాలను. కుట్ర కేసులను. ప్రభుత్వ. పోలీస్. భూస్వామ్య. పెట్టుబడి దారి వర్గాల దాడులను ఎదుర్కొని ఉద్యమాన్ని నిలబెట్టారని అన్నారు. వారందరికి వినమ్రంగా విప్లవ జోహార్లు అర్పిద్దామని వారి ఉన్నంత ఆశయాలను ముందుకు తీసుకు పోతామని శపథం చేయాలని అన్నారు.వారి రాజకీయ. సిద్ధాంత కృషిని. ఆచరణ శీలతను మరింత మెరుగు. కలమాన పరిస్థితులకు అనుగుణంగా అభివృద్ధి చేసుకొని విప్లవ కృషిని. వారి త్యాగనిరతిని ఉన్నంతగా కొనసాగిస్తామని భూనాలని. వందేళ్ల కమ్యూనిస్టు. విప్లవద్యమంలో తమ అమూల్యమైన ప్రాణాలర్పించిన వారందరికి విప్లవ జోహార్లు అర్పించారు.ప్రాణం ఎంతో విలువైనది. జీవితం అత్యున్నతమైనది. తన ప్రాణం. జీవితం అంటే ఎందరో కమ్యూనిస్టు విప్లవకారులు సోషలిస్టు ఆశయాన్ని మహోన్నతంగా భావించారు. తమ కృషి. త్యాగం ఫలించి ఈ ఈ దేశంలో సోషలిస్టు సమాజ స్వప్నం ఫలించాలని కలగన్నారు. హిరోషిత తెలంగాణ సాయుధ పోరాటం.నగ్జల్బరీ. దాని కొనసాగింపుగా సాగిన శ్రీకాకుళం. గోదావరిలోయ పోరాటాలలో ఎంతో మంది ఉన్నతమైన త్యాగాలు చేసి. ప్రజలకు భూమి. హక్కులు సాధించి పెట్టారు. ప్రజలలో ప్రజాస్వానిక. విప్లవ చైతన్యం రోగిలించారు. సమరశీలతాను సమాజానికి అందించారు. కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్. డి.వి. కృష్ణ. సత్యనారాయణ సింగ్. కను సైన్యాల్. శ్రీ రాయల చంద్రశేఖర్. రామనర్సయ్య. రామచంద్రయ్య. పైలా వాసుదేవరావు. మాదాల నారాయణస్వామి. ధర్మన్న. దొరన్న. మాధవ అన్న. ఎల్లన్న. కాచనపల్లి అమరవీరులు. ముసిమి అమరవీరులు. మురళి. పగడాల వెంకన్న. బాటన్న. లింగన్న. వేములపల్లి కిరణ్. పిట్ల ఎల్లన్న. కుమార్ స్వామి. కట్ల నరసింహ రెడ్డి. యానాల మల్లారెడ్డి. ఏనుగు అప్పయ్య. ఇలా ఎందరెందరో ఈ విప్లవోద్యమంలో తమ జీవితాలను ధారపోశారు. సిపిఐ. సిపిఎం. రివిజనిస్టు పంథాల నుంచి తెగదెంపులు చేసుకొని.కా"చారు మజుందార్ నాయకత్వంలో 1969 లో సిపిఐ (ఎంఎల్) ఏర్పడి న నేపథ్యంలో కా"దేవులపల్లి. నాగిరెడ్డి. చంద్ర పుల్లారెడ్డి. కొల్లా వెంకయ్య అతివాద పందాకు వ్యతిరేకంగా సరైన పంథా కోసం నాయకత్వం వహించి సైదాంతిక రాజకీయ పోరాటం చేశారు విప్లవోద్యమం నిర్మాణం కోసం తమ శక్తి యుక్తులన్నీటిని దార పోశారు. ఎన్ని త్యాగాలు ఎన్ని బలిదానాలు కమ్యూనిస్టు ఉద్యమం. విప్లవోద్యమం అంతా త్యాగాల అడుగుజాడలేవేనవేల మంది రక్త తరువునతో ఎర్రజెండాలను పెరుపెక్కించారు. ఈ క్రమంలోనే అతివాద దృక్పథం నుంచి బయట పడటానికి కృషి చేసిన. మౌలికంగా సమకాలిన పరిస్థితులకు అనుగుణంగా సరైన పంథాను రూపొందించటంలో వైరుధ్యాలు ఎదురయ్యాయి. సమాజంలో ఉత్పత్తి శక్తులు. సంబంధాలలో వచ్చిన మార్పుల అనుగుణంగా సమాజంలో పెట్టుబడి విస్తృతంగా వ్యాపించిందని. భూస్వామ్య సంబంధాలను రద్దుచేసి అది అవశేషంగా మారిన పరిస్థితిని అర్థం చేసుకొని. భూస్వామ్య సంబంధాలను రద్దు చేసి. అది అవశేషంగా మారిన పరిస్థితులని అర్థం చేసుకొని. దాని కనుగుణంగా కార్యక్రమాన్ని. ఎత్తుగడలను రూపొందించుకోవాలని పార్టీలో అంతర్గతంగా కా"రవన్న.డీవీకే తదితరుల నాయకత్వంలో పోరాటం జరిగింది. సెంటిమెంట్లు. పిడివాదంతో 40 ఏండ్ల కలహార్సం కలహరణం జరిగింది. చివరకు కా"డి.వి.కె. నాయకత్వంలో 2022 ఫిబ్రవరి 22న సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా ను ఏర్పాటు చేసుకున్నాం.సమకాలిన పరిస్థితులు. పరిణామాలు ప్రజాపంథా మాస్ లైన్. మరింతగా బలపరుస్తున్నాయి. దీనిని మరింతగా మెరుగుపరుచుకోవాలి. మెరుగుపరుచుకోవడమే దానిని ఆచరణలో బలంగా ముందుకు తీసుకుపోవాలి. దానికనుగుణంగా పార్టీ కార్యక్రమాలు తమకు తాము విప్లవ స్పిరిట్ తో తీర్చిదిద్దుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు. ఈసం చంద్రన్న. ఈసం కృష్ణ. ఈసం సింగన్న. దుగ్గి రాంబాబు. సనప కుమార్. పూనెం లక్ష్మన్న. మోకాళ్ళ ఆజాద్. వాగ్య. కోడూరు జగన్. పుణ్యం మంగయ్య. ధారావత్ మోహన్. దుర్గం లక్ష్మీ [illegible]నారాయణ. ఎట్టి రాంబాబు. కుంజ కృష్ణ. పూణెం బక్కయ్య. కుంజ నరేష్. మోకాల పోతయ్య. తదితరులు పాల్గొన్నారు.



## నవంబర్ 3లోగా పోస్ట్ మెట్రిక్ దరఖాస్తులలో తలెత్తిన సమస్యలు పరిష్కరించాలి

### - జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి జ్యోతి

**ఖమ్మం, విద్యా విభాగం నవంబర్ 1, ప్రభాతవార్త :**

నవంబర్ 3 లోగా పోస్ట్ మెట్రిక్ దరఖాస్తులలో తలెత్తిన సమస్యలు పరిష్కరించాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదివే ఎస్సీ విద్యార్థిని, విద్యార్థులకు 202425 విద్యా సంవత్సరానికి గాను పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు మంజూరులో తలెత్తుతున్న సమస్యలను తక్షణమే పరిష్కరించ వలసిందిగా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ కార్యదర్శి ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.ఆధార్ నంబరు బ్యాంకు ఖాతాకు లింక్ లేకపోవడం, కాలేజీలో ఫస్ట్ లెవెల్ వెరిఫికేషన్ పూర్తికాని దరఖాస్తులు ఇంకా ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ డిజిటల్ కి ద్వారా ఫార్వర్డ్ చేయని దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నట్లు అన్నారు.సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించి, అన్ని పెండింగ్ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా ఈ పాస్ పోర్టల్ లో పూర్తి చేయాలని, ఈ ప్రక్రియ మొత్తం నవంబర్ 3 వరకు పూర్తి చేయాలని ఆదేశించారు.విద్యార్థులు తమ ప్రస్తుత బ్యాంకు ఖాతాలో ఆధార్ సీడింగ్ సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే, వారికి పోస్టాఫీస్ లో కొత్తగా అకౌంట్ ఓపెన్ చేయమని సూచించాలని, పోస్టాఫీస్ అకౌంట్ ఆధార్ లింక్ అయిన తర్వాత, ఆ వివరాలు ఈ పాస్ పోర్టల్ లో ఆటోమేటిక్ గా అప్ డేట్ అవుతాయని, కాబట్టి విద్యార్థులు వెబ్ సైట్ లో స్వయంగా అప్ డేట్ చేయాల్సి న అవసరం లేదని అన్నారు.జిల్లాలోని అన్ని కళాశాలల ప్రిన్సిపాల్ లు పెండింగ్ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా జిల్లా కార్యాలయానికి డిజిటల్ కీ ద్వారా సమర్పించాలని, ఈ విషయంలో ఏవైనా నిర్లక్ష్యం, అనాసక్తి లేదా ఆలస్యం జరిగితే, సంబంధిత ప్రిన్సిపాల్ విద్యార్థుల స్కాలర్షిప్ మంజూరులో ఆలస్యం లేదా తిరస్కరణకు వ్యక్తిగతంగా బాధ్యత వహించవలసి ఉంటుందని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే ప్రధమ కర్తవ్యం

### - డాక్టర్ రమేష్ రెడ్డి, నున్న నాగేశ్వరరావు

### - విజయవంతంగా జరిగిన మెగా మెడికల్ క్యాంపు..




**ఖమ్మం వైద్య విభాగం, నవంబర్ 1 (ప్రభాతవార్త):**

మనిషి తన జీవితంలో ఆనందంగా జీవితం కొనసాగించడానికి ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే ప్రధమ కర్తవ్యంగా ఉండాల్సి న అవసరం వుంది అని ప్రముఖ ఇండస్ హాస్పిటల్ డాక్టర్ అల్లంపాటి రమేష్ రెడ్డి , సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం మంచికంటి భవన్ లో సిపిఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ, బోడేపూడి విజ్ఞాన కేంద్రం ( బివికె) ఆధ్వర్యంలో నెల నెలా ఉచిత మెడికల్ బిపి, షుగర్ క్యాంపు విజయవంతంగా శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ రమేష్ రెడ్డి, నున్నా నాగేశ్వరరావు లు మాట్లాడుతూ ఆధునిక కాలంలో మానవుడు తన అవసరాల కోసం సంపాదన ధ్యాసలో పడి తన ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యంగా వుండటం వల్ల చిన్న వయసులోనే చాలా పెద్ద అనారోగ్య సమస్యలతో బారిన పడుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. అనారోగ్యం వచ్చిన తర్వాత ఎంత డబ్బులు పెట్టినా ఒకసారి ప్రాణం దక్కదని, చిన్నప్పుడు నుంచి ప్రతి మనిషి వ్యాయామం చేయడంతో పాటు రెగ్యులర్ గా వైద్య పరీక్షలు చేయించుకోవాలి అని సూచించారు. బిపి, షుగర్ తగ్గటానికి తినే ఆహారంలో జింక్ ఫుడ్, ఆయిల్ ఫుడ్ ఆహారం తగ్గించాలని పేర్కొన్నారు. తినే ఆహారం కూడా బాగా నమిలి తినడం ఫలితంగా జీర్ణక్రియ సక్రమంగా వుంటుంది అని తెలిపారు.ప్రతి నెల నెలా తప్పకుండా నిర్వహిస్తున్న ఈ మెడికల్ క్యాంపు జిల్లా ప్రజలకు బాగా ఉపయోగకరంగా వుంది అని కొనియాడారు. గత ఎనిమిది సంవత్సరాలుగా బిపి షుగర్ పేషెంట్లకు ఉచిత సేవలు అందించడం గొప్ప విషయం అని తన వంతు సహకారం అందిస్తామని చెప్పారు. రాబోయే కాలంలో ఈ మెడికల్ క్యాంపు సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రముఖ డాక్టర్లు సి భారవి, జయశ్రీ, జొన్నలగడ్డ వరుణ్, రావిళ్ళ రంజిత్, వెంకట్ రెడ్డి, గుర్రం వినీల్, డి దినేష్, అభినయ్ జోగల పాల్గొన్నారు . అనంతరం బిపి, షుగర్, పక్షవాతం, న్యూరో, కిడ్నీ, ఆర్థో, కంటి పరిక్ష తదితర అనారోగ్య వైద్య సేవలు అందించి మందులు పంపిణీ చేశారు. తిరిగి వచ్చే నెల డిసెంబర్ 6న ఉచిత మెడికల్ క్యాంపు మంచికంటి పంక్షన్ హాల్ లో జరగబోతుంది. ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు వై శ్రీనివాసరావు, ఎం. సుబ్బారావు , పారుపల్లి అరుణ కుమారి, బోడపట్ల సుదర్శన్, అఫ్జల్ , జె వెంకన్న బాబు, వాసిరెడ్డి వీరభద్రం , నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

### - కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్



**జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 1:**

తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షంతో జిల్లా వ్యాప్తంగా పంటలు దెబ్బతిన్నాయని, క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ కు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక వర్షాల వల్ల రైతులు సాగు చేసిన పత్తి, మిర్చి, వరి, కూరగాయలు వంటి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, కష్టాల్లో ఉన్న రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయశాఖ కనీస చర్యలు చేపట్టడం లేదని, పంట నష్టం సర్వేను కూడా ఇష్టారాజ్యంగా చేస్తున్నారని ఆరోపించారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జల్లారపు శ్రీనివాసరావు, గొడుగు శ్రీధర్, సిరిపురపు ప్రసాద్, సుబ్బు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గుత్తి కొయ గిరిజన విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిక్షించిన ఎంపీడీవో మహాలక్ష్మి

### - బాలబాలికలకు పలకలు అందజేత

### - గిరి పుత్రుల విద్యా వికాసంకు కృషి చేయాలి

### - ఎంఈఓ ఆనంద్ కుమార్



**అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 01(ప్రభాతవార్త):**

గుత్తి కోయ గిరిజన ఆవాస ప్రాంతంలోని పాఠశాలను మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిణి కావూరి మహాలక్ష్మి [illegible]మ్మ.శనివారం సందర్శించారు.మండలంలోని పెద్దిరెడ్డిగూడెం గ్రామపంచాయితీ,శాంతి నగర్ గ్రామ శివారు అటవీ ప్రాంతంలోని రాజబ్అలీ నగర్ గ్రామంలో నివాసముంటున్న గిరిజన కుటుంబాల జీవన స్థితిగతులను,గిరిజన విద్యార్థుల పాఠశాలను విద్యాశాఖ అన్నపురెడ్డిపల్లి మండలాధికారి ఉండేటి ఆనంద్ కుమార్ తో ఎంపీడీవో పర్యవేక్షి[illegible]ంచారు.విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాలతో స్వచ్ఛంద సంస్థ నెలకొల్పిన షెడ్డులో గత సెప్టెంబర్ నెలలో ప్రత్యన్మయంగా ఎంఈఓ ఆనంద్ కుమార్.ఉపాధ్యాయులతో కలిసి ఏర్పాటు చేసిన ప్రాథమిక పాఠశాలను ఎంపీడీవో మహాలక్ష్మి[illegible]మ్మ పరిశీలించి.విద్యార్థులకు తగిన వసతి కల్పించేందుకు ఉన్నతాధికారులతో మాట్లాడతానని తెలియజేశారు.పాఠశాలలో 11 మంది విద్యార్థులకు పలకలు అందజేసి.బాలబాలికలతో సంభాషించి విద్యాసామర్థ్యాలను తెలుసుకున్నారు.గిరి పుత్రుల విద్యా వికాసంకు కృషి చేయాలని.ఎంపీడీవోను ఈ సందర్భంగా ఎంఈఓ కోరారు. గిరిజన గ్రామ సందర్శనలో ఉపాధ్యాయులు బి వెంకటేశ్వరరావు,ఎల్ జయరామ్,

## సేవాసమితి ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవ ప్రతిజ్ఞ

రుద్రంపూర్, నవంబర్ 1 (ప్రభాతవార్త):



సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఆదేశాల మేరకు దేశ వ్యాప్తంగా నిర్వహించబడుతున్న విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలలో భాగంగా మన సింగరేణి సంస్థలో అక్టోబర్ 27 నుంచి నవంబర్ 02 వరకు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం దిశ నిర్దేశాలతో విజిలెన్స్ అవగాహనా వారోత్సవాల కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరుగుతుంది. విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలలో చేసే పౌరుల సత్యనిష్ఠ ప్రతిజ్ఞ ఉద్యోగస్తులతో పాటుగా ఈ వారోత్సవ కాలంలో వివిధ కంపెనీ కార్యక్రమాలలో ఉద్యోగస్తులతో పాటు వారి కుటుంబ సభ్యులతో హాజరవుతున్న ప్రదేశాలు సిఈఆర్ క్లబ్, సేవా సెంటర్స్ కూడా పౌరుల సత్యనిష్ఠ ప్రతిజ్ఞ చేయాలని సూచించారు. అందులో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవ ప్రతిజ్ఞ కార్యక్రమం 3ఇంక్లైన్, బంగ్లాస్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కొత్తగూడెం సేవా అధ్యక్షురాలు జి. మధురవాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మన సింగరేణి నందు విజిలెన్స్ అవగాహనా వారోత్సవ ప్రతిజ్ఞ అయినా పౌరుల సత్యనిష్ఠ ప్రతిజ్ఞ ను ఉద్యోగస్తులే కాకుండా వారి కుటుంబ సభ్యులు కూడా ప్రతిజ్ఞను చేసి పాటించాలనే దృక్పథంతో ఈ నిర్ణయాన్ని తీసుకున్న గౌరవనీయులు మన సంస్థ చైర్మన్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పారదర్శకత, జవాబుదారీతనం, సత్ప్రవర్తన పెంపొందించుట, ప్రతి ఒక్కరూ నీతి, నిజాయితీ, నిబద్ధతతో వారు చేసే పనులలో పాటించాలని ఈ కార్యక్రమానికి హాజరైన సేవాసభ్యులు మరియు లేడీస్ క్లబ్ సభ్యులకు తెలియజేశారు. ఈ సందర్భంగా డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు సేవ సభ్యులు, లేడీస్ క్లబ్ సభ్యులు, వృత్తి శిక్షణ కార్యక్రమాల ఫాకల్టీ ట్రైనీ అభ్యర్థుల చేత అవినీతి నిర్మూలన ప్రతిజ్ఞ చేపించారు. కార్యక్రమంలో భవాని రవీందర్, సేవ సభ్యులు, లేడీస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## వీరుల త్యాగాలని మననం చేసుకుందాం...

### - ఈనెల 1 నుంచి 9 వరకు అమరవీరుల వర్ధంతి సభలు

కొత్తగూడెం టౌన్, నవంబర్ 1 (ప్రభాతవార్త):




భూమికోసం భుక్తి కోసం ఈ దేశం విముక్తి కోసం ఎందరో వీరులు దీరోదాతులు తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా పీడిత ప్రజల కోసం అర్పించారని వీరుల త్యాగాలని మననం చేసుకుంటూ, వారి ఆశయ సాధనలో కంకణ బద్ధులమై పోరాడాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి కందగట్ల సురేందర్ పిలుపునిచ్చారు. ఈ నెల 1 నుంచి 9 వరకు అమరవీరుల వర్ధంతి సభలను జరపాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యాలయంలో ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మలుగూరి సుగుణ అధ్యక్షతన జరిగింది. అమరవీరులను స్మరిస్తూ అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు ఉప్పరబోయిన రాంమ్మూర్తి చేతుల మీదగా జెండానూ ఎగురవేశారు. ఈ కార్యక్రమాన్నిఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... అర్ధవలస అర్ధ భూస్వామ్య వ్యవస్థను ప్రకటి వేర్లతో పికిలించి దాని స్థానంలో నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం చేయడం కోసం అనేకమంది విప్లవ వీర కిశోరాలు నేల రాలేరని, వారి త్యాగాలు వెలకట్టలేనివని నూతన సమాజం కోసం వారి చూపిన త్యాగాల బాటలో పునరక్కితం కావాలని అన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో దున్నేవానికి భూమి కావాలని 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిపెట్టిన చరిత్ర విప్లవకారులదని, వారి అసమాన త్యాగాలతో గోదావరి లోయ నెత్తుటి సాక్షాలుగా నిలిచి సాధించి పెట్టిందని గుర్తు చేశారు. అమరుల త్యాగాలు ఎప్పటికీ ప్రజల హృదయాలలో సదా చిరస్మరణీయులుగా వెలుగొందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, కొండ్రు ఎల్లయ్య, వజ్జ రాము ,శ్రీను, లక్ష్మి ృ, కోటయ్య , మహేష్, సత్యం, సలీం తదితరులు పాల్గొన్నారు.

## ఫోరెన్సిక్ సైన్స్‌పై అవగాహన తప్పనిసరి

### - ఐ.ఎల్.పీ.ఏ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు...

### - జిల్లా న్యాయమూర్తి పి.వసంత్


కొత్తగూడెం లీగల్, నవంబర్ 1 (ప్రభాతవార్త):



కోర్టు కేసులలో ఫోరెన్సిక్ సాక్ష్యం అనేది కీలకపాత్ర పోషిస్తుందని, న్యాయవాదులు దానిపై పక్కా అవగాహన కలిగి ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయమూర్తి పి. వసంత్ తెలిపారు. శనివారం జిల్లా న్యాయవాదుల లైబ్రరీ హాల్‌లో ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐ.ఎల్.పీ.ఏ) ఆధ్వర్యంలో "కోర్టు కేసులలో ఫోరెన్సిక్ సాక్ష్యం ప్రాముఖ్యత" అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన వక్తగా పాల్గొన్న ప్రొబ్లాక్ డైరెక్టర్ మోహన్ ఎర్రగోళ్ల మాట్లాడుతూ... భారత సాక్ష్య చట్టంలో ఫోరెన్సిక్ సైన్స్‌కు ఉన్న ప్రాధాన్యతను వివరిస్తూ, నేటి రోజుల్లో ఫోరెన్సిక్ పరిశోధనల అవసరం మరింత పెరిగిందని తెలిపారు. న్యాయవాదులు ఈరంగంలో నేర్చుకోవాల్సిన నైపుణ్యాలను ప్రస్తావిస్తూ పాలిగ్రాఫ్ టెస్ట్, ఫింగర్ ప్రింట్ అనాలసిస్, నార్కో అనాలిసిస్, హ్యాండ్ రైటింగ్ అనాలసిస్, సంతకం ధృవీకరణ వంటి అంశాల్లో పూర్తి సవివరమైన అవగాహన కల్పించారు. ఈ సదస్సుకు విశిష్ట అతిథులుగా అదనపు జిల్లా జడ్జి ఎస్. సరిత, న్యాయమూర్తులు ఎం. రాజేందర్, కె.కిరణ్‌కుమార్, కె.కవిత, కె.సాయిశ్రీ, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ రాజమల్లు తదితరులు హాజరయ్యారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఐ.ఎల్.పీ.ఏ జిల్లా కన్వీనర్లు జే.గోపికృష్ణ, సుంకర భానుప్రియ, సీనియర్ న్యాయవాదులు పోసాని రాధాకృష్ణమూర్తి, జే.శివరామ్ ప్రసాద్, విజయ్ భాస్కర్ రెడ్డి, పి.నాగేశ్వరరావు, గంట వీరభద్రం, కిలారు పురుషోత్తం, గాజుల రామమూర్తి, బి.చిరంజీవి, నల్లమల ప్రతిభ, లక్ష్మీ సరిత, కాసాని రమేశ్, సహనజు పర్వీన్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా అడపాల మహాలక్ష్మి, యెర్రా కామేష్, సాధిక్ పాషా, ఎర్రపాటి కృష్ణ, మారపాక రమేష్, అంబటి రమేష్, దొడ్డా సామంత్, మేకల దేవేందర్, పాల రాజశేఖర్, పగిడిపల్లి శ్రీకాంత్, వడ్లకొండ హరిప్రసాద్, ఇందిరా ప్రియదర్శిని, బేబీ షామిలి, దారావత్ రాధాకృష్ణ, యాస యుగేందర్ తదితర న్యాయవాదులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

## ఘనంగా వనమా జన్మదిన వేడుకలు

చుంచుపల్లి, నవంబర్ 1 (ప్రభాతవార్త):





కొత్తగూడెం అభివృద్ధి ప్రదాత, బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు జన్మదినం సందర్భంగా చుంచుపల్లి మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... కొత్తగూడెం నియోజకవర్గానికి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన వనమా గారు కొత్తగూడెం నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని ఎంతోమంది నాయకులను తయారుచేసిన ఘనత మాజీ మంత్రి వనమాకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొమ్మిడి రమాకాంత్, పెయింటర్ రాజేష్ ,మాజీ కో ఆప్షన్ సభ్యులు ఆరిఫ్ ఖాన్, నవతన్, మాజీ ఉప సర్పంచులు దుర్గేష్, శ్రీహరి, నాయకులు రాజా, పోకల నగేష్, గోవిందు, శివ, కనుకుంట్ల రవి, బబ్లు, గద్దం వెంకటేశ్వర్లు, పులి, మల్లయ్య, శంకర్, గోపి, జంపన్న పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన గుర్తింపు సంఘం ఎఐటియుసి నాయకులు

రుద్రంపూర్, నవంబర్ 1 (ప్రభాతవార్త):



శనివారం రోజు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావును ఆయన క్యాంప్ కార్యాలయంలో గుర్తింపు సంఘం ఎఐటియుసి నాయకులు కలిసి కొత్తగూడెం ఏరియాలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జున్ రావు ఏం ఎల్ ఏ కు ప్రధానంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు, ముఖ్యంగా వికె కోల్ మైన్ లో బొగ్గు వెలికితీత సింగరేణి కార్మికులచే తియ్యాలి అని తెలిపారు, లేనిపక్షంలో సమస్య పరిష్కారానికి భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. అదేవిధంగా మెడికల్ ఇన్వాలిడేషన్ అయ్యి వారి వారసులకు ఉద్యోగం కోసం చాలాకాలంగా కార్మికులు ఎదురుచూస్తున్నారు అని తెలుపగా, వెంటనే స్పందించిన శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సింగరేణి సంస్థ చైర్మన్ ఎన్.బలరాం నాయక్ కి ఫోన్ చేసి సమస్యను వివరించి వెంటనే పరిష్కరించాలి అని కోరారు, సానుకూలంగా స్పందించిన చైర్మన్ డిపెండెంట్ నియామకాలు సమస్యను పరిష్కరిస్తానని మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన కార్మికుల వారసులకు త్వరలోనే నియామకపత్రాలు ఇస్తానని ఏం ఎల్ ఏ కి చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమం లో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా, సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జి.వీరాస్వామి, సహాయ కార్యదర్శి గట్టయ్య, వైస్ ప్రెసిడెంట్ కత్తెర్ల రాములు, ఆఫీస్ బ్యారర్స్ సందబోయిన శ్రీనివాస్, ఎస్ నాగేశ్వరరావు, శేషగిరిరావు, పిట్ కార్యదర్శులు హుమాయూన్, మధుకృష్ణ, కమల్, ఏం ఆర్ కే ప్రసాద్, సీనియర్ నాయకులు మెంగెన్ రవి, కోటి, బండారి మల్లయ్య, ఓంప్రకాష్, రమేష్, మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## 40 మంది అయ్యప్ప స్వామి మాలధారులకు భిక్ష

జూలూరుపాడు, (ప్రభాతవార్త), నవంబర్ 1 :

జూలూరుపాడుతో పాటు పలు గ్రామాలకు చెందిన భక్తులు పవిత్ర అయ్యప్ప స్వామి మాలధారణ తీసుకొని దీక్ష చేపట్టారు . శనివారం స్వాములు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మాదినేని సతీష్ స్వామి పుట్టినరోజు సందర్భంగా 40 మంది అయ్యప్ప స్వామి మాలదారులకు ఆయన భిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాలదారులు అయ్యప్ప స్వామి నామస్మరణతో ప్రత్యేక పూజలు చేసి భక్తిని చాటుకున్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమంలో గురు స్వాములు నేరెళ్లకుంట శ్రీనివాసరావు, ఎల్లంకి నరేష్, భూక్య నరసింహారావు, బెల్లంకొండ రాము, మర్రి నరసింహారావు, బొమ్మిశెట్టి నరసింహారావు, పెండ్యాల శాంతారామ్, గాదె కృష్ణ, పోలుదాసు విజయ్, సాయిరాం పలువురు స్వాములు పాల్గొన్నారు.



## ఖాదర్ బాబు ఆశయాల సాధనే లక్ష్యంగా పార్టీ శ్రేణులు శ్రమించాలి

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**

**పాల్వంచ టౌన్, నవంబర్ 1 ప్రభాతవార్త:**

పేద ప్రజలు, కార్మికులతో మమేకమై తన తుదిశ్వాస వరకు వారి అభ్యున్నతి కోసం శ్రమించిన ఉప్పుశెట్టి ఖాదర్ బాబు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు అని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పేర్కొన్నారు. సీపీఐ సీనియర్ నాయకులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా సమితి సభ్యులు, ప్రముఖ న్యాయవాది, మాజీ మున్సిపాలిటీ కౌన్సిలర్ ఉప్పుశెట్టి ఖాదర్ బాబు 8వ వర్ధంతిని శనివారం సీపీఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాల్వంచలోని రాజీవ్ గాంధీ కూరగాయలు మార్కెట్ లో ఖాదర్ బాబు స్మారక స్థూపం వద్ద పార్టీ అరుణ పతకాన్ని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం ఆవిష్కరించారు. అనంతరం సాబీర్ పాషా స్మారక స్థూపానికి పూలమాలవేసి మాట్లాడుతూ... ఏఐఎస్ఎఫ్ నేతగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఖాదర్ బాబు అంచలంచలుగా జిల్లాస్థాయి నేతగా, పేదల నాయకుడిగా ఎదిగారని, సమస్యలపై స్పందిస్తూ వాటి పరిష్కారం కోసం అనునిత్యం శ్రమించే వాడని, పాల్వంచ ప్రాంత ప్రజలను కమ్యూనిస్టు ఉద్యమాల వైపు




మళ్లించి పార్టీ విస్తరణలో ప్రముఖ పాత్ర పోషించాడని కొనియాడారు. ఖాదర్ బాబు లేనిలోటు వ్యక్తిగతంగా తనకు బాధాకరమని బాబుతో ఉన్న స్మృతులను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఖాదర్ బాబు కుమారుడు జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, సీపీఐ జిల్లా నాయకులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, వి పద్మజ, అన్నారపు వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు ఇట్టి వెంకట్రావు ఖాదర్ బాబు సోదరుడు ఉప్పుశెట్టి సునీల్, న్యాయవాది యాస యుగెంధర్, మోనిక, ప్రజాసంఘాల నాయకుల శనగారపు శ్రీనివాసరావు, డీ చెన్నయ్య, నరహరి నాగేశ్వరరావు, మనం వెంకన్న, నాగమల్ల సత్యనారాయణ, చేరాలు, అరవింద్, సంజీవరావు, గోపాల్, రవి, కిరణ్, వెంకట్ రెడ్డి, అల్లి వెంకటేశ్వర్లు, రాము, శ్రీను, ప్రజాసంఘాలు నాయకులు, కార్యకర్తలు, ఖాదర్ బాబు అభిమానులు పాల్గొన్నారు.

## కక్ష పూరితంగానే దాడి...

**- బావపై దాడి చేసిన బావమరిది, అనుచరులు**

**- విలేకరుల సమావేశంలో వెల్లడి...**

**పాల్వంచ రూరల్, నవంబర్ 1 ప్రభాతవార్త:**

తన తప్పు లేకపోయినా కక్ష పూరితంగానే దాడి చేసారని, జిల్లాలోని ములకలపల్లి గ్రామానికి చెందిన వేముల దుర్గారావు అనే వ్యక్తి పై అదే గ్రామానికి చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు బత్తుల అంజి, అతని అనుచరులు దారుణంగా దాడి చేసి హత్య చేయడానికి యత్నించిన ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనపై వేముల దుర్గారావు శనివారం పాల్వంచలో ఏర్పాటు చేసిన సమావేశంలో విలేకరులకు వివరాలను వెల్లడించారు. ములకలపల్లికి చెందిన బత్తుల అంజి సోదరిని వివాహం చేసుకోవడం జరిగింది. ఈ క్రమంలో గత ఏడాది నుండి తమ మధ్య గొడవలు జరిగి తన భార్య పుట్టింట్లోనే ఉంటోందని, ఆమె తరపున తనపై వరకట్న వేధింపుల కేసు నమోదు చేయడంతో జైలుకుపోయి రావడం జరిగిందని అన్నారు. అప్పటినుంచి తమ పిల్లలను తానే చూసుకుంటూ, ఎటువంటి ఇబ్బంది లేకుండా పెంచుకుంటూ వస్తున్నానని చెప్పారు. ఇటీవల తన పిల్లలు మరియు అక్క పిల్లలతో కలిసి కిన్నెరసాని దర్శనానికి వెళ్లి తిరిగి లక్ష్మీదేవిపల్లి ఎగ్జిబిషన్‌కి వెళ్తుండగా, భార్య సోదరుడు బత్తుల అంజి అక్కడికి చేరి తన కారుపై దాడి చేశాడని పేర్కొన్నారు. తనను రక్షించుకునే ప్రయత్నంలో ములకలపల్లి దిశగా వెళ్తుండగా, బత్తుల అంజి, అతని అనుచరులు వెంబడించి పాల్వంచ పోలీస్‌స్టేషన్



సమీపంలో కారును అడ్డగించి కర్రలతో దాడి చేసినట్లు తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళ్లిన సమయంలో కూడా బత్తుల అంజి అక్కడ వీరంగం సృష్టించి మళ్లీ దాడి చేసేందుకు యత్నించాడని వేముల వివరించారు. పోలీసులు వారిని అడ్డుకున్న తరువాత తనను ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం పంపారని, ఆసుపత్రిలో తన్ను పరామర్శించడానికి వచ్చిన తన బావ ఈర్ల గాంధీపై కూడా బత్తుల అంజి దాడి జరిపినట్లు తెలిపారు. గాంధీ తలపై తీవ్రమైన గాయాలు కావడంతో పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందగా 14 కుట్లు వేసినట్లు చెప్పారు. అనంతరం పరిస్థితి విషమించడంతో ఖమ్మం నుంచి హైదరాబాద్‌కు తరలించారని వివరించారు. వేముల దుర్గారావు మాట్లాడుతూ... "బత్తుల అంజి తన రాజకీయ, ఆర్థిక ప్రభావం ఉపయోగించి నన్ను, నా భార్యను విడదీసి మా కుటుంబాన్ని పూర్తిగా నాశనం చేయాలని చూస్తున్నాడు. నా ప్రాణాలకు ముప్పు ఉంది. చట్టపరమైన చర్యలు తీసుకుని న్యాయం చేయాలి" అని వేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై వేముల దుర్గారావు పాల్వంచ పోలీస్‌స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు చేశారు. బత్తుల అంజి, దాడిలో పాల్గొన్న వారిపై

## పంచాయతీలోని సెగ్రిగేషన్ షెడ్... నర్సరీను పరిశీలించిన డిపిఒ అనూష

**- గ్రామపంచాయతీ రికార్డులు తనిఖీ**

**అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 01(ప్రభాతవార్త):**

అన్నపరెడ్డిపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంను జిల్లా పంచాయతీ అధికారిణి బి.అనూష శనివారం సందర్శించారు. నూతనంగా డిపిఓ బాధ్యతలు చేపట్టి. తొలిసారిగా అన్నపురెడ్డిపల్లి మండలంకు విచ్చేసిన సందర్భంగా అధికారికు ఎంపీఓ షబ్నా,సెక్రటరీలు పుష్పగుచ్చం అందజేశారు. అన్నపురెడ్డిపల్లి గ్రామపంచాయతీ రికార్డులను అధికారిణి తనిఖీ చేసిసంతృప్తి వ్యక్తం





చేశారని ఎంపీఓ తెలిపారు. సెగ్రిగేషన్షెడ్, నర్సరీను డిపిఒ అనూష పరిశీలించారు. సెగ్రిగేషన్ షెడ్లోని వర్మి కంపోస్ట్ ఎరువును వీలైత విక్రయించాలన్నారు. నర్సరీలోని మొక్కల స్థానాలను మార్చి నర్సరీ ప్రదేశంను శుభ్రంగా ఉంచాలని. గ్రామపంచాయతీ సెక్రటరీ, సిబ్బందికి పలు సూచనలు చేశారు. డిపిఒ అనూష వెంట అన్నపురెడ్డిపల్లి మండల పంచాయతీ అధికారిణి ఎస్కే షబ్నా, సెక్రటరీలు పటాన్ యూనిస్ ఖాన్, గుంటుపల్లి సురేష్,పంచాయతీ గుమస్తా వెంకటకృష్ణ, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## బెండలపాడు గ్రామాన్ని సందర్శించిన ట్రైనీ కలెక్టర్ సౌరవ్ శర్మ

**చంద్రుగొండ ప్రభాతవార్త:**

చంద్రుగొండ మండల పరిధిలోని బెండలపాడు గ్రామాన్ని ట్రైనింగ్ కలెక్టర్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ట్రైనింగ్ కలెక్టర్ గ్రామంలో ఉన్న జనాభా ఎంత వారిలో మహిళలు ఎంతమంది ఉన్నారు, పురుషులు ఎంతమంది ఉన్నారు, గ్రామంలో దేవాలయాలు,చర్చిలు, మసీదులు ఎన్ని ఉన్నాయని క్షుణ్ణంగా వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లులు ఏ స్థాయిలో ఉన్నాయని, అదేవిధంగా సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ పనులు ఎంతవరకు వచ్చాయో అని వివరాలు అడిగి తెలుసుకున్నారు.. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ సబ్సిడీతో వచ్చిన బాంబో క్లస్టర్ను , అక్కడే ఉన్న ఎదురు మొక్కలను పరిశీలించి,



ఈ బాంబో క్లస్టర్ లో ఉత్పత్తి అయ్యే వస్తువులను ఎలా మార్కెటింగ్ చేయాలి, వాటికి అయ్యే ముడి సరుకుని ఎలా సమకూర్చుకోవాలో అని బ్లాంబో క్లస్టర్ సభ్యులకు సూచనలు చేశారు. తదనంతరం కనకగిరి గుట్టలో ఉన్న వీరభద్ర స్వామి గురించి వివరాలు అడిగి తెలుసుకుని ఈ ప్రాంతం పర్యాటక కేంద్రంగా డెవలప్ చేసి ఆదివాసీలకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు.. అక్కడే ఉన్న హస్తాల వీరన్న స్వామివారిని దర్శించుకుని ముక్కులు చెల్లించారు.. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ తహసిల్దార్ సంధ్యారాణి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశా సభ్యులు బొర్రా సురేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## అమరవీరుల ఆశయాల సాధనలో పోరాడుదాం

**- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ**

**పాల్వంచ టౌన్, నవంబర్ 1 ప్రభాతవార్త:**



తమ అమూల్యమైన ప్రాణాలతో ఎరుపెక్కించిన ఎర్రజెండా సాక్షిగా అమరవీరుల ఆశయాల సాధనలో పోరాడుదామని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు అన్నారు. నవంబర్ 1 నుండి 9 వరకు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు పాల్వంచలో అంబేద్కర్ సెంటర్ నందు అమరవీరుల సంతాప సభ నిర్వహించడం జరిగింది. అనంతరం గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ... భూమి కోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం ఎంతోమంది అమరవీరులు తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారని ఆయన గుర్తు చేశారు. కూడు గూడు నీడ లేని పేదల కోసం ఎన్నో ఉద్యమాలు చేశారని ఉన్నతమైన చదువులు ఉన్నత కుటుంబాలను వదిలి ఈ విప్లవోద్యమంలో సంచి సంకనేసుకుని ఎక్కడికంటే అక్కడికి వెళ్లి పార్టీ కోసం ప్రజల కోసం పనిచేశారని ఆ క్రమంలోనే రాజ్యం చేత,అనారోగ్యం తో, రాజకీయ శత్రువులతో, అనేకమంది అమరవీరులు అమరులయ్యారని వారన్నారు. గోదావరిలోయ పరిహాక ప్రాంతంలో 11 లక్షల 50వేల ఎకరాల భూమిని ఆదివాసుల కోసం పేద ప్రజల కోసం పోడు కొట్టించి పంచిపెట్టారని పట్టాలు ఇప్పించారని,తెల్లబట్టలోల్ల చూస్తే భయపడ్డ ఆదివాసీ ప్రజలను చైతన్యవంతం చేసి వారి హక్కులను తెలియజేసి వారిలోనే జీవించారని వారన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను అణిచివేస్తుందని వారిపై పిడి ఉపా దేశద్రోహం అర్బన్ నక్సలైట్లని అనేక చట్టాలను తీసుకువచ్చి హింసిస్తుందని వారు అన్నారు. పేద ప్రజల కోసం హక్కుల కోసం ప్రశ్నించే నాయకత్వం సాధించిన ఆశయాలు సాధనలో మనందరం ప్రయాణించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వై శ్రీను, నరసింహారావు, వెంకటేశ్వర్లు, మహేష్, లాజర్, రాములు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల వారోత్సవాలు

**ఆళ్లపల్లి 01 నవంబర్ ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో 1 నుండి 9 వరకు జరిగే అమరవీరుల వారోత్సవాలు మర్కోడు గ్రామంలో శనివారం అమరవీరుల స్థూపం వద్ద న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కొమరం సత్యనారాయణ చంద్రన్న వర్గం జెండా ఎగరవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం దేశ విముక్తి కోసం అమరవీరులు ఎన్నో త్యాగాలు చేశారని రివ్ నిజం నవ రివ్ నిజం నద్ది విరిసి విప్ల ఉద్యమాలు పోరాటాలు చేసి నిరుపేదలకు లక్షల ఎకరాల భూమి పంపిణీ చేసిన చరిత్ర ఒక విప్లవకారులుదేనని ఈ విప్లవ ఉద్యమంలో ఎంతో మంది అమరవీరులు అమరులయ్యారని వారికి విప్లవజోహార్లని వారన్నారు. వారి విప్లవ శ్రేణులకు అభిమానులకు వారి

## కార్మికులకు కనీస వేతన చట్టం అమలుపరచాలి

**మధిర నవంబర్ 1 ప్రభాతవార్త :**

కార్మికులకు కనీస వేతనం చట్టం అమలు పరచాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నరసింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధిర బోడెపుడి భవనంలో శనివారం మధిర సిఐటియు మండల మహాసభ చావా పద్మ, సృజన, అన్నం వెంకయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శీలం నరసింహారావు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు పరచాలని, పిఎఫ్ సౌకర్యాన్ని కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాల వెనక్కి తీసుకోవాలని కార్మికుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును మార్చుకోకపోతే భవిష్యత్తులో కార్మికులతో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం అమలు పరచాలని ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని తెలిపారు. అదేవిధంగా ఖమ్మంలో జరిగే సీఐటీయూ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని, ఖమ్మం జిల్లా ది।గిగే ఆఫీసు ప్రారంభానికి కార్మికులు వేలాది సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం సిఐటియు పట్టణ మండల



కమిటీలను ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. సిఐటియు పట్టణ కన్వీనర్ గా పడకంటి మురళి తో పాటు 11 మంది సభ్యులతో కమిటీని ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. అదేవిధంగా మండల కన్వీనర్ గా అన్నం వెంకయ్య తో పాటు మరో 13 మందితో కమిటీని ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. ఈ మహాసభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తేలప్రోలు రాధాకృష్ణ,రైతు సంఘం డివిజన్ కార్యదర్శి పాపినేని రామనసయ్య డివైఎఫ్ఐ నాయకులు మధు హామాలీలు అంగన్వాడీలు ఆశాలు మధ్యాహ్న భోజన కార్మికులు, లారీ డ్రైవర్ బిల్డింగ్ వర్కర్లు, చిరు వర్తకులు, సెంట్రింగ్ కార్మికులు, ఆటో వర్కర్స్ మెకానిక్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సహకారంతో రోడ్డు నిర్మాణం

**బోనకల్, ప్రభాతవార్త:**



మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో ఇటీవల కురిసిన మొంథా తుఫాన్ ప్రభావం తో నారాయణపురం వాగు ఉధృతంగా ప్రవహించడంతో నారాయణపురం ఆళ్ళపాడు వెళ్లే పంచాయతీ రోడ్డు కొట్టుకుపోయింది స్థానిక రైతులు గ్రామ ప్రజలు పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతుండడంతో టిడిపి బోనకల్ మండల ఉపాధ్యక్షుడు మరీదు బరకయ్య కాంగ్రెస్ నాయకులు బీసీ సెల్ కందుల పాపారావు సొంత ఖర్చులతో రహదారి నిర్మాణానికి ఏర్పాట్లు చేశారు. రహదారి నిర్మాణ ఏర్పాట్లను తాహసిల్దార్ మద్దెల రమాదేవి కొబ్బరికాయ కొట్టి శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామ ప్రజలు రైతులు వెళ్లేందుకు రహదారి నిర్మాణాన్ని పూర్తి చేశారు. దీంతో వారిని పలువురు రైతులు గ్రామస్తులు వారిని అభినందించారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బుంగరాములు,మాజీ ఎంపిటిసి సభ్యులు పారా శ్రీ దేవి, వెంకట మోహన్ రావు,రైతులు, రామిశెట్టి కృష్ణ, వేల్పుల సురేష్ తదితర గ్రామ నాయకులు , రైతులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల మంజూరుపై రాజకీయ జోక్యం వద్దు..

### - స్థానిక పంచాయతీ కార్యదర్శికు సిపిఎం వినతి

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండలం నారాయణరావుపేట గ్రామపంచాయతీ పరిధిలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి కి ప్రజా సమస్యలు పరిష్కారం కోసం వినతి పత్రం అందజేశారు. అనంతరంసిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కూరం వీరభద్రం మాట్లాడుతూ... నారాయణరావుపేట గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు విషయంలో లోపం జరుగుతుందని, ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో గ్రామసభ ఆమోదం తో అర్హులైన పేదలని గుర్తించి ఇండ్లు మంజూరు చేయాలని ఇందులో ఎటువంటి రాజకీయ జోక్యం ఉండకూడదని కోరారు. అదేవిధంగా గంగవరం, పౌలూరిపేట, కె.నారాయణరావుపేట, గుర్రలబైలు, పి నారాయణరావుపేట గ్రామాలలో అంతర్గత రోడ్లు మంజూరు చేయాలని, మిషన్ భగీరథ పైప్ లైన్లు ప్రతి ఇంటికి వేయించి త్రాగునీరు అందించాలని విన్నవించారు . స్థానిక



గ్రామపంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ.. మీరు చెప్పిన ప్రతి సమస్యను పై అధికారి దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు సరియం ప్రసాద్, శాఖ కార్యదర్శిలు మడివి అర్జున్, కొమరం వీర్రాజు, సరియం సీతారామయ్య, ఉబ్బా రాంబాబు, మాజీ ఉపసర్పంచ్ ఉయక వీరభద్రం, పాయం రామ్మూర్తి, సోందే హర్షవర్ధన్, కల్లూరి కోటేశ్వరరావు,కూరం వెంకన్న బాబు, మాజీ వార్డు మెంబర్ ఉబ్బా వెంకటేష్, సరియం రాజ్ కుమార్, మడకం రాజు, సోందే సుబ్బాయ్య ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు బస్సు ప్రమాదం నుండి బయట పడ్డ సత్తుపల్లి వాసవి పరామర్శించిన తుమ్మల

**సత్తుపల్లి నవంబర్ 1 ప్రభాతవార్త:**

కర్నూలు ఘోర బస్సు ప్రమాదంలో ఎందరో మృత్యువాత గురికాగ అదే బస్సులో తీవ్ర గాయాలతో బయటపడి ఇంటి వద్ద విశ్రాంతితీసుకుంటున్నసత్తుపల్లి వాసి మన్నేపల్లి సత్యనారాయణ నురాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ శనివారంఉదయం పరామర్శించారు. సత్తుపల్లి పట్టణములోనివాసముంటున్న సత్యనారాయణ హైదరాబాదులోని డి ఆర్ డి ఓ ఆఫీసులో ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. ఆఫీసు పని నిమిత్తం హైదరాబాదు నుంచి బెంగళూరు వెళుతున్న బస్సులో సత్యనారాయణ కూడా ప్రయాణించాడు. అదృష్టవశాత్తు సత్యనారాయణ ప్రమాదం నుంచి బయటపడినారు. ప్రమాదంలో గాయాలు



పాలయ్యి చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న డాక్టర్ తుమ్మల యుగంధర్, సత్యనారాయణ ని ఆయన నివాసంలోపరామర్శించారు. డాక్టర్ తుమ్మల యుగంధర్ వెంట విద్యా సంఘం నాయకులు నాయుడు వెంకటేశ్వరరావు ,కాజా శ్రీను తుమ్మల అభిమానులు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## సీనియర్ టిడిపి నేత కర్నాటి రామారావు మృతి

### - నివాళులర్పించిన డా.రామనాథం

**మధిర నవంబర్ 1 ప్రభాతవార్త:** మధిర మండలం కృష్ణాపురం..గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వ్యవస్థపాక సభ్యులు కర్నాటి రామారావు ( 82) శుక్రవారం మృతి చెందారు. ఆయన పార్థివ దేహాన్ని ఆ పార్టీ రాష్ట్ర బాధ్యులు డాక్టర్ వాసవి రామనాథం సందర్శించి నివాళులు కుటుంబ సభ్యులకు సంతాపాన్ని ప్రకటించారు. ఆయన వెంట నాయకులు వాసిరెడ్డి ప్రకాశరావు వట్టికొండ రామ్మోహన్ రావు దేవభక్తుని వెంకట్ తదితరులు ఉన్నారు.



## శుద్ధఏకాదశి సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు..

**ఖమ్మం కల్చరల్ నవంబర్ 1 ప్రభాతవార్త:**





నగరంలోని శివాలయాల్లో కార్తీక శుద్ధ ఏకాదశి సందర్భంగా సోమవారం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. స్థానిక గుంటు మల్లేశ్వరస్వామి దేవస్థానంలో తెల్లవారు జామున 4గంటల నుండి స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. దేవాలయంలోని సుబ్రమణ్యేశ్వరస్వామి పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు జరిపారు. గోపూజ, లక్షి ్మ గణపతి పూజలు నిర్వహించారు. కాల్వోడ్డు సత్యనారాయణ సహిత వీరాంజనేయ స్వామి దేవాలయంలో ఆంజనేయస్వామి వారికి నవకళాభిషేకం భక్తిప్రపత్తులతో నిర్వహించారు. కార్తీక శుద్ద ఏకాదశి సందర్భంగా నగరంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడింది. భక్తి శ్రద్ధలతో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శి శివనామ స్మరణతో ఆలయం కిక్కిరిసింది. భక్తులంతా భోళాశంకరుని నామాన్ని స్మరించారు. రాత్రి మహిళ భక్తులు దీపారాధనలు చేశారు. క్షీ రాబ్ది ద్వాదశి సందర్భంగా గుంటు మల్లేశ్వస్వామి ఆలయంలో మహిళ భక్తులచే గోపూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గుంటుమల్లేశ్వర స్వామి ఆలయ పూజారులు దాములూరి వీరభద్రశర్మ, దాములూరి కృష శర్మలు, రామారావు, సత్యనారాయణ సహిత వీరాంజనేయ స్వామి అర్చకులు ఎస్బి. కృష్ణమాచార వ్యలు, ప్రత్యేక పూజలు జరిపారు. సత్యనారాయణ సహిత వీరాంజనేయ స్వామి చల్లా సత్యనారాయణ, గుండు లక్షీ ్మనారాయణ ఆకుల మల్లికార్జునరావు, ఈ కార్యక్రమంలో ఈవో చుండూరు రామ్ కోటేశ్వరరావు, తోటకూరి వెంకటేశ్వరావు తాళ్లపల్లి శంకర్ ఆత్మకూరి వెంకటరామారావు, పూజారులు దా ములూరి వీరభద్రం, దాములూరి క్రిష్ణశర్మ కాల్వోడ్డు ఆంజనేయ స్వామి చల్లా సత్యనారాయణ, రంగరాజు ఊర్మిళ, అర్చకులు కృష మాచార్యులు, కాశీవిశ్వేశ్వరస్వామి దేవాలయం ఆలయ పూజారులు పార్వతీశం శర్మ, రామాలయం ధర్మాధికారి రామకిషన్రావు, కార్యదర్శి కిషోర్ గుప్తా, అర్చకులు నరహరి కౌశికచార్యులు. దేవాలయ సిబ్బంది దీపక్, ఉపేందర్, కృష్ణ, ద్వారకామాయి షిర్డి సాయి సేవాశ్రమము అధ్యక్షులు కటకం చిన ప అనుమంతరావు, ప్రధాన కార్యదర్శి కొడుమూరు లక్ష ్మణమూర్తి, కోశాధికారి

# పేద విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

**- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్**



**భద్రాచలంక్రైమ్, ప్రభాతవార్త:** ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా భద్రాచలం పట్టణ లో రాష్ట్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు భిక్షాటన చేస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రవీందర్ మాట్లాడుతూ ఎంతోమంది పేద విద్యార్థులు చదువుకుంటున్నటువంటి కాలేజీలలో 8 వేల కోట్లకు పైగా స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులను కాలేజీ యజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన కనీసం విద్యార్థుల సమస్యలపై స్పందించే అవకాశం లేదా? ఇలాంటి పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే చూస్తున్నాం అని వాపోయారు. మా ఫీజులు మాకు చెల్లించండి అని విద్యార్థులు 31వ తారీకు బంద్ నిర్వహించగా విద్యాసంస్థలపై విజిలెన్స్ దాడులు చేస్తామని బెదిరించటం దుర్మార్గపు చర్య అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దు అని కొప్పుల రవీందర్ అన్నారు. తక్షణమే స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేశారు. లేనియెడల ఎమ్మెల్యే ఇళ్లను మంత్రుల ఇళ్లను ముట్టడిస్తామని అలాగే ఐ టి డి ఎ పిఓ కార్యాలయం కలెక్టర్ కార్యాలయం లను ముట్టడి చెయ్యటానికి సిద్ధపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గద్దం చందు వర్ధన్, భరత్, సాయికుమార్, రమ్య, స్వాతి, మేఘన, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నేతల ముందస్తు అరెస్ట్




**భద్రాచలం క్రైమ్, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆపరేషన్ సిందూర్ గురించి అనుచిత వ్యాఖ్యలు, దేశ సైనికుల గురించి విమర్శలు చేసి అవమాన పరచడం జరిగిందనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ ని దగ్ధం చేయాలనీ రాష్ట్ర పార్టీ పిలుపు ఇచ్చారు. తరుణంలో సోమవారం భద్రాచలం పట్టణ నాయకులు ఆర్టీసీ బస్టాండ్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనానికి పాల్పడగా భద్రాచలం పట్టణ పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. అరెస్టు అయిన వారిలో జిల్లా ఉపాధ్యక్షులు పశుమర్తి సతీష్, మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు ములిశెట్టి రామ్ మోహన్ రావు, ఆవులసుబ్బారావు, మండల ఉపాధ్యక్షులు ముత్యాల చంద్ర శేఖర్ లు ఉన్నారు.

# అగ్ని ప్రమాద కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డా.తెల్లం



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండలం పైడిగూడెం గ్రామంలో శుక్రవారం సాయంత్రం కనితి సమ్మయ్య పూరిల్లు షాట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్దమైంది. విషయం తెలుసుకున్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు శనివారం బాధ్యత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి రెడ్ క్రాస్ సొసైటీ నుండి వంట సామాగ్రి, ఎమ్మెల్యే వ్యక్తిగతంగా 50 కేజీలు బియ్యం, రూ. 4వేలు నగదు అందజేశారు. చరవాణి ద్వారా దుమ్ముగూడెం తహసీల్దార్ తో మాట్లాడి విపత్తు జరిగినప్పుడు ప్రభుత్వం నుండి వచ్చే నష్టపరిహారాన్ని అగ్ని ప్రమాద కుటుంబాలకు త్వరగా అందేలా చూడాలని ఆదేశించారు. ఎంపీడీఓతో మాట్లాడి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు భీమవరపు వెంకట్ రెడ్డి, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లంకా శ్రీనివాసరావు (అబ్బులు), మాజీ సర్పంచ్ లు మట్టా శివాజీ, కంగాల వెంకటేష్, నాయకులు మోతుకూరి శ్రీకాంత్, మట్టా శేఖర్, శ్యామల రవి వర్మ, కట్టోజు చంటి, కల్లూరి ఆదినారాయణ, శ్యామల సూరి తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి విజయాన్ని కాంక్షి స్తూ వెంగళరావు నగర్ డివిజన్ ఏజి కాలనీ పోలింగ్ బూత్ నెంబర్ 79 లో బూర్గంపహాడ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్ శనివారం ప్రచారంలో పాల్గొన్నారు. గత రెండు రోజుల నుంచి ఇంటింటి ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ఈ ప్రచారంలో పలువురిని కలిసి బిఆర్ఎస్ పార్టీ కి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ ప్రచారంలో మంచి స్పందన వస్తుందని ఈ ఉప ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక మెజారిటీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రచారంలో భాగంగా పలువురి ఓటర్ల తో ముఖాముఖి మాట్లాడారు .కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజలు విసిగిపోయారని బిఆర్ఎస్ అభ్యర్థి వైపే సానుకూలంగా ఉన్నారని అన్నారు.

# విద్యార్థులకు కంప్యూటర్ జ్ఞానం పెంపొందించేందుకు కృషి చేయాలి

**- ఐటిడిఏ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్**



**భద్రాచలం ప్రభాతవార్త:** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు బోధిస్తున్న పాఠాలతో పాటు కంప్యూటర్ లో పరిజ్ఞానం పెంచుకొని నైపుణ్యాలు పెంపొందించుకునే విధంగా సంబంధిత ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని ఐటీడీఏ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్ అన్నారు. శనివారం ఐటీడీఏ పి ఎమ్ ఆర్ సి భవనంలోని సమావేశ మందిరంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు ప్రాజెక్టు లీడ్ మైండ్స్ స్పార్క్ బృందం కోఆర్డినేటర్ ఉమా మహేష్ మరియు భీమావు సార్థ్యంలో పిజిహెచ్ఎంలకు మైండ్స్ స్పార్క్ ప్రోగ్రాం ఒకరోజు శిక్షణ శిబిరంలో ఖమ్మం డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని విజయలక్ష్మి తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రతి పాఠశాలల్లో ఆన్లైన్ చదువులు ఇంటర్నెట్ ద్వారా బోధించే అవకాశం ఉన్నందున మరియు గిరిజన విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరచడమే లక్ష్యంగా పెట్టుకున్నందున కంప్యూటర్ థింకింగ్ నైపుణ్యాలను పెంపొందించి వారికి కెరియర్ వరంగా మార్గదర్శకత్వం అందించడమే ఈ ప్రాజెక్టు యొక్క ప్రధాన ఉద్దేశం అని అందుకు హెచ్ఎంలు ఇక్కడ శిక్షణ తీసుకున్న ప్రతి అంశం వారెన్నీ ఉపాధ్యాయులు ప్రైమరీ స్కూల్ పిల్లల నుండి కాక మూడో తరగతి నుండి తప్పనిసరిగా పూర్తిస్థాయిలో కంప్యూటర్ థింకింగ్ నైపుణ్యాలు, నాలెడ్జి సబ్జెక్టులకు సంబంధించిన ప్రతి అంశం తెలిసేలా నేర్పించాలని, ప్రతిరోజు చదువుతోపాటు కంప్యూటర్ శిక్షణ అనేది పిల్లలకు తెలియజేయాలని, బోధించే సబ్జెక్ట్ లతో పాటు ఒక గంట కంప్యూటర్కు సంబంధించిన క్లాసులు ప్రతి పిల్లవాడికి నేర్పించాలని, ప్రధానోపాధ్యాయులు సబ్జెక్ట్ టీచర్లు తప్పనిసరిగా ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంఓలు రమేష్, రాములు, జి సి డి ఓ అలివేలు మంగతాయారు, పర్యవేక్షకులు ప్రమీల భాయ్ ఐ సి టి ఇన్స్ట్రక్టర్లు తదితరులు పాల్గొన్నారు.




# రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన దాతలకు కృతజ్ఞతలు

**- భద్రాచలం సీఐ నాగరాజు**



**భద్రాచలం టౌన్ , ప్రభాతవార్త:** పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం అవ్వడం పట్ల భద్రాచలం పట్టణ సీఐ ఎం.నాగరాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సామాజిక సేవాభావం కలిగిన యువకులు, స్వచ్ఛంద సేవా సంఘాలు, న్యాయవాదులు, ఆటో యూనియన్ కార్మికులు రక్తదానంలో పాలుపంచుకున్నారని, అదేవిధంగా చర్ల, దుమ్ముగూడెం నుంచి కూడా పలువురు ఈ రక్తదానంలో పాల్గొన్నారని, మొత్తం 102 మంది రక్తదానం చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు. పోలీస్ స్మారక దినోత్సవం సందర్భంగా రక్తదానం చేయడం ద్వారా రక్తదాతలు తమ సేవాభావాన్ని, సామాజిక బాధ్యతను చాటారని, తమ విజ్ఞప్తికి స్పందించి రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

# బిర్సా ముండ జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించండి

**- టెలి కాన్ఫరెన్స్‌లో గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్**

**భద్రాచలం ప్రభాతవార్త:** పీఎం ధర్తీ అభ భగవాన్ బిర్సా ముండ జయంతిని పురస్కరించుకొని ఈనెల మూడవ తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రతి గిరిజన సంక్షేమ శాఖ ఇన్స్టిట్యూషన్లలో మరియు గ్రామాలలో గిరిజన ప్రజలకు ఉపయోగపడే ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని అలాగే 15వ తారీఖున మంత్రులు, ఎమ్మెల్యేలు, వీఐపీలు, ప్రజలు పాల్గొనేలా జిల్లా స్థాయిలో పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించి విజయవంతం అయ్యేలా ఐటీడీఏ పీవోలు, డిటిడిఓలు కృషి చేయాలని గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ సెక్రెటరీ సర్వేశ్వర్ రెడ్డి మరియు టీసిఆర్ అండ్ టి ఐ జాయింట్ డైరెక్టర్ సముజ్వాల సూచించారు. శనివారం హైదరాబాద్ గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల వారీగా బిర్సా ముండా 151 వ జయంతిని పురస్కరించుకొని చేపట్టవలసిన కార్యక్రమాల గురించి సమీక్షి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, గిరిజన గ్రామాలలో తప్పనిసరిగా విద్యా, వైద్యం మరియు జాబ్ మేళా, ఎస్ ఎస్ జి గ్రూపు మహిళలు, అంగనవాడి సెంటర్స్ మహిళల న్యూట్రిషన్ కార్యక్రమాలు అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు గిరిజనులకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ప్రతి ట్రైబల్ ఇన్స్టిట్యూషన్లో ప్లాంటేషన్లు ఏర్పాటు చేయాలని, పిఎం జన్మన్, దర్తి ఆబా, ఆది కర్మయోగి అభియాన్ కి సంబంధించిన అధికారులు సిబ్బంది సహకారము తీసుకొని కార్యక్రమాలు విజయవంతం అయ్యేలా చూడాలని అన్నారు. ప్రతిరోజు ఉదయం పూట చేసిన కార్యక్రమాలు అన్నిటిని మధ్యాహ్నం పూట ఫోటో మరియు వీడియో గ్రాఫింగ్ చేసి డాక్యుమెంటేషన్ ద్వారా మినిస్టర్ ఆఫ్ ట్రైబల్ ఎఫైర్స్ పోర్టల్లో పొందుపరచాలని అన్నారు. గిరిజన గ్రామాలలో ప్రజలకు ఇంకేమైనా ఉపయోగపడే పనులు ఉంటే గుర్తించాలని, ప్రతి ఇన్స్టిట్యూషన్లో విద్యార్థుల చేత వ్యాసరచన పోటీలు, నాటికలు, కల్చరల్ పోటీలు, క్రీడలు వంటి పోటీలు నిర్వహించి ప్రోత్సాహక బహుమతులు అందించాలని అన్నారు. ప్రతిరోజు నిర్వహించే ఈ కార్యక్రమాలు ఎక్కువ శాతం భారతదేశం మొత్తం ప్రచారం అయ్యేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ ఆదేశాల మేరకు గత సంవత్సరం పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టామని, ఈ సంవత్సరం కూడా తమరి సూచనలు మేరకు ఆర్సిఓ డిడి ట్రైబల్ వెల్ఫేర్ సహకారంతో ప్రతి ఇన్స్టిట్యూషన్లో పిల్లలకు వివిధ పోటీలు నిర్వహిస్తామని, ఆది కర్మయోగి అభియాన్ పథకంలో భాగంగా కొన్ని మండలాలకు నోడల్ ఆఫీసర్లు, గ్రామాలలో డి ఎం టి లు, సాతీ, సహయోగులు నియమించడం జరిగిందని వారి ద్వారా ఈ యొక్క కార్యక్రమాలు నిర్వహించి విజయవంతమయ్యేలా చేస్తామని సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అడిషనల్ డైరెక్టర్, జాయింట్ డైరెక్టర్లకు తెలిపారు.

## ఉత్సాహంగా స్మార్ట్ కిడ్జ్ వన సమారాధన

### - చిన్నారుల నృత్యాలతో హోరెత్తిన వన ప్రాంగణం

### - ఆకట్టుకున్న మ్యాజిక్ షో






ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 1, ప్రభాతవార్త : ఉరకలేసే ఉత్సాహంతో స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు చెరుకూరి మామిడి తోటలో శనివారం నిర్వహించిన కార్తీక మాస వన సమారాధన అందరిలో ఉల్లాసాన్ని నింపింది. నృత్యాలతో వన ప్రాంగణం హోరెత్తింది. సంతోషంగా చిన్నారులు నిర్వహించిన పలు రకాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మ్యాజిక్ కళాకారులు నిర్వహించిన మ్యాజిక్ ప్రదర్శన అందరిలో సంభ్రమాశ్చర్యాలను నింపింది. తమ కళ్ళముందే పలు రకాల వస్తువులు మాయమై కొత్త వస్తువులు దర్శనం ఇవ్వడం విద్యార్థులను మరింతగా అబ్బురపరిచింది. ఈ సందర్భంగా వన ప్రాంగణ వేదికపై పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ.. వనాలు మనం జీవించడానికి ప్రాణవాయువును అందిస్తున్నాయని అందుకే చెట్లను దేవతలుగా భావించి పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వన సమారాధనతో విద్యార్థులలో స్నేహబంధం, సహకారం, ఇతరుల పట్ల సంఘీభావం, ఆటపాటల విన్యాసాలు ప్రతి ఒక్కరికి పొంగే ఉత్సాహాన్ని అందిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## మొంత తుఫాన్ ప్రాంతాల్లో వైద్య సేవలు





ఖమ్మం వైద్య విభాగం, నవంబర్ 1(ప్రభాతవార్త): ఖమ్మం పట్టణంలోని మొంత తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో విష జ్వరాలు ప్రభలకుండా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఇంచార్జీ డి.ఎం.హెచ్.ఓ. డా.చందునాయక్ యూ.పి.హెచ్.సి.లు వెంకటేశ్వరనగర్ టీం డాక్టర్, హెల్త్ సూపర్వైజర్లు, ఏ.ఎన్.ఎం.లు, ఆశ కార్యకర్తలు బొక్కలగడ్డ 47 వ డివిజన్ శివాలయం రోడ్, ఎల్లమ్మతల్లి కట్ట, మజీద్ గల్లీ, శ్రీనివాసనగర్ టీం హెచ్.ఈ.వో. గోపాలకృష్ణ,హెల్త్ సూపర్వైజర్ భారతీ దేవి, సీ.వో. బాబు , ఏ.ఎన్.ఎం.లు సరోజ, శైలజ, అనూష , ఆశ కార్యకర్తలు 35 వ డివిజన్ లోని మోతీనగర్, స్మశానవాటిక, ఏరియాలలో ఇంటింటి ఫీవర్ సర్వే చేపట్టారు. జ్వరంతో వున్నవారిని గుర్తించి మందులు ఇచ్చి తీసుకోవాల్సిన ఆహారం, జాగ్రత్తలు సూచించారు. అవసరమైనవరికి ఓ.ఆర్.ఎస్. ద్రావణం పాకెట్లను అందిస్తున్నారు.త్రాగునీరు కలుషితం కాకుండా కాపాడుకోవాలని,ప్రతిసారి కాచి చల్లార్చిన నీటినే తాగాలని, వేడి వేడి ఆహారపదార్థాలు భుజించాలని, ఈగలు, దోమలు ప్రబలకుండా చూసుకోవాలని, వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, తలనొప్పి, వికారం, వాంతులు, వీరేచనలు, జ్వరం, వొళ్లనొప్పులు ఉన్నటలయితే అశ్రద్ద చేయకుండా ఆరోగ్య కేంద్రానికి రావాలని, డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో వున్నామని ప్రజలకు తెలియజేస్తున్నారు.అర్బన్ మలేరియా టీం 16 వ డివిజన్ దంసలాపురం కాలనీ, 47 వ డివిజన్ బొక్కలగడ్డ లోని మంచికంటి నగర్, పద్మావతినగర్, బీరప్పాగుడి సెంటర్, 35 వ డివిజన్ మోతీనగర్, స్మశాన వాటిక మొదలైన ఏరియాలలో హెల్త్ ఇన్స్పెక్టర్ , హెల్త్ సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, హెల్త్ అసిస్టెంట్లు నీరు నిల్వ వున్నచోట, మురికి కాల్వలలో టీమోపాస్ పిచికారి చేస్తూ, ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరును తొలగించే ( డీ వాటరింగ్ ) ప్రక్రియలు చేపట్టారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో వైద్య ఆరోగ్యశాఖ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు నివారణ చర్యలు చేపడుతున్నారు.మధిర పట్టణంలోని తుఫాను ప్రభావిత ప్రాంతాలైన ముస్లిం కాలనీ, హనుమాన్ కాలనీ, ఎన్.జి.వోస్. కాలనీలలో పి.పి. యూనిట్ టీం మెడికల్ ఆఫీసర్, ఏ.ఎన్.ఎం.లు , ఇంటింటి ఫివర్ సర్వే నిర్వహిస్తున్న మందులు, ఓ.ఆర్.ఎస్. పాకెట్లను అందిస్తున్నారు. వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నారు.

## రేవంత్ వ్యాఖ్యలపై ఖమ్మంలో బీజేపీ ఆగ్రహం

### - దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిజెపి శ్రేణులు



**ఖమ్మం, నవంబర్ 01, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఖమ్మంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) శ్రేణులు శనివారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి చేసిన పాకిస్తాన్ అనుకూల వ్యాఖ్యలు దేశద్రోహమేనని బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మండిపడ్డారు.ఖమ్మం నగరంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ వద్ద బీజేపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున గుమిగూడి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలియజేశారు. భారత సైన్యాన్ని విమర్శిస్తూ మాట్లాడిన ముఖ్యమంత్రి వైఖరిని ఖండిస్తూ, అనంతరం ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. దేశద్రోహ వ్యాఖ్యలను ఖండించాలని, రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని బీజేపీ కార్యకర్తలు నినదించారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచే ఆయన వైఖరి దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉందని ఆరోపించారు. భారత సైన్యం దేశ గౌరవం కోసం రాత్రింబగళ్లు కాపలా కాస్తుంటే, ముఖ్యమంత్రి మాత్రం పాకిస్తాన్ పక్షాన మాట్లాడడం చాలా సిగ్గుచేటు అని అన్నారు. ఇది కేవలం రాజకీయ తప్పు కాదు, దేశద్రోహానికి సమానం అని ఆయన స్పష్టం చేశారు. భారత సైన్యం ప్రపంచం గర్వపడేలా ఆపరేషన్ సింధూర్‌ను విజయవంతం చేసిందని, ఆ విజయం రేవంత్ రెడ్డి వంటి నాయకులకు అసహనంగా మారిందని కోటేశ్వరరావు అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నల్లగట్టు ప్రవీణ్, జిల్లా మీడియా కన్వీనర్ డా.. నెల్లూరి బెనర్జీ ఉపాధ్యక్షులు వీరెల్లి రాజేష, నగరికంటి వీరభద్రం, రవి రాథోడ్, మందడపు సుబ్బారావు, మంద సరస్వతి, రజిని రెడ్డి, పమ్మి అనిత, కొణతం లక్ష్మీ మ్నారాయణ, రవి గౌడ్, బోయినపల్లి చంద్రశేఖర్, పీవీ చంద్రశేఖర్, మాధవ్, వీరభద్ర ప్రసాద్, ఐటీ సెల్ కందుల శ్రీకృష్ణ, ఆఫీస్ సెక్రెటరీ రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్య రంగంలో త్రివేణి ముందడుగు




**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 1, ప్రభాతవార్త:** విద్య రంగంలో త్రివేణి విద్యా సంస్థల ప్రస్థానం మరో ముందడుగు వేసిందని త్రివేణి పాఠశాల ప్రిన్సిపల్ పి రాజేంద్రప్రసాద్ అన్నారు. విద్యాసంస్థల డైరెక్టర్ వీరేంద్ర చౌదరి జన్మదిన వేడుకల సందర్భంగా పాఠశాలలో ఈ వేణుకులను ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థ రెండు దశాబ్దాలుగా ఖమ్మం నగరంలో త్రివేణి పాఠశాల ద్వారా విద్యారంగంలో చేస్తున్న విశేషమైన కృషి ఎంతో అమోఘమని అన్నారు. త్రివేణి పాఠశాల విద్యార్థులు సమాజంలో వివిధ రంగాలలో అత్యున్నతమైన స్థానాల్లో వారి సేవలు అందిస్తున్నారని విద్య వైద్యం ఇంజనీరింగ్ ఇలా అనేక రంగాల్లో త్రివేణి పూర్వ విద్యార్థులు సేవలను అందిస్తున్నారని అన్నారు. దీనికంతటికి వీరేంద్ర చౌదరి కృషి కారణమని వారు సంపూర్ణ ఆయురారోగ్యాలతో పాఠశాలను పాఠశాలలోని సిబ్బందిని మార్గదర్శనం చేస్తూ ముందుకు నడపాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు , పాఠశాల సిఆర్‌ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అన్ని దానల కన్నా అన్నదానం మిన్న

### - కోయిల బుచ్చయ్య చౌదరి

ఖమ్మం అర్బన్, నవంబర్ 1(ప్రభాతవార్త):



అన్ని దానాల కన్నా అన్నదాన మిన్న అని కోయిల బుచ్చయ్య చౌదరి అన్నారు. శనివారం 4వ డివిజన్ లో కలిసి ఉన్న శ్రీ స్వయంభు అభయ వెంకటేష్ స్వామి దేవస్థానంలో నిత్య అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గత నెల 8 నుండి నవంబర్ 17 వరకు అయ్యప్ప మాల ధరించిన స్వాములకు నిత్యం ఏర్పాటు చేశారు. కాగా శనివారం కోయిల బుచ్చయ్య చౌదరి విజయలక్ష్మి ్మ దంపతులు అన్నదానానికి 50,000 విరాళం అందించి అయ్యప్ప స్వాములకు స్వయంగా వడ్డించి వారి భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ.. కార్తీక మాసంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం మనసుకు సంతృప్తి కలిగిందని అన్నారు. అదేవిధంగా ఆలయ కమిటీ సభ్యులు ఇంత గొప్ప కార్యక్రమాన్ని చేయడం గొప్ప విషయం అని కొనియారు. గతంలో ఈ దంపతులు ఆలయం ముందు ఉన్న ద్వజస్తంభానికి రూ.15 లక్షలు విరాళం అందించే విషయం విదితమే.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కోయిల బుచ్చయ్య చౌదరి దంపతులకు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రం దాటిన అన్నం సేవలు

ఖమ్మం అర్బన్, నవంబర్ 1(ప్రభాతవార్త):




అన్న ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అన్నం శ్రీనివాసరావు సేవలు రాష్ట్రాలు దాటాయి. గత ఆరు సంవత్సరాల క్రితం గుర్తుతెలియని 60 సంవత్సరాల వృద్ధుడు మతిస్థిమితం కోల్పయి ఖమ్మంలో తిరుగుతుండగా ప్రజల సమాచారం మేరకు పోలీసు వారు అన్నం ఫౌండేషన్ లో చేర్చగా అన్నం అన్ని తనై సేవలు అందించారు.ఇటీవల కోలుకున్న ఆ వ్యక్తి తనది మహారాష్ట్ర నాగపూర్ జిల్లా కటోలు గ్రామానికి చెందిన రాజేంద్ర సూర్యవంశం నా భార్య పేరు వందన కుమారుడు మ గేష్ అని చెప్పగా పెట్రోల్ పోలీసుల ద్వారా ఆచూకీ కనుగొని పేదవారైనందున మహారాష్ట్ర నుండి ఖమ్మం రాలేక ఖమ్మం నుండి అన్నం ఫౌండేషన్ ఖమ్మం నుండి రైలు ద్వారా నాగపూర్ వెళ్లి అక్కడి నుండి కటోలు గ్రామానికి తీసుకెళ్లి కటోలు పోలీసుల సమక్షంలో కుటుంబ సభ్యులైన భార్య వందనకు కుమారుడు మహేష్ కు అప్పచెప్పిన అన్నం పౌండేషన్ ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఆరు సంవత్సరాల తర్వాత నా భర్తని అప్ప జెప్పినారు అని కుమారుడికి తగిన అప్పగిస్తున్నారని అన్నం ఫౌండేషన్ అక్కడి పోలీసు వారు కుటుంబ సభ్యులు ప్రజలు ప్రజాప్రతినిధులు అన్నం ఫౌండేషన్ సేవలను అభినందించినారు ఇతను తప్పిపోయినాడు అని పోలీస్ స్టేషన్లో పిటిషన్ కూడా మిస్సింగ్ కంప్లైంట్ ఇచ్చి ఉన్నారు ఈ కార్యక్రమంలో పందెం ఫౌండేషన్ చైర్మన్ అంగం శ్రీనివాసరావుతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.




# పంట కోత ప్రయోగాలు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 01ః





మణుగూరు మడలం మల్లారం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శనివారం కోత ప్రయోగాలు నిర్వహించారు. అనంతరం మండల వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ ఈ పటంట కోత ప్రయోగాల వలన గ్రామం, మండలం, దేశ సరాసరి దిగుబడిని లెక్కించవచ్చున్నారు. దేశ జీడీపీని కూడా అంచనా వేయవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ విజయలక్ష్మీ పండిట్, సూపరివైజింగ్ అధికారులు యాకూబ్ పాషా, భాస్కర్, ఏఎస్‌వో రాజేష్, రైతులు కారం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

## -ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మాదాసు అఖిల్

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 01ః



తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ ఫీజు రియింబర్స్‌మెంట్ స్కాలర్ షిప్స్ వెంటనే విడుదల చేయాలని, ఫీజు బకాయిలకు సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మాదాసు అఖిల్ అన్నారు. ఆయన శనివారం మణుగూరులో రాష్ట్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిచిన భిక్షాటన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం రాష్ట్రంలో పెండింగ్ ఫీజు రియింబర్స్‌మెంట్ స్కాలర్ షిప్స్ ఇవ్వకపోవడంతో విద్యార్థులు అనేక రకాల ఇబ్బందులు పడుతన్నారన్నారు. ఇప్పటికైనా కళాశాలల యాజమాన్యాలు ఫీజు బకాయిలకు సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో సారిక తేజహర్ష, శివ తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో సీఎం దిస్టి బొమ్మ దగ్ధం

## -బీజేపీ నాయకులు అరెస్టు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 01ః



ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ మణుగూరు పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో నాయకులు సీఎం దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. దీంతో మణుగూరు సీఐ పాటి నాగబాబు ఆధ్వర్యంలో ఎస్సై శ్రావణ్ కుమార్ తన సిబ్బందితో కలిసి బీజేపీ నాయకులను అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన ఆహారం పెట్టాలి

## - మణుగూరులో ప్రభుత్వ ప్రైమరీ మోడల్ స్కూల్ సందర్శించిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 01ః





ప్రతి రోజు విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన ఆహారం పెట్టాలని, ప్రత్యేకంగా విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్దపెట్టాని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు మండలం లంకమల్లారం గ్రామంలో ప్రభుత్వ ప్రైమరీ మోడల్ స్కూల్‌ను, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. తొలుత విద్యార్థులకు అందజేసే ఆహార పదార్థాలను పరిశీలించి మోనూ ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల విద్యా నైపుణ్యాన్ని అభ్యాస సామార్థ్యలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, శివాలయం ఛైర్మన్ కూచిపూడి బాబు పాల్గొన్నారు.

# బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే డా.తెల్లం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండలం గౌరారం గ్రామంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే సందర్శించి 9వ, 10 వ తరగతి స్టూడెంట్స్ తో , ఉపాధ్యాయులు విద్యాబోధన, హాస్టల్లో డైలీ మెనూ గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉన్నతమైన ప్రభుత్వ ఉద్యోగులు సంపాదించి, విద్య బోధన చెప్పిన గురువులకు, తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. ఆశ్రమ పాఠశాలకు చుట్టూ నూతన ప్రహరీ గోడ



నిర్మించాలని హెచ్ఎం ఎమ్మెల్యేను కోరగా, ఏఈతో ప్రహరీ గోడకు అయ్యే ఖర్చు ఎస్టిమేషన్ వేయించి, నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ నాయకులు భీమవరపు వెంకటరెడ్డి, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లంకా అబ్బులు, మాజీ సర్పంచ్ మట్టా శివాజీ, నాయకులు మట్టా శేఖర్, మోతుకూరి శ్రీకాంత్, కట్టోజు చంటి, శ్యామల రవి వర్మ, కల్లూరి ఆదినారాయణ, శ్యామల

# ఎంపీడీఓను కలిసిన ఆదివాసీ నాయకులు

పినపాక, ప్రభాతవార్త, నవంబర్ 1:



మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంకీర్త్ ను ఆదివాసీ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపీడీవో సంకీర్త్ కు పుష్పగుచుం అందజేసి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన పినపాక మండలన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరుతూ ఆదివాసీ నాయకులు ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. మండల అభివృద్ధిలో భాగంగా అధికారుల కృషికి ఆదివాసి సంఘం తరఫున పూర్తి సహకారం ఉంటుందని వారు తెలిపారు. కార్యక్రమంలో జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘంజిల్లా అధ్యక్షులుగొగ్గల ఆర్కే దొర, మండల అధ్యక్షులు కొమరం శ్రీను, కమిటీ సభ్యులు కొమరం నాగేశ్వరరావు, ఈసం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో... ఆపన్నహస్తమై..

అశ్వాపురం, ప్రభాతవార్త, నవంబర్ 1:



అశ్వాపురం మండలం నెల్లిపాక గ్రామానికి చెందిన జర్నలిస్ట్ రాధాకృష్ణ మాతృమూర్తి ఇటీవల అనారోగ్యం తో చనిపోగా శోకతప్తంలో ఉన్న స్నేహితుని కుటుంబానికి ఆపన్నహస్తం అందించేందుకు 20002001 సంవత్సర బ్యాచ్ స్నేహితులు ఆపన్నహస్తం గా దశదిన కర్మల నిమిత్తం క్వింటా బియ్యం వితరణ గా అందించారు. కార్యక్రమం లో బ్యాచ్ క్లాస్ మెట్స్ పసుల లింగయ్య, గూడూరు శ్రీనివాసరెడ్డి, గాడుదుల లింగమల్లు, సోలిపురం సైదిరెడ్డి, గొడుగు సురేష్, గుంజాల శంకర్, గొడ్ల నాగేశ్వర రావు, తులసి అశోక్, సోడే రమేష్ , చెన్నంచెట్టి రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# సెమీ స్కీల్డ్ కార్మికులుగా గుర్తించాలి

## -సింగరేణి జీఎం(సివిల్)కు ఐఎఫ్‌టీయూ వినతి

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 01ః



సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు సంబంధించిన పెనాల్టీపై స్పష్టత ఇవ్వాలని, బెల్ట్ క్లీనింగ్, మక్ రిమూవల్ కాంట్రాక్టు కార్మికులను సెమీ స్కిల్డ్ వర్కర్లుగా గురించాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు ఎస్డీ నాసర్ పాషా ఆధ్వర్యంలో శనివారం కొత్తగూడెంలో సింగరేణి జీఎం(సివిల్) డి. వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.

# అమరవీరుల త్యాగాలు వృధా కావు

**- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ**

టేకులపల్లి, నవంబర్ 1, ప్రభాతవార్త:

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ టేకులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల వర్ధంతి టేకులపల్లి సెంటర్ లో కాచనపల్లి అమరవీరుల స్థూపం వద్ద కల్తీ వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించరు.ముందుగా అమరవీరుల స్థూపం పై ఎర్ర జెండాను ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భుక్య హర్జ ఎగరవేయాగా అనంతరం అమరవీరుల వర్ధంతి సభను ఉద్దేశించి ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్,ఎ ఐ కె యం ఎస్ జిల్లా నాయకులు ఎట్టి నరసింహారావు, గూగులోతు రామచందర్, మాట్లాడుతూ భూమి భుక్తి పేద ప్రజల విముక్తి కోసం పోరాడి అమరులైన అమరవీరులు అజేయులు వారి త్యాగం వృధా కాదని వారు అన్నారు.దోపిడీ పాలకవర్గాలు పేద ప్రజల కోసం పోరాడుతున్న నాయకులను బూటకపు ఎన్కౌంటర్ లో హతమార్చినంత మాత్రాన విప్లవ అంతం కాదని దేశంలో దోపిడీ ఉన్నంతవరకు ప్రజా పోరాటాలు వర్ధిల్లుతాయని వారు అన్నారు. ప్రజా పోరాటాలను పాలకులు అనిచి వేయాలని కుట్ర చేసినప్పుడు ప్రజలు సాయుధ తిరుగుబాటు దారి ఎంచుకోక తప్పదని వారు అన్నారు.వేలాది వీరులను ప్రభుత్వాలు బూటకపు ఎన్కౌంటర్లో హత్య చేసినంత మాత్రాన విప్లవోద్యమం పురోగమించటం తథ్యం అన్నారు.నేడు బిజెపి మతత్వ ప్రభుత్వం ప్రజాస్వామ్యకు హక్కులను ప్రశ్నించే గొంతుకను పోరాడే ఉద్యమాలను ఉక్కుపాదంతో ఆనిషి వేస్తుందని కావున పేద ప్రజలు ఆశయ లక్ష్యం కోసం ఒకే వేదిక మీదికి



రావలసిన అవసరం నేటి పరిస్థితులు తెలియజేస్తున్నాయని వారు అన్నారు.టేకులపల్లి మండలానికి చెందిన నంబూరు సీతారామారావు,సుశేనా, చింత లక్ష్మి,పరశురాములు, కోటనలను ప్రభుత్వం కాల్చి చంపివేసి ఎన్కౌంటర్ కథ అల్లారనీ అన్నారు.అదే విధంగా అనారోగ్యంతో కాంపాటి చంద్రం,జోగా పోతయ్య, రాయల వాసు, తోటకూరి వెంకటేశ్వర్లు అమరులయ్యారని గోదావరి లోయలో ఉద్యమంలో దొరన్న, ఎల్లన్న, బాటన్న, లింగన్న, పగడాల వెంకన్న,ముస్మి అమరవీరులు ఇంకా ఎంతోమంది తమ అమృత్వాన్ని పేదల రాజ్యం కోసం ప్రాణాలు ఇచ్చారని వారు అన్నారు. అమరవీరుల ఆశయ సాధన కోసం మనమందరం కంకణ బద్ధులమై ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని అలా ఉద్యమించినప్పుడే వారికి అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏట్టి నరసింహారావు,కల్తీ వెంకటేశ్వర్లు,భూక్య నర్సింగ్, ధరావత్ వెంకన్న,గుగులోతు రామచంద్,బానోతు వెంకట్రాం, రామ, లింబ,భూక్య వీరు, లక్ష్మణ్, సామ్య,అనంతుల శంకరయ్య, పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్,నాయకులు తోటకూరి సతీష్,చంద్ర,చారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రిచ్ మాక్స్ ఫీన్వేస్ట్ 5వ వార్షికోత్సవ వేడుకలు

ఇల్లందు టౌన్, నవంబర్ 1, ప్రభాతవార్త:

రిచ్ మాక్స్ ఫీన్వేస్ట్ 5వ వార్షికోత్సవ వేడుకలను శనివారం ఇల్లందులోని ఆ శాఖ బ్రాంచ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బ్రాంచ్ మేనేజర్ సురేందర్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ లు కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దిండిగల రాజేందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రిచ్ మాక్స్ ఫీన్వేస్ట్ కు సహకరించాలని, వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ సురేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంతో పాటు పాన్ ఇండియా వ్యాప్తంగా రిచ్ మ్యాక్స్ ఫీన్వేస్ట్ వార్షికోత్సవం జరుపుకోవడం సంతోషకరమన్నారు. రిచ్ మాక్స్ ఫీన్వేస్ట్ పలు రకాల సేవలను కొనసాగించడం జరుగుతుందని, గోల్డ్, మార్టిగేజ్, పర్సనల్, బిజినెస్ లోన్ లను తక్కువ వడ్డీకే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సెక్యూరిటీ బాండ్స్ పై అత్యధికంగా 12 శాతం వడ్డీ ఇవ్వనున్నట్లు, అదేవిధంగా లేబర్ ను దృష్టిలో పెట్టుకొని మధ్య తరగతి, పేదలతో పాటు మిగిలిన వర్గాల వారికి హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్ సదుపాయం కూడా ఉంటుందని పేర్కొన్నారు. రూ. 500 నుంచి ఇన్సూరెన్స్ ప్రారంభం అవుతుందని, డైలీ లేబర్ కు ఏమైనా అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చేరితే జనరల్ వార్డుకు రోజుకు రూ. 1000, ఏసీలో అయితే రోజుకు రూ.



2000 అందించడం జరుగుతుందన్నారు. రిచ్ మాక్స్ ఫిన్వేస్ట్ సంస్థలో ట్రావెల్స్ సదుపాయం ఉంటుందని, దాని బ్రాంచ్ ను దుబాయ్ లో ప్రారంభించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా మార్కెటింగ్ కన్సల్టెన్సీ సదుపాయం కూడా ఉందని, రిచ్ మాక్స్ జువెలరీస్ ను కేరళ, తమిళనాడులో ప్రారంభించినట్లు తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా తమ సంస్థకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న కస్టమర్లు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ పవన్, సిబ్బంది శ్రావణ్ కుమార్, శ్రావణి, టీబీజీకేఎస్ సెంట్రల్ నాయకుడు ఎస్. రంగనాథ్, మాజీ సర్పంచ్ వల్లాల మంగమ్మ, బిఆర్ఎస్ నాయకులు జాఫర్ హుస్సేన్, ఎంటెక్ మహేందర్, అబ్దుల్ నభి, గడ్డి శ్రీనివాస్, పాలడుగు రాజశేఖర్, ఉపేందర్, మునిగంటి శివ, ప్రజలు పాల్గొన్నారు.

# అటవీ హక్కుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

**- సాగులో ఉన్న పేదలందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలి**

**- మొంథా తుపాను వల్ల పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి**

**- మచ్చ వెంకటేశ్వర్లు సిపిఎం జిల్లా కార్యదర్శి**

గుండాల, నవంబర్ 1 ప్రభాతవార్త :

అటవీ హక్కుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి సాగులో ఉన్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం జరిగిన మండల జనరల్ బాడీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ సిపిఎం పార్టీ అనేక సంవత్సరాల పోరాటాల ఫలితంగా అటవీ హక్కుల చట్టం సాధించుకున్నామన్నారు. కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అటవీ హక్కుల చట్టాన్ని సంపూర్ణంగా అమలు చేయడం లేదని విమర్శించారు. ప్రతి కుటుంబానికి పది ఎకరాల భూమికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, అనేక మంది సాగుదారులకు హక్కులు రాలేదని అన్నారు. గిరిజనులకు రెండు, మూడు చోట్ల సాగు భూమి ఉంటే ఒకచోట మాత్రమే సర్వే చేసి హక్కు పత్రాలు ఇచ్చారని, మిగిలిన భూమికి పట్టాలు ఇవ్వలేదన్నారు. అదే విధంగా సాగులో ఉన్న గిరిజనేతరులకు అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేసి హక్కు పత్రాలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మొంథా తుపాను బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి సిపిఎం డిమాండ్..మొంథా తుపాను వల్ల మండలంలో మొక్కజొన్న,వరి,పత్తి , మిర్చి పంటలు నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.సాయనపల్లి గ్రామంలో తోలెం మల్లయ్య కి చెందిన తుపాను వల్ల నష్టపోయిన పంటలను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం.డి జలాల్,తోలెం గోపి,వజ్జ సురేష్, దుర్గం సమ్మయ్య,జనగం వీరాస్వామి,మండల నాయకులు మాజీ సర్పంచ్ దుగ్గి రామ్మూర్తి,గడ్డం క్రిష్ణ, రాజేష్, శేఖర్, రామస్వామి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రింగ్ మేస్త్రీల శిక్షణ కార్యక్రమం ముగింపు

ఇల్లందు రూరల్, నవంబర్ 1 ప్రభాతవార్త :

సెంట్రింగ్ మేస్త్రీల శిక్షణ కార్యక్రమం ముగిసింది. శనివారం మండల పరిధిలోని సుదిమల్ల గ్రామపంచాయతీలోని వైటీసీ శిక్షణ కేంద్రం నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్రక్షన్ ఆధ్వర్యంలో గత 6 రోజులుగా సెంట్రింగ్ మేస్త్రీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్, డి ఆర్ డి ఎ పి డి విద్యాచందన మాట్లాడుతూ సెంట్రింగ్ మేస్త్రీలు సురక్షితంగా విధులు నిర్వహించుకోవాలన్నారు. నిరంతరం అప్రమత్తంగా ఉంటూ రక్షణను ప్రథమ కర్తవ్యం గా భావించాలన్నారు. అనంతరం శిక్షణలో పాల్గొన్న 60 మంది మేస్త్రీలకు సేఫ్టీ క్యాంపులు,



సర్టిఫికెట్లు, టీ షర్టులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ధన్ సింగ్, సేర్ఫ్ శాఖ అధికారులు, ఎన్ ఎ సి సమస్త సభ్యులు తదితరులు




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# అరుణ పథకాన్ని సమర పతాకంగా నిలబెట్టిన అమరవీరులు

**- సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు చంద్ర అరుణ**

ఇల్లందు, నవంబర్,1 ప్రభాతవార్త :



పార్టీ అరుణ పతాకాన్ని సమర పతాకంగా నిలబెట్టిన పేద ప్రజల కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి అమరులైన అమరుల త్యాగాలు మరువలేనివని సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చంద్ర అరుణ అన్నారు. శనివారం సిపిఐ ఎమ్మెల్ మాస్ లైన్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్కరణ సభ సందర్భంగా ఎల్లన్న, రాయల చంద్రశేఖర్, గండి యాదన్న, బోర్ర వీరస్వామి, పగడాల వెంకన్న స్థూపాల వద్ద జెండా ఆవిష్కరించి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్గ పీడిన, దోపిడి, కుల వ్యవస్థ, మతాలు, మూఢనమ్మకాలు, సాంఘిక, రాజకీయ అసమానతలు, ఆర్థిక అంతరాలు సమసిపోయి సమ సమాజ స్థాపన కోసం అమరవీరులు పోరాడి ప్రాణాలను అర్పించారన్నారు. ఎందరినో ఉద్యమ శీలురుగా తీర్చిదిద్ది ఎందరో కార్యకర్తలను ఉద్యమకారులుగా, రాజకీయ వేత్తలుగా తీర్చిదిద్ది ముందుకు నడిపించారన్నారు. నిర్బంధాలు, కుట్రలు, కేసులు, భూస్వామి పెట్టుబడిదారీ వర్గాల దాడులను సమర్ధవంతంగా ఎదుర్కొంటూ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారన్నారు. అమరవీరులను స్మరించుకుంటూ వారు ప్రజల కోసం పోరాడిన ఘట్టాలను గుర్తుకు తెచ్చుకుంటూ జోహార్లు అర్పించడం అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయిని రాజు, పాయం వెంకన్న, షేక్ యాకుబ్ షావలి, బోస్, కిరణ్, వెంకటేశ్వర్లు, మల్లేష్, శేషయ్య, గురునాథం, వీరన్న రఘు, సీతారములు, శ్యామ్, కృష్ణ ,వెంకటేశ్వర్లు ,మహేష్, రాజు ,సంపత్ ,నరేష్ ,వెంకన్న చందర్ తదితరులు పాల్గొన్నారు.

**దోపిడీ ఉన్నంతవరకు ప్రజా పోరాటాలు వర్ధిల్లుతాయి : సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు**

దోపిడీ ఉన్నంతవరకు ప్రజా పోరాటాలు వర్ధిల్లుతాయని సిపిఐ ఎంఎల్ న్యూడే మైక్రసీ డివిజన్ కార్యదర్శి తుపాకులు నాగేశ్వరావు అన్నారు. శనివారం సిపిఐ ఎంఎల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల వర్ధంతి సభలో నిర్వహించారు. దండు మైసయ్య, పగడాల వెంకన్న, బొర్రా వీరస్వామి, సాదినేని లక్ష్మయ్య స్మారక స్తూపాల వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి, భుక్తి ,పేద ప్రజల విముక్తి కోసం పోరాడి అమరులైన అమరవీరులు అజయ్ లు అన్నారు. అమరవీరుల త్యాగాలు వృధా కావన్నారు. ప్రజల కోసం పోరాడుతున్న వారిని బూటకపు ఎన్కౌంటర్ పేరుతో హతమార్చడం వలన విప్లవం అంతం కాదన్నారు. పోరాటాలను అణిచివేయాలని పాలకులు ధోరణిని ప్రదర్శించినప్పుడు సాయుధ తిరుగుబాటు తప్పదన్నారు. పెద ప్రజల రాజ్యమే లక్ష్యంగా విప్లవకారులు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు డి మోహన్ రావు, ఎండి రాసుద్దిన్, సదయ్య, వెంకన్న, అంజయ్య, మహేందర్, నూనె శ్వరరావు, నరసింహారావు, చారి, లాలు, లింగం, వీరయ్య ,వెంకయ్య, రమేష్



## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

అశ్వారావుపేట అర్బన్, నవంబర్ 1 (ప్రభాతవార్త):



మామిడి చెట్టుకు ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారంఅశ్వారావుపేట పట్టణ పరిధిలో చోటు చేసుకుంది. ఆంధ్రాలోని జీలుగుమిల్లిమండలం దర్భగూడెంకు చెందిన అన్నమునేని శ్రీను (46) అనే వ్యక్తిఅశ్వారావుపేట పట్టణంలో ఓ కూరగాయల దుకాణంలో పనిచేస్తున్నాడు. కాగా శనివారంఉదయం పట్టణ సమీపంలోని పేటమాలపల్లి ప్రాంతంలో ఓ మామిడి తోటలో ఉరివేసుకొనిమరణించి కనిపించారు. స్థానికుల సమాచారం మేరకు సంఘటనా స్థలానికి పోలీస్‌లువెళ్ళి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మహత్యకు కరణాలుతెలియాల్సి ఉంది.

## నేడు వనదుర్గాంబిక ఆలయంలో కార్తీక వన సమారాధన

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 1 (ప్రభాతవార్త

:మండల పరిధిలోని వేదాంతపురం గ్రామ శివారు అటవీ ప్రాంతంలో వేంచేసి ఉన్నఅతి పురాతన శ్రీ వన దుర్గాంబిక సమేత వన లింగేశ్వర స్వామి దేవస్థానంలోనేడు అనగా ఆదివారం కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించనున్నారు. 11వవార్షిక ఉత్సవాలలో భాగంగా ఆలయ ప్రాంగణంలో ఉదయం 10 గంటల నుండి కార్తీక మాసవన సమారాధన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. అయ్యప్ప, భవానీ దీక్షదారులకు ప్రత్యేకంగా భిక్ష ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కావునచుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలనికోరారు. గుడికి చేరుకునే వారు వేదాంతపురం గ్రామం నుండి, ఊట్లపల్లి సమీపతిమ్మాపురం గ్రామం మీదుగా రహదారి సౌకర్యం ఉందని పేర్కొన్నారు.

### అగ్రిమెంట్ లేకుండా విత్తనం మొక్కజొన్న వేసుకోవద్దు



కామేపల్లి, నవంబర్ 1 (ప్రభాతవార్త):

అగ్రిమెంట్ లేకుండా విత్తనం మొక్కజొన్న వేసుకోవద్దని మండల వ్యవసాయ శాఖ అధికారి బి.తారా దేవి రైతులను కోరారు.కామేపల్లి మండలం బాసిత్ నగర్ గ్రా మంలో రైతులకు ఆడ,మగ మొక్కజొన్న విత్తనం సాగు పై శనివారం అవగాహనకార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో విత్తనం మొక్కజొన్న ఏజెంట్లు గ్రామాలలో తిరుగుతూ విత్తనం మొక్కజొన్న వేపించ టానికి ముందుగా కొంత పెట్టుబడికి అని రైతులకు 20,000 నుండి 30,000 వరకు ఇచ్చి రైతులను వారి రైతులుగా నమోదు చేసుకుంటున్నారని, గత సంవత్సరము కొందరు ఏజెంట్లు రైతులకు డబ్బులు ఇవ్వకుండా కంపెనీ నుండి వారికీ రావలి సిన డబ్బులు తీసుకొని రైతులను చాలా ఇబంది పెట్టారని తెలిపారు.మరలా ఈ సంవ త్సరము మళ్ళీ విత్తనాల ఏజెంట్స్ గ్రామాలలో తిరుగుతున్నారని తెలిసిందని తెలిపారు.ఈ సంవత్సరము వర్షాలు ఎక్కు వ పడటం వలన పెసర,ప్రత్తి ఆశించినం త దిగుబడులు రాకపోవటం వలన విత్త నం మొక్క జొన్న వేసుకొని ఎక్కువ దిగుబడి సాదించాలి అని కొందరు రైతులు ఆలోచిస్తున్నారని అదే ఆసరాగా భావించి అమాయక రైతులకు ఎక్కువ దిగుబడి వస్తాయి అని మా కంపెనీ మొక్కజొన్న విత్తనాలు వేసుకుంటే పురుగు మందు లు మేమే ఇస్తాము, పెట్టబడి మేమే ఇస్తాము అని రైతులకు ఆశ చూపి విత్తన మొక్కజొన్న వేపిస్తారని తెలిపారు.

మాములు మొక్కజొన్నతో పోలిస్తే విత్తనం మొక్కజొన్నకు పెట్టుబడి ఎక్కువ,రైతులకు ఇచ్చే పురుగు మందులు మన దగ్గర కాకుండా ఎక్కడ నుండో తీసుకొని వస్తార ని తెలిపారు.చిన్న చిన్న కంపెనీస్ బయో పురుగు మందులు ఇచ్చి అవి 2000 అయితే 5000 అని చెపుతారని,బిల్స్ కూడా కొంత మంది రైతులకు ఇవ్వరని ఇలా రైతును విత్తనాలు ఇచ్చిన దగ్గర నుండి చివరి వరకు అన్ని ఎక్కువ ధరలు రాసి మొత్తం మొక్కజొన్న కోసిన తరువాత 5 నుండి 10 క్వింటాల్ వస్తే రైతుకు ఏమి మిగులు తుందని పేర్కొన్నారు.

గత సంవ త్సర కంటే ఈ యాసంగి కి ఇంకా ఎక్కు వ విత్తన మొక్కజొన్న వేయించేందుకు లోకల్ ఏజెంట్స్ కాకుండ బయట ఆంధ్ర వాళ్ళు కూడా వచ్చి గ్రామాలలో తిరుగు తున్నారని వాళ్ళు ఎవరో ఏంటో తెలియ కుండా గత కొన్ని సంవత్స రాలుగా ఇక్కడ తెలిసిన వారు అవునా కాదా అని ఆలోచించ కుండా కొందరు అమాయక రైతులు వారి ప్రలోభాలకు లొంగి విత్తన మొక్కజొన్న వెయ్యటానికి రెడీగా ఉన్నార ని తెలిపారు.గత సంవత్సరం అన్ని విత్తన కంపెనీస్ వారు టార్గెట్ కంటే ఎక్కువ విత్తన మొక్కజొన్న వెయ్యటం వలన వారి గోదాంమ్ లు కూడా నిండి పోయాయి అని,మళ్ళీ రైతులు విత్తన మొక్కజొన్న వేస్తే కంపెనీలు తీసుకుంటుం దా లేదా మాకు సంబంధం లేదు అంటే ఇక్కడ వున్న ఏజెంట్స్ చేసేది ఏమి లేక రైతులకు డబ్బులు ఇచ్చే పరిస్థితి ఉండ దని అన్నారు.దీంతో రైతులు నష్ట పోతార ని,విత్తన మొక్కజొన్న వేసిన రైతు పొలాని కి 500 మీటర్స్ వరకు నాటు మొక్కజొన్న వెయ్యకూడదు ఎవరు అయినా వేస్తే ఇద్దరు రైతుల మొక్కజొన్న దిగుబడులు తగ్గుతాయి అన్న విషయం కొందరు మొక్కజొన్న ఏజెంట్స్ కు ఈ విషయం కూడా తెలియదని మరి కొందరు రైతులు అనుభవం వున్న ఏజెంట్స్ మొక్కజొన్న పంట కోత తరువాత వారం రోజులలో డబ్బులు ఇచ్చే వారా అని కూడా తెలుసు కోకుండా విత్తనం మొక్కజొన్న వేస్తున్నారని,మళ్ళీ కొందరు ఏజెంట్లు రైతు దగ్గర మాత్రం అగ్రిమెంట్ తీసుకుంటారని ఏమని అంటే నువ్వు పండించిన మొక్క జొన్న నాకే ఇవ్వాలి నాకు కాకుండా వేరే వారికీ ఇస్తే చట్ట పరంగా మీ మీద పిర్యాదు చేస్తాము అని అదే విధంగా రైతుకు కూడా నాకు నష్టం వస్తే కంపెనీ నాకు నష్ట పరిహారం ఇవ్వాలి అని రైతుకి కూడా అగ్రిమెంట్ ఇవ్వాలి కానీ రైతు దగ్గర అగ్రిమెంట్ తీసుకుంటారు కానీ రైతుకు ఇవ్వటం లేదు అన్నారు.

రైతుకి కూడా అభయం ఇవ్వాలిగా ఆలా ఇవ్వ కుండా తక్కువ దిగుబడి వస్తే రైతుని పట్టించుకోక పోవటంతో రైతు నష్ట పోతు న్నారని,కొందరు ఏజెంట్ లు మొక్కజొన్న కోత తరువాత 10 రోజులలో వారికి డబ్బులు ఇవ్వాలి కానీ నెలలు నెలలు వారిని తిప్పుకొని డబ్బులు ఇచ్చారని గుర్తు చేశారు.రైతులకు వ్యవసాయ శాఖ నుండి విజ్ఞప్తి అగ్రిమెంట్ ఇస్తే విత్తనం మొక్కజొన్న వేసుకోవాలని లేదా నాటు మొక్కజొన్న వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోముచ్చర్ల క్లస్టర్ వ్యవసా య విస్తరణ అధికారి జి.దీపక్ రెడ్డి,రైతు లు ధరావత్ బాలు ,ధరావత్ వీరన్న , బాదవత్ బివ్వ,సూనావత్ సూర్య,జక్కం పూడి శ్రీనివాస్ రావు ,జాజిరి రాము తది తరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్ కుల విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు

కామేపల్లి, నవంబర్ 1 (ప్రభాతవార్త):

కామేపల్లి మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న 9,10వ తరగతి ఎస్సీ విద్యార్థులు తెలంగాణ రా ష్ట్ర షెడ్యూల్ కులం అభివృద్ధి శాఖ ఆ ధ్వర్యంలో ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు – 2025 కోసం దరఖాస్తు చేసుకోవాలని ముచ్చర్ల ఎస్సీ బాలుర వసతి గృహ సంక్షేమ అధికారి జె.వేణు శనివారం కోరారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కామేపల్లి మండలం లోని అన్ని పాఠశాలలలో చదువుతున్న ఎస్సీ విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్‌కు అర్హులని తెలిపారు.విద్యార్థులు ))))://))))))).( వెబ్‌సైట్‌లో సూచించిన విధంగా ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకుని,దరఖాస్తు హార్డ్ కాపీలు వసతి గృహ సంక్షేమ అధికారి జె.వేణు ముచ్చర్ల ను సంప్రదించాలని కోరారు.పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్ 9492309964 ను సంప్రదించాలని ఆయన కోరారు.ఈ మేరకు మండల పరిధిలోని గ్రామాల్లో ప్రచారం నిర్వహించి విద్యార్థులను చైతన్యపరిచారు.ఈ సదవ కాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## లైన్స్ క్లబ్ ద్వారా మహిళలకు కుట్టు మిషన్లు అందజేత



వైరా టౌన్ నవంబర్ 1 (ప్రభాతవార్త)

మహిళలు ఆర్థికంగా తోడ్పాటు ను ఇచ్చే విధంగా కుట్టు మిషన్లు ఉపయోగపడతాయని ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ అన్నారు. వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ కంటి ఆసుపత్రి నందు వైరాకు చెందిన ఇద్దరు నిరుపేద మహిళలకు కుట్టు మిషన్ లు అందజేసే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా ఎంతో మంది మహిళలకు వారి ఉపాధికు ఉపయోగపడే విధంగా పలు రకాలుగా సహాయ సహకారాలు అందించడం జరిగిందని. భవిష్యత్తులో నిజమైనఖీ నిరుపేదలకు ఇదేవిధంగా సహకారం అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామనిఖీ ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ కోఆర్డినేటర్ .శ్యాంబాబు, రీజన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేంద్రరావు, జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు, కార్యదర్శి చెరుకూరి శ్రీనివాసరావు, కోశాధికారి గద్దె నీరజ పాల్గొని వైరాకు చెందిన పఠాన్ గౌస్ బేగం, షేక్ చెన్న పుల్లాభి లకు కుట్టుమిషన్లు అందజేశారు.




## కులం పేరుతో దూషించిన వారిపై కేసు నమోదు

దమ్మ పేట, నవంబర్ 1 (ప్రభాతవార్త):

కులం పేరుతో దూషించిన పలువురిపై స్థానిక పోలీస్ స్టేషన్ శనివారం కేసునమోదు అయింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మందలపల్లికి చెందినచింతలచెరువు జయప్రద ఆమె భర్త సునీల్‌ను అదే గ్రామానికి చెందిన యర్రపాటిసత్యనారాయణ, సత్యవతి, వెంకట పవన్ కిరణ్, ప్రత్యూష సాయి కుమార్‌అనువార్లు ఇంటి స్థలం విషయంలో గొడవపడ్డారు. గతంలో అమ్మిన స్థలాన్నిఅమ్మలేదని మోసం చేయడంతో పాటు బెదిరింపులకు పాల్పడటం, జయప్రద భర్తసునీల్‌ను కులం పేరుతో దూషించి దుర్భాషలాడారని బాధితురాలు జయప్రదంపోలీస్‌లకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీస్‌లు పలు సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అక్టోబర్ నెలకు టన్ను పామాయిల్ గెలల ధర రూ.19,681

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 1 (ప్రభాతవార్త

అక్టోబర్ నెలకు గాను టన్ను పామాయిల్ గెలల ధర స్వల్పంగా పెరిగింది.తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ అధికారులు అక్టోబర్ నెలకు గాను టన్నుపామాయిల్ ధర రూ.19,681లు నిర్ణయిస్తూ శనివారం ధరను ప్రకటించారు. గతనెలలో టన్ను ఒక్కంటికి పామాయిల్ ధర రూ.19,400లు ఉండగా ప్రస్తుతంరూ.281లు పెరిగి రూ.19,681లుగా ఆయిల్‌ఫెడ్ అధికారులు నిర్ణయించారు.

## అమర వీరులకు విప్లవజోహార్లు



అశ్వారావుపేట టౌన్, నవంబర్ 1 (ప్రభాతవార్త):

విప్లవోద్యమంలో అశువులు బాసిన ఎందరో అమర వీరులను స్మరించుకొని జోహార్లుఅర్పించాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా పాల్వంచ డివిజన్‌కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్ పిలుపునిచ్చారు. శనివారం కావడిగుండ్ల గ్రామంలో అమర వీరులసంస్మరణ సభ కంగాల కల్లయ్య అధ్యక్షతననిర్వహించారు. వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమంలోప్రత్యేకించి 58 ఏండ్ల భారత కమ్యూనిస్టు విప్లవోద్యమంలో ప్రజల కోసం ఈదేశంలో ప్రజాతంత్ర, సోషలిస్టు విప్లవం కోసం పోరాడి ఎందరోప్రాణాలర్పించారని అన్నారు. ప్రజలను ఉద్యమశీలురుగా తీర్చిదిద్ది, ఎందరోకార్యకర్తలను ఉద్యమ కారులుగా, రాజకీయవేత్తలుగా తీర్చిదిద్ది, ముందుకునడిపి పార్టీని నడిపించారని, నిర్బంధాలను, కుట్ర కేసులను, ప్రభుత్వపోలీసు, భూస్వామ్య, పెట్టుబడిదారీ వర్గాల దాడులను ఎదుర్కొని ఉద్యమాన్నినిలబెట్టారని తెలిపారు. వందేళ్ల కమ్యూనిస్టు, విప్లవోద్యమంలో తమఅమూల్యమైన ప్రాణాలర్పించిన వారందరికీ విప్లవ జోహార్లు అర్పించారు. ఈకార్యక్రమంలో నాయకులు వాసం బుచ్చిరాజు, బాడిస లక్ష్మణ్ రావు, గొందిలక్ష్మణ్ రావు, కంగాల భూలక్ష్మి, వాసం పోతురాజు, కుంజా భీమయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నష్ట రైతులకు పరిహారం ఇవ్వాలి

కామేపల్లి, నవంబర్ 1 (ప్రభాతవార్త):

మొంథా తుఫానుతో అధిక వర్షపాతంతో నష్టపోయిన పత్తి రైతులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకొని ఎకరానికి 50వేలు నష్ట పరిహారం ఇవ్వాలని,తడిసిన పత్తికి మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాలని బిఆర్ఎస్ కామేపల్లి మండల ఉపాధ్యక్షు లు మల్లెంపాటి శ్రీనివాసరావు శనివారం డిమాండ్ చేశారు.తుఫానుకు దెబ్బతిన్న పంటచేలను పరిశీలించారు. ఎన్నో ఆశలతో ఈ సంవత్సరం పత్తి సాగు చేస్తున్న రైతులు అకాల వర్షాలతో, అధిక వర్షపాతంతో పూర్తిగా నష్టపోయారన్నారు.దుక్కి దున్ని విత్తనాలను కొనుగోలుచేసి పైపాట్లు చేసి చీడపీడలు ఆశించకుండా మందులు కొట్టి,పంటకు పోషకాలను అందించి అధిక మొత్తంలో పెట్టుబడులు పెట్టినా, ఆరుగాలం శ్రమించిన రైతుల కష్టం ఆకా ల వర్షాలతో కొట్టుకుపోయి రైతులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారన్నారు.అప్పులు తె చ్చి పెట్టుబడులు పెట్టగా విలయ తాండ వానికి పూత, పిందెలు, కాయలు,రాలి పోయిచేతికి వచ్చిన పంట తీసుకుందా మనుకున్న దశలో వర్షాలకు పత్తి కారిపో యి తీవ్రంగా నష్టపోయి వారి జీవితాలు కుదేలైనా యన్నారు.

# ఖమ్మం ఇల్లందు రోడ్డు తక్షణమే మరమ్మత్తులు చేయాలి

**కారేపల్లి నవంబరు 1(ప్రభాతవార్త)**

ఖమ్మం ఇల్లందు రహదారి వర్షాలకు మోకాల్లోతు గుంటల ఏర్పడి నిత్యం వాహనదారులు ప్రయాణికులు ఇబ్బంది పడుతున్న, ప్రభుత్వం అధికారులు స్పందించకపోవడం దుర్మార్గమని మాజీ జెడ్పిటిసి సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నాయకురాలు చంద్ర అరుణఅన్నారు.కారేపల్లి లో శనివారం జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ నిత్యం వందల సంఖ్యలో వాహనాలు ప్రయాణికులు తిరుగుతున్న రద్దీరుట్లలో ఇన్ని రోజులుగా గుంతలు పడి ఇబ్బంది పడుతున్న అధికారులు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. బాలింతలు వృద్ధులు పిల్లలు ద్విచక్ర వాహనదారులు




అనేకసార్లు ప్రమాదాల గురై ప్రాణాప్రయస్థితి నుంచి బయటపడ్డా కూడా పాలకుల స్పందించరా అని ఆమె ప్రశ్నించారు . ప్రధానంగా కొమ్ముగూడెం, లింగాల క్రాస్ రోడ్, కరెంట్ ఆఫీస్, లలితాపురం, తదితర ప్రదేశాల్లో పూర్తిగా పాడైపోయిందని ఆరోపించారు. ఇల్లందు, వైరా ఎమ్మెల్యే లు ఇద్దరు స్పందించి తక్షణమే తాత్కాలిక మరమ్మతులైన చేయాలని ఆమె డిమాండ్ చేశారు. లేకుంటే రాబోయే రోజుల్లో ఆందోళన చేస్తామని ఆమె హెచ్చరించారు. తుఫాను కారణంగా పంట నష్టపోయిన రైతాంగాన్ని ఎకరానికి 50వేల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని. ఈ సందర్భంగా ఆమె అన్నారు. భూమికోసం భుక్తి కోసం ఈ దేశం కోసం తమ విలువైన ప్రాణాలు త్యాగం చేసిన అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ ఒకటి నుంచి తొమ్మిదో తారీఖు వరకు గ్రామ గ్రామాన అమరవీరుల సభలు చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, రైతు సంఘం నాయకుడు తేజ నాయక్ ఇల్లందు పట్టణ కార్యదర్శి పాయ వెంకన్న, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు...

# పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం పంపిణీ.

**ఏన్కూరు, నవంబర్ 01, ప్రభాతవార్త**

:బలవర్ధకమైన అల్పాహారంతో భావితరాలు ఆరోగ్యంగా ఉండాలని. అమ్మలా.. కమ్మగా.. అల్పాహారం కార్యక్రమం అని ఏఎంఓ ప్రభాకర్ రెడ్డి..సీఎంఓ ప్రవీణ్ కుమార్ అన్నారు. బురద రాఘవపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తర గతి చదువుకుంటున్న విద్యార్థులకు అల్పాహారం వడ్డించడంతో పాటు వారితో కూర్చొని అల్పాహారం చేశారు. జిల్లాలోనే మొట్టమొదటిసారిగా ఉపాధ్యాయుల సహకారంతో ఉదయం పూట అల్పాహారం విద్యార్థులకు అందించడం ఇదే ప్రథమం ప్రశంసించారు. పంచాయతీ సెక్రటరీ కోటేశ్వర రావు విద్యార్థులకు మంచి కార్యక్రమం ప్రారంభించారని.. విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షి ంచారు.దాతలు కూడా ముందుకు వ చ్చి ఆర్థిక సహాయం అందించాలని వారు కోరారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.నాగిరెడ్డి మాట్లాడుతూ. పదవ తరగతి ప్రత్యేక తరగతులకు 8:00 గంటల కెల్లా విద్యార్థులు పాఠశాలకు వస్తున్నందున.. వారు ఆకలితో ఉంటున్నారని ఉపాధ్యాయులు అందరం కలిసి అనుకొని ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు.



బురద రాఘవపురం పాఠశా లలోనే ఉపాధ్యాయుల సహకారంతో అల్పాహారం ప్రారంభిస్తున్నామని అన్నారు. ఇది ఉదయము అల్పాహారం అనేది పదవ తరగతి పబ్లిక్ ప రీక్షలు అయ్యేంత వరకు విద్యార్థులకు అల్పాహారాన్ని అంది స్తామన్నా రు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,మధ్యాహ్న భోజన సిబ్బంది పా ల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ప్రచారంలో పొంగులేటి,కోరం, మల్లి బాబు యాదవ్



**కామేపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త:**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారానికి జిల్లా నుండి అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు,జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు జూబ్లీహిల్స్,రేహమత్ నగర్,ఇందిరానగర్, కృష్ణానగర్,యూసఫ్ గూడ ప్రాంతాలలో శనివారం ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,మాజీ జెడ్పిటిసి,అఖిలభారత యాదవ మహా సభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్,యాదవ సన్ఘ నాయకులు పాల్గొన్నారు. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రక టించినట్లుగా ఇచ్చిన మాటకు కట్టుబడి 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తుంద ని, సానుభూతితో ఓట్లు వేయడం వలన ఎలాంటి ప్రయోజనం ఉండదని,



పార్టీలు వర్గాలకతీతంగా ప్రతి యాదవుడు నవీన్ యాదవ్ కు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె గౌస్,జానీ బాయ్,బడే సాబ్,బార్ల బాబురావు కొప్పు ల శ్రీనివాసరావు, పుట్టా ఉపేందర్,చిన్న వెంకటరమణ,పల్లెబోయిన శ్రీనివాస్, శేఖర్, వరదబోయిన నరసింహారావు ప్రతాప్,సాయి యాదవ్, చిలకల రామ కృష్ణ,డేగల రాజు,చిలకల వెంకటేశ్వర్లు, పద్మా యాదవ్,మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# విజయ" ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థినికి గోల్డ్ మెడల్

**కొణిజర్ల నవంబర్ 01 ప్రభాత వార్త:**



మండల పరిధిలో విజయ ఇంజినరింగ్ కాలేజీలో సీఎస్ఈ సబ్జెక్టు చదువుతున్న విద్యార్థిని ఎం శాంతి గోల్డ్ మెడల్ సాధించింది. జెఎన్‌టీయూహెచ్ విశ్వవిద్యాలయం 2024-25 విద్యా సంవత్స రానికి గాను శనివారం ప్రకటించిన ఫలితాల్లో గోల్డ్ మెడల్ జాబితాలో విజయ ఇంజినీరింగ్ కాలేజీ సీఎస్ఈ(ఏఐ, ఎంఎల్) విభాగానికి చెందిన విద్యార్థిని ఎం శాంతి( హాల్టికెట్ నెంబర్.. 21తీళి1తి6630)8.87 సీజిపి తో గోల్డ్ మెడల్ కి ఎంపికైంది.ఈ సందర్భంగా కాలేజీ చైర్మన్ పారుపల్లి ఉషాకిరణ్ కుమార్, వైస్ చైర్‌పర్స న్ పారుపల్లి విజయలక్షి ్మలు విద్యార్థినిని అభినందించి, మరెన్నో ఉన్నత శిఖరాలు సాదించాలని ఆకాంక్షి ంచి, ఆమె కృషి ఇతర విద్యార్థులకు ఆదర్శమని అన్నారు.అనంతరంకాలేజీ ప్రిన్సి పల్ డా. వి. చిన్నయ్య అభినందనలు తెలిపి, గోల్డ్ మెడల్ సాదించడం కాలేజీకి గర్వకారణంగా నిలిచిందని పేర్కొన్నారు. సీఎస్ఎమ్ విభాగాధిపతి సంధ్యారాణి , వైస్ ప్రిన్సి పల్ డాక్టర్ అయేషా తరుణం, డీన్ డాక్టర్ డి. శ్రీనివాసరావు, ఏవో. డాక్టర్ ఫరీద్ బాబా, పలు వివిధ విభాగాల అధిపతులు అభినందనలు తెలిపారు..

# భగవాన్ నామ సంకీర్తన ఏకాహాలు ఆరంభం

**కామేపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త:**

శివునికి ప్రీతిపాత్రమైన కార్తీక మాసం ఏకాదశి ఉత్స వాలు శనివారం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యా యి.కామేపల్లి లోని బాలత్రిపుర సుందరి ఇష్టకామేశ్వరి స్వామి దేవాలయ ప్రాంగ ణంలోని గురు మందిరంలో ఉత్స వాలు నిర్వహించారు.ఈ సందర్భంగా తెల్లవారు జాము నుండే భక్తులు చేరుకొని శివునికి అభిషేకాలు జరిపారు.శివునికి పంచామృ త అభిషేకాలు,విశేష పూజలు,మహాన్యా స పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు భక్తిశ్ర ద్ధలతో నిర్వహించారు.అనంతరం గత ఎనిమిది దశాబ్దాలుగా నిర్వహిస్తున్న హరే రామ నామ భగవన్నామ సంకీర్తన భక్త మండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ చే ప్రారంభమయ్యాయి.అదే విధంగా ఆది వారం శివనామ సంకీర్తన ఏకాహం నిర్వ హిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అర్చకులు సాయి రామకృష్ణ,నరసింహ శర్మ,దమ్మాలపాటి శివాజీ,కేశగాని నాగ య్య,డాక్టర్ పూజల శివకృష్ణ,నరసింహ్ రావు,పెరుగు సైదులు,ఐలయ్య,మనోజ్ కుమార్,నాగేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# ధాన్యం కొనుగోలు సెంటర్ ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్

**వైరా టౌన్ నవంబర్ 1 (ప్రభాతవార్త)**



శనివారం వైరా మున్సిపాలిటీ పరిధిలో సోమవరం గ్రామంలో మెప్మా, వైరా మునిసిపాలిటీ వారిచే ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సెంటర్ ను ప్రారంభించిన వైరా వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బోళ్ళ గంగారావు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, మున్సిపల్ కమీషనర్ గురులింగం, ఏ ఈ ఓ రాజేష్ , మెప్మా డి ఎం సి సుజాత, మెప్మా ఆర్.పి.లు నీరజ, రజినీ, సునీత, నాగమణి, జయశ్రీ, దుర్గ, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జంట నాగేంద్రుల స్వామి విగ్రహ ప్రతిష్ట

**కారేపల్లి నవంబరు 1 ప్రభాతవార్త**



సింగరేణి మండలం విశ్వనాథపల్లి పంచాయతీ ఓల్లో కంపెనీ బస్సు లింగం బంజర గ్రామంలో పురాతన శివాలయంలో శనివారం జంట నాగేంద్రుల స్వామివారి విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. శుక్రవారం రాత్రి విగ్రహాన్ని కారేపల్లి క్రాస్ రోడ్డు, లింగం బంజర గ్రామంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు. శనివారం ఉదయం నుండి శివాలయం ప్రాంగణంలో పూజా కార్యక్రమాలతో ప్రారంభమై విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి పరిసర ప్రాంతాల నుండి భారీగా భక్తులు హాజరయ్యారు. ఆలయ పూజారి వీరభద్రాచారి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిష్ట కార్యక్రమం అనంతరం పులిహోర, తీర్థ ప్రసాదాల పంపిణీ కా జరిగింది. ఆలయ ధర్మకర్త పోదిలి బిక్షమయ్య కుటుంబ సభ్యులు,విగ్రదాత పొదిలి శశి కుమార్ దంపతులు, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములు పాదయాత్ర.

**ఏన్కూరు,నవంబర్ 01,ప్రభాత వార్త :**



మండల కేంద్రమైన ఏన్కూరులోని శ్రీ కోదండ రామాల యం ప్రాంగణంలో అయ్యప్ప స్వాములు ఏర్పాటు చేసుకున్న అయ్యప్పస్వామి పీ ఠం స్వాములు ప్రతి రోజు ఉదయం సూర్యోదయానికి ముందే..సాయంత్రం వేళల్లో చన్నీటి స్నానం ఆచరించి ప్రతిరోజు ప్రత్యేక పూజలు స్వామివార్లకు నిర్వహిస్తున్నా రు.ముందుగా గణపతి.. సుబ్రహ్మణ్యస్వామి..అయ్యప్ప స్వామి..శివుడికి ప్రత్యేక పూజలు..అభిషేకాలు నిర్వహిస్తున్నారు.కార్తీక శుద్ధ ఏకాదశిని పరిష్కరించుకొని కో దండ రామాలయం పీఠం అయ్యప్ప స్వాములు..రామాలయం నుండి కాలినడకన బయలుదేరి పాదయాత్ర చేసుకుంటూ ఓం స్వామియేశరణం అయ్యప్ప అంటూ నా మస్మరణతో చేసుకుంటూ గార్లఒడ్డు గ్రామంలోని శ్రీ లక్షి ్మనరసింహస్వామి దేవాలయ మునకు చేరుకున్నారు.అయ్యప్ప నామస్మరణతో శ్రీ లక్షి ్మనరసింహస్వామి ప్రాంగణ మంతా మారు మ్రోగింది.అయ్యప్ప స్వాములు శ్రీలక్షి ్మనరసింహస్వామి వారికి ప్రత్యే క పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు శివ స్వామి,రామారావు స్వామి,బ్రహ్మచారి స్వామి,కన్నయ్య స్వామి,రాజేష్ స్వామి,వీ రయ్య స్వామి,చారి స్వామి,మణి కఠ స్వామి వెంకటేశ్వర్లు(బంటి) స్వామి,గోపికృష్ణ స్వామి,హర్షవర్ధన్ చారి స్వామి,రాంబాబు స్వామి,నాగేశ్వరరావు స్వామి,కృష్ణ స్వా మి,సాయి స్వామి,శ్రీను స్వామి,చందు స్వామి,అరుణ్ స్వామి,సుబ్బు స్వామి పా ల్గొన్నారు.

## శ్రీ నీలాద్రీశ్వర స్వామివారి అభిషేక కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు



పెనుబల్లి, నవంబర్ 01, ప్రభాతవార్త:

పెనుబల్లి మండలం నీలాద్రి నందలి శ్రీ నీలాద్రీశ్వర స్వామి వారి దేవస్థానం నందు శనివారం కార్తీక మాసం ఏకాదశి పర్వదినమును పురస్కరించుకుని ఉదయాన్నే భక్తులు కోనేటి స్నానమాచరించి స్వామివారి అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. అభిషేకములు 4 గంటల నుండి ప్రారంభం కాగా. మహన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకము నిర్వహించినట్లు కార్యనిర్వహణాధికారి తెలిపారు. పర్వదినం సందర్భంగా స్వామివారికి అన్నాభిషేక కార్యక్రమము అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానంతరము స్వామివారి అన్నప్రసాద వితరణ దేవస్థానం నుండి నిర్వహించారు.. భక్తుల సౌకర్యార్థం కార్యనిర్వాహణాధికారి రినోవేషన్ కమిటీ భక్తులకు అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

## అల్లాడుతున్న రైతులు, పట్టించుకోని అధికారులు



కల్లూరు, అక్టోబర్ 01, ప్రభాతవార్త:

ఇటీవల మ్యెంథ తుఫాను వలన కల్లూరు మండల పరిధిలోని చంద్రుపట్ల, లింగాల, ఎర్రబోయినపల్లి, పాయపూరు, ముచ్చవరం లతో పాటు పలు గ్రామాలలో కోత వచ్చిన వరి పంటలు విపరీతమైన గాలి వల్ల నేలమట్టం అయినది. చేతికొచ్చిన పంట నేలమట్టం అవటంతో రైతులు దిక్కు తోచని స్థితిలో అయోమయంలో పద్దారు ఈ విషయంపై సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కు సమాచారం తెలియజేయడం జరిగింది. దీనిపై ప్రభుత్వము వెంటనే స్పందించి రైతులకు పంట నష్టం పై సర్వే నిర్వహించి రైతులకు సరైన న్యాయం చేయాలని గ్రామాలలో రైతులు మీడియాని కోరడం జరిగింది.

## తుఫాను వల్ల నష్టం జరిగిన పంట వివరాలు సేకరించండి..

### - వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష జరిపిన ఎమ్మెల్యే...



సత్తుపల్లి నవంబర్ 1 ప్రభాతవార్త:

బంగాళాఖాతంలో ఏర్పమ్మొందా తుఫాన్ ప్రభావం వలన ఎడతెరపి లేకుండా రెండు రోజులు పాటు గాలి వానతో కురిసిన వర్షం వల్లియోజకవర్గ వ్యాప్తంగా రైతులకు అపార నష్టం వాటిలినట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సత్తుపల్లి నియోజకవర్గవ్యాప్తంగాతీవ్రంగా నష్ట పోయిన పంట పొలాల వివరాలు నేరుగా వెళ్లి పరిశీలించాలి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని ఏడిఏ శ్రీనివాసరెడ్డి తో పాటు సత్తుపల్లి,వేంసూరు , పెనుబల్లి,కల్లూరు , తల్లాడ మండలాల వ్యవసాయ శాఖ అధికారులు, ఏ ఈ ల తో ఎమ్మెల్యే తుఫాను వల్ల జరిగిన పంట నష్టం వివరాలను వేగంగా సేకరించి నివేదిక అందజేయాలని అధికారులకు సూచించడం జరిగింది .సత్తుపల్లి నియోజకవర్గం లో అన్ని " వరి కొనుగోలు కేంద్రాలు " వద్ద రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ముందుగానే సంబంధిత ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలి అని, గత సీజన్ లో జరిగిన కొన్ని సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలి అని వ్యవసాయ శాఖ ఏడి శ్రీనివాసరెడ్డికి ఎమ్మెల్యే సూచించారు. పలు విషయాలు పై రైతుల గురించి సమావేశం లో చర్చించటం జరిగింది. తుఫాన్ వళ్ళ రైతులకు వివిధ పంటలపై జరిగిన పంట నష్టం వివరాల నివేదికనువెంటనే అందించాలని, అట్టి నివేదికను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు నివేదిక అందించటంజరుగుతుంది అని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అధికారులకు వివరించారు. సమావేశంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల వ్యవసాయ శాఖ అధికారులు శ్రీనివాసరావు, రామ్మోహన్ రావు, ప్రసాద్ రాజు, తదితరులతోపాటు ఏఈవోలు హాజరైయ్యారు.

## సింగరేణి సత్తుపల్లి ఏరియా జీ.ఎంగా చింతల శ్రీనివాస్..

### - జీ.ఎంను సన్మానించిన ఐఎన్టియుసి నాయకులు...



సత్తుపల్లి నవంబర్ 1 ప్రభాతవార్త :

సింగరేణికార్మికులు, ఉద్యోగులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న జిఎం నియామకం, జియం కార్యాలయం నిర్మాణాలు ఎట్టి కేలకు అమల్లోకి రావడంతో కార్మికులు ఉద్యోగులు సంతోషాన్ని వ్యక్తంచేస్తున్నారు. సత్తుపల్లి ప్రాంతంలో 2005లో అప్పటి ఉమ్మడిఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి జెవిఆర్ఓసిని ప్రారంభించారు నాటి నుండి బొగ్గు ఉత్పత్తి దిగ్విజయంగా కొనసాగుతోంది. ప్రతిరోజు సత్తుపల్లిలో 40 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధిస్తూ తెలంగాణలోని బొగ్గు ఉత్పత్తిలో సత్తుపల్లి నెంబర్ వన్ స్థానంలో కొనసాగుతూ సత్తుపల్లి కి సింగరేణి బొగ్గు తలమానికంగా నిలిచింది. సత్తుపల్లి ఏరియా తొలి జీ.ఎం గా చింతల శ్రీనివాస్ ను యాజమాన్యం నియమించడం జరిగింది. ఈ మేరకు సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ గా చింతల శ్రీనివాస్ శనివారం తన చాంబర్లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఐఎన్టియుసి సత్తుపల్లి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ పాల్గొనిజి.ఎంనిమర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి స్వాగతించారు. అనంతరం ఐఎన్టియూసీ నాయకులను వారు పరిచయం చేశారు.సింగరేణి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్య సాధనకు ఐఎన్టియూసీ యూనియన్ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. జీ.ఎం మాట్లాడుతూ ఉద్యోగులకు ఎలాంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న చేయడానికి నేను సిద్ధంగా ఉంటానని ఉద్యోగులు, అధికారుల సహకారంతో సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు కృషి చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కిష్టారం ప్రాజెక్టు ఆఫీసర్ ఎం వి నరసింహారావు జే.వి.యర్ సిహెచ్పి డీ.జీ.ఎం సోమశేఖర్, మేనేజర్లు రాజేశ్వరరావు, బుడగంరామకృష్ణ, కళ్యాణ్ రామ్, ముఖ్య అధికారులు ఐఎన్టియుసి బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్, మల్లారపు కొమరయ్య, రామారావు ఫిట్ సెక్రటరీ జే.వి.ఆర్ ఓసి, బాలాజీ ఫిట్ సెక్రటరీ కిష్టారం ఓసీ, నాగేశ్వరరావు ఫిట్ సెక్రటరీ జే.వి.ఆర్ సి.హెచ్.పి, నాయకులు కోటి, ఐ వి రెడ్డి, మురళి, రాము, వెంకటస్వామి, సతీష్, శ్రీకాంత్, రాంబాబు, రాజేందర్, గోపి, శ్రీధర్, పాల్గొన్నారు.

## వెంకటేశ్వరరావుని పరామర్శించిన ఏఐటీయూసీ నాయకులు..



సత్తుపల్లి నవంబర్ 1 ప్రభాతవార్త: మండల పరిధిలోని బేతుపల్లిగ్రామంలో బిల్డింగ్ వర్క్ పని చేస్తుండగా ప్రమాదవశాస్తూ పరంజా మీద నుంచి జారి కింద పడి తీవ్ర గాయాలై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న చల్ల వెంకటేశ్వరరావుని ఏఐటియుసి భవననిర్మాణ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ శనివారం వెంకటేశ్వర ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంగారం తాపీ వర్కర్ యూనియన్ సంఘము గౌరవాధ్యక్షులు కంచి శ్రీనివాసరావు. సంఘం అధ్యక్షులు కనపర్తి మాల్యాద్రి. మల్లవరపు శ్రీనివాసరావు. భవాని. సి.పి.ఐమండల పార్టీ కార్యదర్శి తడికమల్లయోబు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు షేక్ రహీమ్, తుల్లా వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి వార్త

## మండలంలో పలు కార్యక్రమాల్లో హాజరైన ఎమ్మెల్యే మట్టా రాగమయి

వేంసూర్, నవంబర్ 1, ప్రభాతవార్త:



వేంసూరు మండలం వేంసూరు మేజర్ పంచాయతీ గ్రామం లో,భీమవరం గ్రామం లో శనివారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వేంసూరు వారి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్త కుండా ముందు గానే అధికారులు తగిన జాగ్రత్త లు తీసుకోవాలి అని,సన్న రకం కు రైతులకు ప్రభుత్వ బోనస్ 500 రూపాయలు అందిస్తుంది అని,సన్న రకం క్వింటాకు 2,389 రూపాయలు,దొడ్డు రకం క్వింటాకు 2,369 రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అందిస్తుంది అని తెలిపారు.వేంసూరు మండలం,దుద్దిపూడి గ్రామంలో తెలిబోయిన.నాగరాజు,మరేశ్వరి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే పసుపు,కుంకుమ తో వారి ఇంటి సొంత ఆడపడుచు లా ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు.పేద వాడి ఇంటి కల నెరవేర్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్య మంత్రి బట్టి కి,రాష్ట్ర మంత్రి తుమ్మల కి,పొంగులేటి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మాణిక్యరావు, ఎంపీడీఓ కవిత,వేంసూరు ఎస్సై, ఏఈఓ, ప్రభుత్వ అధికారులు, వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్ర శేఖర్ రెడ్డి, వేంసూరు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వేంసూరు మండల ప్రజలు సత్యం, తక్కెళ్లపాటి గోపాలకృష్ణ,లు, రాము, కొండలు, వెంకటేశ్వరావు, మణికంఠ, శ్రీను, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్తగూడెంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

పెనుబల్లి, నవంబర్ 01, ప్రభాతవార్త:



పెనుబల్లి మండలం ముత్తగూడెం గ్రామం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐ కెపి, డీఆర్డీఏ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను శనివారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఏటువంటి ఇబ్బందులు తలెత్త కుండా ముందు గానే అధికారులు తగిన జాగ్రత్త లు తీసుకోవాలని సూచించారు. సన్న రకం కు రైతులకు ప్రభుత్వ బోనస్ 500/ రూపాయలు అందిస్తుంది అని తెలిపారు. సన్న రకం క్వింటాకు 2,389/ రూపాయలు,దొడ్డు రకం క్వింటాకు 2,369/ రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అందిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో తహశీల్దార్, ఎంపీడీఓ, ఏవో, ఎస్సై, ఏపిఎమ్, ఏఈవో ,ప్రభుత్వ అధికారులు, వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరావు, వేంసూరు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలు అందించడమే వాసవి క్లబ్ ధ్యేయం

**వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఉమ్మడి ఖమ్మం జిల్లా గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు**

*నేలకొండపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త:*

సమాజం లోని పేద ప్రజలకు సామాజిక సేవలు అందించడమే వాసవి క్లబ్ ధ్యేయమని వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఉమ్మడి ఖమ్మం జిల్లా గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు వెల్లడించారు. వాసవి క్లబ్ గ్రేటర్ నేలకొండపల్లి, 2023 నేలకొండపల్లి, శ్రీకన్యకా పరమేశ్వరి రాజేశ్వరపురం అధ్యక్షులు కొత్త శారదాదేవి సంయుక్త సహకారంతోనేలకొండపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణ నందు రూ.2 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సెక్టార్ హాల్ ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కొత్త వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వాసవి క్లబ్స్ సేవలను మరింత విస్తృతంగా చేపట్టాలని ఆయన చెప్పారు. స్థానిక పోలీసు శాఖ వారి అభ్యర్థన మేరకు ప్రజా సౌకర్యార్థం సీసీ కెమెరాలకు రెండు మానిటర్లు



అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రేగూరి హనుమంతరావు, ఖమ్మం రూరల్ ఏసిపి బి.తిరుపతిరెడ్డి, కూసుమంచి సిఐ టి సంజీవ్, ముదిగొండ సీఐ మురళి, ఖమ్మం రూరల్ సిఐ రాజు, నేలకొండపల్లి ఎస్ఐ పి.సంతోష్, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, వాసవి క్లబ్ ఆఫీసర్స్ గ్రేటర్ నేలకొండపల్లి అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, 2023 నేలకొండపల్లి అధ్యక్షులు బోనగిరి రామశేషయ్య, శ్రీకన్యకా పరమేశ్వరి అధ్యక్షులు కొత్త శారదాదేవి, వాసవి క్లబ్స్




ప్రతినిధులు షరాబు పవన్, కనమర్లపూడి శ్రీధర్, రేగూరి వాసవి, దోసపాటి చంద్రశేఖర్, కొత్త రమేష్, తెల్లాకుల అశోక్, జయశ్రీ, దోసపాటి ఉషారాణి, అత్తులూరి నాగలక్ష్మి ్ర, కొత్త కరుణ, కురువెళ్ళస్వాతి, వనిత భక్తరామదాసు అధ్యక్షులు కొత్త నవ్య, 2020 అధ్యక్షులు క్రాంతి కిరణ్ , వాసవి భవన అధ్యక్షులు మాటూరు సుబ్రహ్మణ్యం, ప్రతినిధులు ఎర్ర నాగేశ్వరరావు, వాసవి క్లబ్ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 62 వేల ఎకరాలలో పంట నష్టం

**జిల్లా వ్యాప్తంగా 327 ధాన్యం కేంద్రాలు ఏర్పాటు**

**33 శాతంకు పైగా దెబ్బతిన్న పంటలకే పరిహారం**

**జిల్లా వ్యవసాయాధికారి డి.పుల్లయ్య**

*నేలకొండపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త:*

జిల్లాలో వరి, మిర్చి, పత్తి పంటలు మొత్తం 62 వేల ఎకరాలలో ప్రాధమిక నష్టంను అంచనా వేసినట్లు జిల్లా వ్యవసాయాధికారి డి.పుల్లయ్య వెల్లడించారు. బోదులబండ ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంను శనివారం ఆయన సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. యూరియా విక్రయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంను అయిన ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి



డి.పుల్లయ్య మాట్లాడుతూ. జిల్లాలో గత మూడు రోజుల క్రితం కురిసిన వర్షాలకు అన్ని రకాల పంటలు మొత్తం 62 వేల ఎకరాలలో నష్టం జరిగినట్లు ప్రాధమిక అంచనా తయారు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే ఎకరానికి రూ.10 వేల పరిహారం కనీసం 33 శాతంకు పైగా పంటలు దెబ్బతింటేనే వస్తుందని అన్నారు. తడిసిన పంటలను అధికారుల సూచనల మేరకు మెళుకువలు పాటించి రైతులు పంటలను కాపాడుకోవాలని అన్నారు. ప్రస్తుతం జిల్లాలో 327 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రైతులు తొందరపడి దళారులను ఆశ్రయించకుండా మద్దతు ధర ను పొందాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. జిల్లాకు ఇటీవలనే దాదాపు 4 వేల మెట్రిక్ టన్నుల యూరియా వచ్చినట్లు తెలిపారు. యూరియా విషయంలో రైతులు ఆందోళన చెందనవసరం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి యం.రాధ, ఏఈవో లు అవినాష్, అరవింద్, సొసైటీ సీఈవో జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి.

*తిరుమలాయపాలెం,నవంబర్ 01(ప్రభాత వార్త)*

న్యూడెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల వర్ధంతి బచ్చోడు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. అమరవీరుడు గట్టిగండ్ల వెంకన్న స్థూపం వద్ద పేదలకు పోరాడి అమరులైన అమరవీరులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ మాట్లాడుతూ, భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం పోరాడి అమరులైన అమరవీరులు అజేయులని, వారి త్యాగం వృధా కాదని, దోపిడీ పాలకవర్గాలు పేద ప్రజల కోసం పోరాడుతున్న నాయకులను బూటకపు ఎనకుంటల్లో హతమార్చినంత మాత్రాన విప్లవ అంతం కాదని, దేశంలో దోపిడీ ఉన్నంతవరకు ప్రజా పోరాటాలు వర్ధిల్లుతాయని వారు అన్నారు. ప్రజా పోరాటాలను పాలకులు అనిచి వేయాలని కుట్ర చేసినప్పుడు ప్రజలు సాయుధ తిరుగుబాటు దారి ఎంచుకోక తప్పదని, వేలాది వీరులను ప్రభుత్వాలు బూటకపు ఎన్కౌంటర్ ల పేరుతో హత్య చేసినంత మాత్రాన విప్లవోద్యమం పురోగమించటం తథ్యం అన్నారు. నేడు బిజెపి మతతత్వ ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను, ప్రశ్నించే గొంతుకలను, పోరాడే ఉద్యమాలను ఉక్కుపాదంతో అనసివేస్తుందన్నారు. పేద ప్రజల రాజ్యమే లక్ష్యంగా విప్లవకారులు ఐక్యం కావలసిన అవశ్యకత ఉందని,అమరవీరుల ఆశయ సాధన కోసం ప్రజలందరూ ప్రజాకొంతుకైలై కంకణ బద్ధులమై ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని,అలా ఉద్యమించినప్పుడే వారికి అర్పించే నిజమైన నివాళి అని రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు గొర్రెపాటి వీరస్వామి, గ్రామ కార్యదర్శి ఆడెపు నగేష్, కోటయ్య, వంగూరు రవి, రాంబాబు, వీరయ్య, లెనిన్, బద్రి తదితరులు పాల్గొన్నారు.

## పిండిప్రోలు జూనియర్ కళాశాల నూతన ప్రధానాచార్యులుగా ఉపేందరావు

*తిరుమలాయపాలెం, (ప్రభాత వార్త)*

తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులుగా గుంపెనపల్లి ఉపేందరా శనివారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ ప్రధానాచార్యులుగా పనిచేసిన ఎస్.శ్రీనివాసరావు ఇటీవల పదవీ విరమణ చేయడంతో ఆయన స్థానంలో ప్రధానాచార్యులుగా పూర్తి అధనపు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు,అధ్యాపకేతర బృందం ఆయనకి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు



తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధ్యాపకులు, సహోద్యోగులను సమన్వయం చేసుకుంటూ కళాశాల ఉన్నతికి,అత్యుత్తమ ఫలితాలను సాధించి, విద్యార్థులకి బంగారు భవిష్యత్ నిర్మించేందుకు శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు.తనపై నమ్మకంతో ప్రధానాచార్యులుగా బాధ్యతలు అప్పగించిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కే.రవిబాబు కి ఉపేందరా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మురళీకృష్ణ,శ్రీధర్ కుమార్, ప్రవీణ్, చైతన్య, [illegible]




## కూశయ్య ఆశయ సాధన కోసం ఉద్యమించాలి

*నేలకొండపల్లి, నవంబరు 1 ప్రభాతవార్త:*



సిపియం సీనియర్ నాయకుడు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరజీవి నెల్లూరి కూశయ్య ఆశయ సాధన కోసం సిపిఎం శ్రేణులు ఉద్యమించాలని నేలకొండపల్లి మండల సిపియం కార్యదర్శి కే.వి. రామిరెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం మంగ్రాజుపల్లి గ్రామం నందు సిపిఎం నాయకుడు అమరజీవి నెల్లూరి కూశయ్య వర్ధంతిని ఆపార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత కూశయ్య స్థూపం వద్ద గల చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ మండల కమిటీ సభ్యులు పెద్దిరాజు నరసయ్య అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో కే.వి రామిరెడ్డి మాట్లాడుతూ నెల్లూరి కూశయ్య పార్టీ పట్ల అత్యంత విశ్వాసం, అంకితభావంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడారని, గుల్బర్గా జైలులో మూడున్నర సంవత్సరాలు జైలు జీవితం గడిపారన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించడమే కూశయ్యకు ఇచ్చే ఘనమైన నివాళి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ నాయకులు కట్టెకోల వెంకటేశ్వర్లు, సిపియం శాఖ కార్యదర్శి వెంకటనరసయ్య, వెంకటయ్య, ఉన్నం వెంకన్న, కూశయ్య కుమారుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రూ.2.81 లక్షల పరిహారం చెక్కు అందజేత



*నేలకొండపల్లి, నవంబరు1 ప్రభాతవార్త:*

కోరట్లగూడెం గ్రామానికి చెందిన బాధితులకు శనివారం పరిహారం చెక్కును అందించారు. గత 27 ఏళ్ల క్రితం ఖమ్మం రూరల్ మండలం లోని వెంకటగిరి సమీపంలో జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో కొత్తపల్లి వెంకటేశ్వరరావు అనే వ్యక్తి మృతి చెందాడు. పరిహారం చెల్లింపులలో వివిధ కారణాల వలన జాప్యం జరిగింది. కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు చోరవ తీసుకుని పరిహారం అందించేలా కృషి చేశారు. ఈ మేరకు శనివారం మృతుడు కుటుంబ సభ్యులకు రూ.2.81.321 చెక్కు ను కార్మిక శాఖ అధికారి కృష్ణవేణి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ షేక్ జహీరాబీ, కొత్తపల్లి సుబ్బారావు. బచ్చలకూరి ఉదయ్, ప్రతాప్, కొత్తపల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.

## వెంగళరావు నగర్‌లో వీరన్న ప్రచారం

*తిరుమలాయపాలెం, నవంబర్ 01(ప్రభాత వార్త)*

హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాగంటి సునీత, గోపీనాథ్ గెలుపు కొరకు తిరుమలాయపాలెం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం నిర్వహించారు. శనివారం వెంగళరావు నగర్ 99 వ డివిజన్ 76వ బూతులో ఇంటింటికి ఇంటింటికీ తిరుగుతూ డోర్ టు డోర్ ప్రచారం చేస్తూ బిఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాల గురించి వివరించారు. అంతేకాకుండా గత పది ఎండ్లలో కెసిఆర్ చేసిన అభివృద్ధి, రైతులకు, మహిళలకు, వృద్ధులకు, వితంతువులకు,గర్భిణి స్త్రీలుకు ఇలా ఎన్నో వారికి అందించిన సంక్షేమ పథకాలు గుర్తు చేస కరపత్రాలు పంపిణీ చేశారు. వీరన్న తో పాటు ప్రచారంలో పాల్గొన్నవారు ఖమ్మం మాజీ కార్పొరేటర్ రామ్మోహన్ రావు, వైరా బిఆర్ఎస్ నాయకులు గిరిబాబు, సర్పంచ్ కుమార్, ఎల్బీనగర్ ప్రదీప్, స్థానిక నాయకులు శ్రీకాంత్, ఇమ్రాన్, శ్రీను, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో మరో పెండ్లి, పీటలపై ఆగింది!!

**- అధికారుల అవగాహన లోపమా..!!**

**- లేక... అయ్యగార్ల అతి ఉత్సాహమె.. తెలియదు కానీ మైనర్ పెళ్లిళ్లు మాత్రం పీటల దాకా వచ్చి ఆగడం మండలంలో పర పాటుగా మారింది..**



చంద్రుగొండ ప్రభాతవార్త :

పెండ్లి అనగానే రెండు మనసులు ఒక్కటై జీవితాంతం కలిసి జీవించాలని పెండ్లి అని రెండు అక్షరాలతో రెండు మనసులను ఒక్కటి చేసే అందుకు పురోహితులు వేదమంత్రాల సాక్షి గా సుమూర్తాలు పెట్టి బాజా భజంత్రీల నడుమ, మరికొద్ది గంటల్లో ఒక్కటవుతాము అని ఎదురుచూస్తున్న నవ వధూవరుల కలలు...., కొందరి అధికారుల అవగాహన లోపం వల్ల కాబోయే వధు వరుల ఆశలు కొందరికి కలగానే మిగిలిపోతున్నాయి ....అలాంటి ఘటనలకు చంద్రుగొండ మండల కేంద్రం వేదికైనది..

చంద్రుగొండ మండలంలో ప్రతి సంవత్సరం ఏదో ఒక గ్రామంలో మైనర్లకు పెండ్లి . ముహూర్తాలు పెట్టడం ముహూర్త నికి అన్ని వేర్పాటు చేసుకోవడం తీరా పెండ్లి పీటలపై పెండ్లిల్లు ఆగిపోవడం మండలంలో కొన్ని సంవత్సరాలుగా కో... కొల్లగా... ఉన్నాయి గత రెండు సంవత్సరాల క్రితం అయ్యన్న పాలెం గ్రామంలోని మైనర్ బాలికకు పెళ్లి జరుగుతుండగా పీటలపైనే ఆ పిల్లి ఆగిపోయినది .మమ్మద్ నగర్ గ్రామంలోని మరో మైనర్ బాలిక కు పెళ్లి జరుగుతుండగా పీటలపై కూర్చున్న బాలికను అధికారులు తీసుకెళ్లడంతో అక్కడ కూడా పెండ్లి గిపోయింది ...ఇకపోతే గానుగుపాడు గ్రామానికి చెందిన అబ్బాయి మైనర్ బాలికను పెళ్లి చేసుకుంటున్నాడు అన్న సమాచారంతో మరో నాలుగు ఐదు రోజుల్లో పెళ్లి జరిగే అందుకు ఏర్పాట్లు చేస్తుండగా ముందస్తుగా అధికారులు ఇరు కుటుంబాల వారిని హెచ్చరించగా అది కూడా ఆగిపోయింది ఇలా చెప్పుకుంటూ పోతే మండలంలో వివిధ కారణాలతో పీటల దాకా వచ్చిన పెళ్లిళ్లు ఆగిన సందర్భాలు చాలానే ఉన్నాయి . మండల కేంద్రంలోని మరో పెండ్లి శనివారం ఉదయం జరగవలసిన పెండ్లి ఆగిపోయిన ఘటన చోటు చేసుకుంది చంద్రుగొండకు చెందిఅబ్బాయి ఖమ్మం కు చెందిన అమ్మాయి తో వివాహం జరిగే అందుకు శనివారం ముహూర్తం పెట్టగా శుక్రవారం రాత్రి అమ్మాయి ఇంటి వద్ద ప్రధానం జరిగిన కొద్ది నిమిషాల ఎవదిలోని పోలీసులు ప్రత్యక్షమై..మైన ర్ బాలికకు పెళ్లి చేస్తున్నారు అని 100కు కాల్ వచ్చింది అంటూ పోలీసులు పీటలపై కూర్చున్న పెళ్లికూతురని వివరాలు అడగక మైనర్ అని తేలడంతో అమ్మాయినీ అక్కడ నుండి సఖి కేంద్రానికి తీసుకు వెళ్లడంతో అప్పటివరకు భాజ భజంత్రీల పాటుబంధువుల తో కలకల్లాడిన పెళ్లిళ్ల కాస్త బోసిపోయింది...

ఇది ఇలా ఉంటే... శనివారం ఉదయం ముహూర్తం కావడంతో పెళ్ళికొడుకు ఇంటివద్ద పెళ్లి పనులు. టెంట్లు మండపాలు అన్ని ఏర్పాట్లు చేసి మరికొన్ని గంటలలో పెళ్లి పీటలపై ఎక్కేందుకు సర్వం సిద్ధం చేస్తు కొనిఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న వారి ఆశలన్నీ నీరు గారెల. పెళ్లికూతురు మైనర్ కావడంతో సఖి కేంద్రానికి తరలించినట్టు తెలియడంతో ఒక్కసారిగా షాక్కు కు గురయ్యారు అప్పటివరకు పెళ్లి ఏర్పాట్ల తో సందడి సందడిగా ఉన్న పెండ్లి పందిరి ఒక్కసారిగా మూగబోయింది....అప్పటికే ఉదయం ముహూర్తం కావడంతో బంధువులు స్నేహితులు నూతన వధువరలను ఆశీర్వదించే అందుకు పెండ్లింటికి చేరుకున్నారు పెళ్లి ఆగిపోయిందని తెలిసి ఆశ్చర్యపోయినారుఇదంతా సంబంధిత అధికారుల అవగాహన లోపమే అంటూ ప్రచారం జరుగుతుంటే మరో ప్రక్క మాత్రం ... పెళ్లిళ్ల చేస్తున్న హిందూ, ముస్లిం, క్రిస్టియన్, ఫాదర్స్, పురోహితులు, మోల సాహిబ్ కావచ్చు ఎవరైనా సరే పెళ్లి చేసే అర్హత కలిగిన వారు పెళ్లి చేసుకో పోతున్న వధూవరులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారము మేజర్లు అయితేనే వారికి వివాహాలు జరిపించేందుకు ముహూర్తాలు పెట్టి పెళ్లిళ్ల చేస్తే మైనర్ పెళ్లిళ్ల జరగకుండా అరికట్టవచ్చును అలానే లక్షల రూపాయలు ఖర్చు చేసి పెళ్లి పీటల వరకు వచ్చిన పెళ్లిళ్ల ఆగిపోవడం లాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా సంబంధిత అధికారులు గ్రామాల తో పాటు పెళ్లిళ్ల చేస్తున్న వారికి అవగాహన కల్పిస్తే బాగుంటుంది అలా కాదని ప్రభుత్వ నిబంధనల నుఉల్లంఘించి మైనర్లకు పెళ్లిళ్ల చేస్తున్న వారిపై ప్రభుత్వం చర్యలు చేపడితే అసలు మైనర్లకు పెళ్లిళ్ల చేయాలని ఆలోచన తల్లిదండ్రులకు రాదని మండలంలో పలువురు మేధావులు చెప్పుకొస్తున్నారు.

ఏది ఏమైనా పీటలపై పెళ్లిళ్ల ఆగిపోవడం అనేది బాధాకరమే అయినా ప్రభుత్వ నిబంధనలనుప్రతి ఒక్కరి బాధ్యత కాకపోతే మండలంలో ఈ మధ్యకాలంలో పలువురు పెళ్లిళ్ల పీటల వరకు వచ్చి ఆగిపోవడం చూస్తే అధికారుల లోపమే అని మండల ప్రజలు ముక్తకంఠంతో ఆరోపిస్తున్నారు.

# ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం, నవంబర్ 1 ప్రభాతవార్త:



శనివారం నాడు ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా శనివారం సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట కొత్తగూడెం రెవిన్యూ డివిజనల్ అధికారి డి. మధు, ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల సిబ్బంది నవీన్ పాల్గొన్నారు.




# తుఫాన్ నష్ట అంచనా నివేదిక సమర్పించాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ**

**- నవంబర్ 6 నాటికి పంట నష్టం అంచనాలను తయారు చేయాలి**

**- మొంథా తుఫాన్ నష్టం అంచనాల తయారీపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్లు**

ఖమ్మం, నవంబర్ 1, ప్రభాతవార్త :

నిర్ణీత నమూనాలో తుఫాన్ నష్టం అంచనా నివేదిక సమర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ ఆదేశించారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి మొంథా తుఫాన్ నష్టం అంచనాల నివేదికలు తయారీపై సంబంధిత అధికారులతో శనివారం సమీక్షి ంచారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ..మొంథా తుఫాన్ కారణంగా ఖమ్మం జిల్లాలో జరిగిన పంట నష్టం వివరాలు నిర్ణీత నమూనాలో నవంబర్ 6 నాటికి అందించాలని, వ్యవసాయ అధికారులు, ఏ.ఈ.ఓ. క్షేత్ర స్థాయిలో రైతుల పొలాలను సందర్శించి పక్కాగా నివేదిక తయారు చేయాలని, ఏ ఒక్క నష్టపోయిన రైతు మిగలకుండా ప్రతి ఒక్కరిని కవర్ చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి రోడ్లు ఎంత మేరకు మరమ్మత్తులకు గురైందనే అంశాలను క్షేత్ర స్థాయి పరిశీలన చేసి పూర్తి ఆధారాలతో నివేదిక సిద్ధం చేయాలని, తాత్కాలిక మరమ్మత్తులు, శాశ్వత మరమ్మత్తులకు ఎంత వ్యయం అవుతుందో అంచనాలతో సహా వివరాలు సమర్పించాలని తెలిపారు.విద్యుత్ శాఖ సంబంధించి దెబ్బతిన్న పోల్స్, ట్రాన్స్ ఫార్మర్ వివరాలు అందించాలని అన్నారు. నీటి పారుదల శాఖ పరిధిలో దెబ్బతిన్న చెరువులు, కాల్వలు, నీటివనరుల వివరాలు సమర్పించాలన్నారు.ఇతర నిర్మాణాలు, దెబ్బతిన్న ఇండ్ల సంఖ్య, చనిపోయిన పశువులు, గొర్రెలు, పౌల్ట్రీ తదితర వివరాలను పక్కాగా తయారుచేసి నష్టపోయిన ప్రజలకు ప్రభుత్వం అందించే సహాయం చేరేలా చూడాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమీక్ష లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో తుఫాన్ కారణంగా దెబ్బతిన్న రోడ్లు అందుబాటులో ఉన్న నిధులతో తాత్కాలిక మరమ్మత్తులు చేసేందుకు గల అవకాశాలను పరిశీలించి నివేదిక సమర్పించాలని అన్నారు. ఎస్.డి.ఆర్. ఎఫ్, ఎన్.డి.ఆర్.ఎఫ్. నిధులు ఎంత వరకు అవసరం అవుతాయో పక్కా సమాచారంతో వివరాలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, సిపిఓ ఏ. శ్రీనివాస్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పీఆర్ ఎస్ఇ లు ఎం. వెంకటేశ్వర్లు, యాకుబ్, వెంకట్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ సరిత, ఎన్పిడిసిఎల్ డిఇ రామారావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# బాణాపురం తండాకు గర్వకారణం - తేజవత్ నాగేశ్వరరావు

**- 40 ఏళ్ల స్ఫూర్తిదాయక సేవా విరమణ**

ముదిగొండ ప్రభాతవార్త, నవంబర్ 1:



ముదిగొండ మండలంలోని మారుమూల ప్రాంతమైన బాణాపురం తండా నుంచి ప్రభుత్వ సేవల్లో ఉన్నత స్థానాన్ని అధిరోహించిన తేజవత్ నాగేశ్వరరావు తన 40 సంవత్సరాల 8 నెలల సుదీర్ఘ సేవా ప్రయాణానికి నేటితో ముగింపు పలికారు. కేవలం ఒక ప్రభుత్వ ఉద్యోగిగా కాకుండా, తమ గ్రామం నుంచే ప్రభుత్వ సేవలో అడుగుపెట్టిన మొట్టమొదటి వ్యక్తిగా ఆయన బాణాపురం తండా చరిత్రలో చెరగని ముద్ర వేశారు.

**- నిబద్ధత, క్రమశిక్షణకు ప్రతీక**

1985లో వాజేడులో తన వృత్తి జీవితం ప్రారంభించిన నాగేశ్వరరావు, ప్రతీ పదవిలోనూ అంకితభావం, క్రమశిక్షణతో సేవలందిస్తూ క్రమంగా పదోన్నతులు పొందారు. చివరగా భద్రాద్రి కొత్తగూడెం మెడికల్ కాలేజీలో అసిస్టెంట్ ఇంజనీర్ (ఏవో) హోదాలో పనిచేసి విశ్రాంతి తీసుకున్నారు. ఆయన సేవా కాలమంతా నిజాయితీ, విధి నిబద్ధతకు ఆదర్శంగా నిలిచింది. సహచర ఉద్యోగులకు మార్గదర్శిగా, ఉన్నతాధికారులకు నమ్మకస్థుడిగా ఆయన గుర్తింపు పొందారు.

**- సహచరుల ప్రశంసల జల్లు**

పదవీ విరమణ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం మెడికల్ కాలేజీ ప్రాంగణంలో జరిగిన వీడ్కోలు సభ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన సహచరులు "నాగేశ్వరరావు గారు మాకు కేవలం సహోద్యోగి మాత్రమే కాదు, ఒక గురువు, ప్రేరణామూర్తి. క్లిష్ట పరిస్థితుల్లోనూ ఆయన ప్రశాంతత, క్రమశిక్షణ మాకు ఆదర్శం" అని కొనియాడారు.

**- తండా యువతకు స్ఫూర్తిదాయకం**

వీడ్కోలు కార్యక్రమానికి బాణాపురం తండా నుంచి పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, బంధువులు, పెద్దలు, నాయకులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. మారుమూల ప్రాంతం నుంచి ఉన్నత ప్రభుత్వ స్థానాన్ని చేరుకోవడం ద్వారా "కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యం" అని యువతకు దిశానిర్దేశం చేసిన ఘనత నాగేశ్వరరావు గారిదేనని అందరూ ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డారు.

తన నాలుగు దశాబ్దాల నిబద్ధ సేవతో బాణాపురం తండా పేరును ప్రతిష్ఠాత్మకంగా నిలిపిన తేజవత్ నాగేశ్వరరావు, పదవీ విరమణ అనంతరం కూడా యువతకు మార్గదర్శకుడిగా, సమాజానికి సేవచేసే వ్యక్తిగా కొనసాగాలని అందరూ

## ఉపాధి పనుల్లో అవకతవకలు, అవినీతిపై విచారణ జరపాలి..

- గోర్ బంజారా పోరాట సమితి జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్
- జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత



జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 1: మండల పరిధిలోని పలు గ్రామాల్లో జరిగిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు, అవినీతిపై విచారణ జరిపించి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని భారతీయ గోర్ బంజారా పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బానోతు దుర్గాప్రసాద్ నాయక్ శనివారం కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్‌ను కలుసుకొని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన జూలూరుపాడు మండలంలో 24 గ్రామపంచాయతీలకు సంబంధించి జాతీయ ఉపాధి హామీ పథకంలో జరిగినటువంటి పనులు గురించి కనీసం గ్రామపంచాయతీ కార్యదర్శులకు సమాచారం ఇవ్వకుండా ఏపీఓ, ఈసీ, టీఏలు కలిసి ఆర్థిక నిర్వహణ చేపట్టారని ఆరోపించారు. రెండేళ్లకాలంగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీల్లో నేమ్ బోర్డులకు సంబంధించిన పేమెంట్లను ఒక ముఖ్య ఉద్యోగి బంధువుల పేరున చేశారని ఆరోపించారు. అంతేకాకుండా గ్రామ పంచాయతీల్లో క్షేత్రస్థాయిలో పనులు జరగకపోయినా, జరిగినట్లు పేమెంట్లు చేయడం జరిగిందని, నర్సరీల్లో మొక్కలకు స్టిక్ వేయకుండానే వేసినట్లు పేమెంట్ చేయడం జరిగిందని ఆరోపించారు. అంతేకాకుండా ఉపాధి గ్రామీణ హామీ పథకంలో పనిచేస్తున్న కొందరు టీఏలు వారి అకౌంట్లలోకి డబ్బులు మళ్ళించారని ఆరోపించారు. మండలం జరిగిన ఉపాధి పనులపై సమగ్ర విచారణ జరిపించి, వాస్తవాలు వెల్లడించాలని విజ్ఞప్తి చేశారు.

## అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు



ఆళ్లపల్లి 01 నవంబర్ ప్రభాతవార్త: మండల కేంద్రంలో 1 నుండి 9 వరకు గ్రామ గ్రామాన జరిగే అమరవీరుల వారోత్సవాలు శనివారం అమరవీరుల స్థూపాల వద్ద న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు బట్టు సురేష్ జెండా ఎగరవేసి అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం న్యూ డెమోక్రసీ నాయకులు బత్తిని సత్యం ఆధ్వర్యంలో వారు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం దేశ విముక్తి కోసం ఆయుధాన్ని చేతపట్టి సాయుధ పోరాటంలో ముందుకు నడిపి శత్రువు తుపాకి తూటాకి గుండెను ఎదురొడ్డి నిలిచి ఎర్రజెండాను తమనెత్తురు అది రేపటి ఉషోదయం కోసం అస్తమించిన అన్నలు అమరవీరులు అన్నల త్యాగాలు మరువలేనివని ఉద్యమాలలో పోరాటాలలో ఎంతో మంది అన్నలు అమరులు అయ్యారని ఈ అమరవీరుల వారోత్సవాలు గ్రామ గ్రామాన జరుపుకోవాలని వారు ఎన్నో త్యాగాలు చేసి ఆదివాసి నిరుపేదలకు వందల ఎకరాల భూమిని పంచిన పెట్టిన చరిత్ర విప్లవ కారులదేనని వారన్నారు. ఈ విప్లవ ఉద్యమంలో ఎంతో మంది అమరవీరులు అమరులయ్యారని వారికి విప్లవజోహార్లని వారన్నారు. వారి ఆశయాలను కొనసాగిస్తూ యువతరం వారికి అవగాహన కల్పిస్తూ ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ మెస్సు గోపాల్, పూణెం లక్ష్మణ్ మంగ చిరంజీవి సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

- టేకులపల్లి మండల బిజెపి అధ్యక్షుడు తేజావత్ శంభు నాయక్



టేకులపల్లి, నవంబర్1, ప్రభాతవార్త : మొంథ తుపాను కారణం గా నష్టపోయిన పంటలు వరి, మిర్చి, పత్తి, మొక్కజొన్న పంటలు వేసి నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సర్వే జరిపి నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని అని బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు తేజవత్ శంబు నాయక్ అన్నారు.టేకులపల్లి బీజేపీ పార్టీ మండల నాయకులు శనివారం ఎంపీడీవో, ఎమ్మార్వో, ఏ ఓ లకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.టేకులపల్లి మండలం లో నష్ట పోయిన రైతుల పంటలను బీజేపీ మండల నాయకులు సందర్శించారు. మండలం లోని పాత తడికలపూడి గ్రామానికి చెందిన కొట్టెం బాబు 3 ఎకరాల వరి పొలం, టేకులపల్లి మండలానికి చెందిన ఏపూరి సీతయ్య రైతు 12 ఎకరాల వరి పంట నష్టమైంది, బిజెపి టేకులపల్లి మండల నాయకులు పంటను సందర్శించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ వెంటనే సర్వే జరిపి పంట నష్టపోయిన ప్రతి ఒక్క రైతుకు వారికి నష్టపరిహారం ఇవ్వాలని బిజెపి పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో బీజేపీ పార్టీ టేకులపల్లి మండల కన్వీనర్ భూక్యా రవి రాథోడ్, మండల బీజేపీ సీనియర్ నాయకులు దారావత్ ద్రావసింగ్,మండల సీనియర్ నాయకులు బోడ పుణ్య నాయక్, మహిళా మోర్చా మండల ఉపాధ్యక్షురాలు బోడ గంగ, మండల ప్రధాన కార్యదర్శి బాధవత్ సురేష్ నాయక్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు భూక్యా రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



టేకులపల్లి, నవంబర్1, ప్రభాతవార్త: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆపరేషన్ సింధూర్ పై, భారత ఆర్మీ మనోధైర్యాన్ని,వ్యవస్థను కించపరుస్తూ అనుచిత వ్యాఖ్యలు చేశారని టేకులపల్లి మండల బిజెపి నాయకులు శనివారం మండల కేంద్రంలోని బోడు క్రాస్ రోడ్డు సెంటర్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తేజావత్ శంబు నాయక్, టేకులపల్లి మండల కన్వీనర్ రవి రాథోడ్, జిల్లా నాయకులు బోడ పుణ్య నాయక్, మండల సీనియర్ నాయకులు దారావత్ ద్రావ్ సింగ్, మండల ప్రధాన కార్యదర్శులు బాధవత్ సురేష్ నాయక్, గుగులోత్ నాగేందర్ నాయక్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు కానుగుల జమాల్, ఓబీసీ మోర్చా మండల ఉపాధ్యక్షులు ఈర్ల అప్పారావు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు భూక్యా రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సులానగర్ లో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీళ్లు



టేకులపల్లి, నవంబర్ 1, ప్రభాతవార్త: టేకులపల్లి మండలం సులా నగర్ గ్రామపంచాయతీలోని ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీళ్లు అందనున్నాయని గ్రామపంచాయతీ కార్యదర్శి పవిత్ర తెలిపారు.గ్రామంలో పైప్ లైన్ వేయక మిగిలి ఉన్న 15 గృహాలకు శనివారం మిషన్ భగీరథ పైప్ లైన్ వేయడంతో గ్రామపంచాయతీలోని అన్ని గృహాలకు మిషన్ భగీరథ నీళ్లు అందుతాయని అన్నారు.తమ గృహాలకు మిషన్ భగీరథ పైప్ లైన్ వేయడం తో ప్రజలు కార్యదర్శికి పవిత్ర కు, మిషన్ భగీరథ అధికారులకు గ్రామపంచాయతీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గుంటి భాస్కర్, ధారావత్ లక్ష్మి,దామల్లా రాజయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

## అటవీ హక్కుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

- సాగులో ఉన్న పేదలందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలి
- మొంథా తుపాను వల్ల పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి
- మచ్చ వెంకటేశ్వర్లు సిపిఎం జిల్లా కార్యదర్శి

గుండాల, నవంబర్ 1 ప్రభాతవార్త:



అటవీ హక్కుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి సాగులో ఉన్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం జరిగిన మండల జనరల్ బాడీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ సిపిఎం పార్టీ అనేక సంవత్సరాల పోరాటాల ఫలితంగా అటవీ హక్కుల చట్టం సాధించుకున్నామన్నారు. కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అటవీ హక్కుల చట్టాన్ని సంపూర్ణంగా అమలు చేయడం లేదని విమర్శించారు. ప్రతి కుటుంబానికి పది ఎకరాల భూమికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, అనేక మంది సాగుదారులకు హక్కులు రాలేదని అన్నారు. గిరిజనులకు రెండు, మూడు చోట్ల సాగు భూమి ఉంటే ఒకచోట మాత్రమే సర్వే చేసి హక్కు పత్రాలు ఇచ్చారని, మిగిలిన భూమికి పట్టాలు ఇవ్వలేదన్నారు. అదే విధంగా సాగులో ఉన్న గిరిజనేతరులకు అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేసి హక్కు పత్రాలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మొంథా తుపాను బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి సిపిఎం డిమాండ్..మొంథా తుపాను వల్ల మండలంలో మొక్కజొన్న,వరి,పత్తి , మిర్చి పంటలు నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.సాయనపల్లి గ్రామంలో తోలెం మల్లయ్య కి చెందిన తుపాను వల్ల నష్టపోయిన పంటలను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం.డి జలాల్,తోలెం గోపి,వజ్జ సురేష్, దుర్గం సమ్మయ్య,జనగం వీరాస్వామి,మండల నాయకులు మాజీ సర్పంచ్ దుగ్గి రామ్మూర్తి,గడ్డం క్రిష్ణ, రాజేష్, శేఖర్, రామస్వామి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## అక్టోబర్ నెల బొగ్గు ఉత్పత్తిలో ఇల్లందు వెనుకంజ

ఇల్లందు అర్బన్,నవంబర్ 1, ప్రభాతవార్త: అక్టోబర్ నెల బొగ్గు ఉత్పత్తిలోవెన్నకజలో ఉంది గత కొంతకాలంగా ఇల్లందు లో బొగ్గు ఉత్పత్తి మందగించింది. ఇది ఇలా ఉండగా ఆదివారం ఇల్లందు జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జీఎం కృష్ణయ్య ముందుగా బొగ్గు ఉత్పత్తి,ఉత్పాదకత వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అక్టోబర్2025 నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 5.00 లక్షల టన్నులకు గాను 1.81 లక్షల టన్నుల బొగ్గు తీసి మొత్తం 36 శాతం ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అలాగే 0.38 లక్షల టన్నుల బొగ్గును రైల్వే మార్గం ద్వారా, 0.57 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా మరియు ఆర్.సి.హెచ్.పి ద్వారా 1.10, ఇల్లందు ఏరియా లో మొత్తం 2.05 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగింది. అక్టోబర్ నెలలో 11 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేసామని తెలిపారు. అదేవిధంగా ఇల్లందు ఏరియాకు కేటాయించిన వార్షిక బొగ్గు లక్ష ్యం 23.83 లక్షల టన్నులకు గాను 14.35 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసి 60 ఉన్నాము. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధిత అధికారులకు, సూపర్వైజర్స్, యూనియన్ నాయకులకు, ఉద్యోగులకు జి.యం ప్రత్యేకం అభినందనలు